and many more
Attractions & Entrance tickets
Hotels
1M+
accommodations across the world
35k+
direct contracts
50+
channel partners and worldwide suppliers
Airport Transfers
100+ countries
Car Hire
20+ Car Hire companies across the world



## స్పోర్ట్స్ ట్రస్టీ సందేశం

బ్రిటన్ లో నివసిస్తున్న తెలుగు వారందరికీ మరియు ప్రపంచ నలుమూలలా నివసిస్తున్న తెలుగు వారందరికీ శ్రీ శుభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు."ప్రపంచాన్ని మార్చే శక్తి క్రీడకు ఉంది" అని నెల్సన్ మండేలా అన్నట్టు. సమూహంలో అన్ని తారతమ్యాలను విస్మరించి ఒకటిగ చేసే శక్తి ఒక క్రీడలకు మాత్రమే ఉంది. అందుకే క్రీడల యొక్క ఔనత్యాన్ని గుర్తించి తాల్ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్రీడలకు కూడా సమాన హోదా ని కల్పించింది.

ముందుగా 2008వ సంవత్సరం లో నాలుగు జట్లతో క్రికెట్ లీగ్ ను నిర్వహించింది. అప్పటి నుంచి సంవత్సరం పొడుగునా వివిధ క్రీడలను నిర్వహిస్తుంది. ముఖ్యంగా తాల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్, నేషనల్ బాడ్మింటన్ ఛాంపియన్షిప్, చెస్ మరియు వాలీబాల్ టౌర్నమెంట్లను నిర్వహిస్తుంది. నిజంగా ఆధ్యాత్మికానికి దగ్గరగా ఉండే ఏదైనా ఉంటె, అదే నిజంగా ఆధ్యాత్మికప్రక్రియకు దగ్గర ఉంటుంది. సాధారణ జీవితంలో, అది క్రీడలు. క్రీడలు ప్రమేయాన్ని ఆప్టిమిస్ చేస్తాయి మరియు ప్రమేయం అనేది జీవితం యొక్క సారాంశం. గత రెండు సంవ్సత్రరాలుగా ప్రపంచ నలుమూలల కోవిద్ మహమ్మారి విలయ తాండవాన్ని సృష్టించింది. ప్రజలలో నిరుత్సాహాన్ని నింపింది, ఆ నిరుత్సాహంనుంచి బయటపడి ఆహ్లాదకరమైన వాతవరణంలో క్రీడలలో పాల్గొనడానికి ప్రోత్సాహానిచ్చింది తాల్. ఒక బలమైన శరీరం ఒక బలమైన మనసును కలిగిఉంటది, ఆ బలమైన శరీరం వ్యాయామాలతో మరియు క్రీడలతోనే సాధ్యమవుతుంది కనుక గత సంవత్సరం ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు వారి నియమ నిబంధలు అనుగుణంగా తొమ్మిదవ వార్షికోత్సవా తాల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ను ఎంతో విజయవంతంగా నిర్వహించింది.

క్రీడల అభివృద్ధి యొక్క లక్ష్యం ఒక వ్యక్తి యొక్క జీవిత సంతృప్తి మరియు జీవన నాణ్యతను మెరుగు పరుస్తుంది. అందుకే చలికాలం లో బాడ్మింటన్ టోర్నమెంట్ ను కూడా విజయవంతంగా నిర్వహించింది. తెలుగు వాళ్ళందరికలో మానసికంగా శారీరక ఉత్సాహాన్నిపెంచడానికి తాల్ఎన్నో కార్యక్రమాలతో నిరంతరంగా శ్రమిస్తోంది. ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలను విజయవంతంగా చేసింది ఇక ముందు కూడా ఎన్నో కార్యక్రమాలతో రాబోతుంది.

సదా మీతో, మీకోసమే ఉండే...

మీ
అనిత నోముల
తాల్ స్పోర్ట్స్ ట్రస్టీ


WARDROBES
BUILT IN WARDROBES
FITTED KITCHENS
SLIDING WARDROBES
LUXURY BESPOKE WARDROBES & KITCHENS
Made to order in the UK
10 Year Product Guarantee
Soft Close Doors As Standard
We fit wardrobes in less than 2-3 weeks
CONTACT US
01708756789
07961 070327
www.bestfittedwardrobe.co.uk
info@bestfittedwardrobe.co.uk
BEST FITTED WARDROBE
Best Fitted Wardrobe Ltd Unit A3, Seedbed Centre, Davidson Way, RM7 0AZ


GRAND OPENING
14th April 2022
27-31 ELMSHOTT LANE ,CIPPENHAM,SL1 5QS.
VIVASAYI SUPERMARKET
விவசாயி
VIVASAYI
SCAN TO GET THE APP
One loyalty app for all your local stores
Collect your loyalty points & save more
Get our exclusive deals & discounts in your MyDD app
Receive personalised promotions & save on your favourite items
Loyalty Partner
My DD points
Download MyDD Points
Google Play
App Store

## తాల్ ఉగాది వేడుకలు — TAL Ugadi Celebrations - 2021

























## తాల్ ఉగాది వేడుకలు

## TAL Ugadi Celebrations - 2021



## తాల్ ఉగాది వేడుకలు — TAL Ugadi Celebrations - 2021



# తాల్ ఉగాది వేడుకలు TAL Ugadi Celebrations - 2021



## తాల్ ఉగాది వేడుకలు TAL Ugadi Celebrations - 2021







NAMASTE INDIA




Ramsy Health Care
Changing lives

# Covid-19 Help for International Students & Help for India



















# SARAVANAA BHAVAN

(INDIAN VEGETARIAN RESTAURANT)

## Ilford




115 - 127 Cranbrook Road, Ilford IG1 4PU

Tel: 0208 911 8718

dosa



flavours



served

## East Ham




300, High Street North, East Ham E12 6SA

Tel: 0208 552 4677

Harrow - 403 Alexandra Avenue, Rayners Lane, Harrow - HA2 9SG. Tel: 0208 869 9966 Wembley - 22& 22A, Ealing Road, Wembley, Middlesex -HA0 4TL. Tel: 0208 900 8526

Southall - 97 South Road, Southall, Middlesex UB1 1SQ. Tel: 0208 843 0088 Tooting - 254 Upper Tooting Road, Tooting Broadway, London - SW17 0DN. Tel: 0208 355 3555

the taste of south india...

Indian Vegetarian Restaurant

a synergy of taste and quality across the globe ... every hour ... every day ...

Website: www.saravanabhavan.co.uk

Email: hsblondon@saravanabhavan.co.uk

Website: www.saravanabhavan.com

INDIA | U.A.E | U.S.A | U.K | CANADA | FRANCE | MALAYSIA | SINGAPORE | BAHRAIN | OMAN | QATAR | KUWAIT | GERMANY



# PLATINUM LOUNGE

Venue For All Events



A versatile venue with in-house décor provided by Party Paradise, with two suites for all your special events, accommodating up to 350 guests.

Tel: 0208 111 1119

463 Aldborough Road South, Ilford, Essex, IG3 8JW

www.platinumlounge.co.uk

**Promotional offer for limited time only!**
**Weekday Dry Hire for £750**

# Sponsors and Fundraising Team












# TAL Cultural team



**Navin Gadamsethi**
**Cultural Trustee**



**Ashok Madishetti**
**(TCC West Incharge)**



**Sujatha Gadamsethi**



**Sreedevi Aleddula**



**Anil Reddy**



**Sunitha Arige**



**Divya Reddy**



**Bharathi Sudanagunta**



**Sharmila Reddy**



**Harini Bavuluru**



TAL Cultural Team Group


BALANCED
LIVING
THE BENEFITS OF USING
KANGEN WATER®
IN EVERYDAY LIFE
CONTACT
RAM BHUPAL GANTLA
+447850875557
www.wellnesswithram.com
ENAGIC
THE GOLD STANDARD
Kangen Water®

# Tollywood Workshop









# Dr. రఘురాం గారికి తాల్ సన్మానం









## Dr. రఘురాం గారికి తాల్ సన్మానం






SAKTHI
Cash & Carry
SAKTHI
Cash & Carry
245-247 High Street North,
Manor Park, London, E12 6SJ
Phone: 020 8471 4713 / 5577
639-643 Cranbrook Road,
Ilford Gants Hill, IG2 6SX
Phone: 020 3876 7999
Specialists in
INDIAN AND SRILANKAN
GROCERIES

# TAL National Badminton Tournament 2022

Telugu Association of London (TAL) have successfully organised National Badminton Championships on Saturday 26th March 2022 at University of East London Sports Hall. Becton, East London.

Telugu players from London and surrounding counties came to witness the Tournament. Overall 175 players have participated in various different categories Men's Doubles, Men's 40+ Doubles, Mixed Doubles, Women's Doubles, Kids under 17's and Kids under 13's.

Mrs. Bharathi Kandukuri (TAL Chairperson) and Ms. Anita Nomula (Trustee Sports) thanked the coordinators Balaji Callur (TAL core Team), RajeshVeeramacheneni, Rajesh Toleti (Trustee – Treasurer), GiridharPutlur (Trustee – TCC), Anil Ananthula (Trustee – Membership & Admin) along with all the volunteers and participants who made the event successful.

| Category | Winners | Runners - up |
|---|---|---|
| Kids under 13 | Aarish & Yashvi Gadamsethi | Hamsini&Amey |
| Kids under 17 | Koushik & Kalyan | Manish &Chiranth |
| Women's Doubles | Mrs. Divya Reddy & Mrs. Meena Devanaboyina | Neelima & Radhika Kota |
| Mixed Doubles | Sara & Manohar | Rajesh Toleti& Rekha |
| Men's 40+ Doubles | Murali Kota & Srikanth | Sudhakar Balaraman& Rajesh Veeramachaneni |
| Men's Doubles | Sri Ram & Rakesh | Venkata Sai & Harish |

After the event, trophies and medals were awarded to the winners and runners – up by the Proud Sponsor Leo Global Mr. Srinivas Reddy, trustees and core team. TAL Chairperson Ms Bharathi Kandukuri thanked TAL trustees NavinGademsetti (Trustee Cultural), Ravinder Reddy (Trustee Fundraising) and for the support extended by Ravi Sabba (Ex-TAL Trustee Sports), Sharmila, Sridevi, Surya Kandukuri and Anil Reddy for the successful event.

# TAL Badminton 2022












# TAL Badminton 2022













# TAL Badminton 2022











# TPL 10TH Anniversary Kickoff Metting























# TPL 10TH Anniversary Kickoff Metting














# TAL Premier League Cricket 2021

Telugu Association of London (TAL) has successfully conducted its flag ship sporting event the "TAL Premier League (TPL)" Cricket Tournament this year. The mega final matches were played on Sunday 15th August 2021 at West Herts Cricket club, Watford. The final match was played between "All Stars" vs "Cool Cruisers" teams and third place match was played between "Telugu Warriors" vs "Rocking Royals" teams. A number of games, fun activities were arranged for families and children.

Over 250 people including women, children and elderly attended this wonderful event. The event was started with National Anthems of both India and Britain and paid homage to all freedom-fighters TAL Chairman Bharathi Kandukuri conveyed the India independence day greetings to the audience.

Bharathi kandukuri and Anita Nomula, welcomed chief guest Indian first class cricketer, Dwaraka Ravi Teja and special guest Mahendra Singh Jadeja at the ceremony and also congratulated all the players and winning teams. She reminded that TAL was formed in 2005 with a motto "UNITE CHERISH AND SHARE" to serve Telugu community in Britain and TAL conducts year long activities such as cultural , sports and also running cultural centres .

Bharathi kandukuri informed TAL has started TAL cricket league in 2008 and transformed in TAL premier league in 2012 in IPL format . Since then it has grown leaps and bounds with TPL 2021 highlights being installation of TPL scoring app and also Live streaming of the matches Bharathi kandukuri appreciated Anita Nomula trustee sports for her brilliant efforts in conducing TPL successfully . She also thankedTAL Board of Trustees Rajesh Toleti , Anil Ananthula , Kishore Kasturi, Navin Gadamsethi , Ravinder Reddy and Giridhar Putlur for their contribution to TAL and TPL .

Speaking at the post match presentation, TAL Sports Trustee Anita Nomula appreciated and thanked TPL franchise owners and TPL advisor Ravi Sabba for their tireless efforts and relentless commitment, saying that it wouldn't have been possible to conduct the TAL TPL–2021 Championship successfully with such high standards.

Anita Nomula also mentioned that, It's the "9th TAL Premier League T20 Tournament" that TAL has successfully organised. She has mentioned that TAL started organizing T20 cricket from 2008 with just four teams, which has grown over the years and transformed into TAL Premier League in 2012. Anita said that TAL Premier League is the biggest T20 Cricket League that is being organised globally by a community organisation.

This year 10 teams played over 14 weeks of matches by 200 players with full of sportsmanship and great quality of the games. Special attraction of the tournament is introducing TAL Premier League Mobile App. With this App we can see Live score board and live telecast of the matches.

TAL Treasurer/Vice Chairman Rajesh Toleti and Fund Raising Trustee Ravinder Reddy Gummakonda praised and thanked all TPL sponsors especially Subhodayam Infra , Leo global services and Shakthi cash and carry for their generosity and support for the TPL. Chief guest, Dwaraka Ravi Teja and Special guest Mr Jadeja gave away awards to the Winners.

**Championship Winners and other Details**

| | | |
|---|---|---|
| TPL 2021 Champions ***Cool Cruisers*** | Captain : ***Sharath Putta*** | Franchise Owner: ***Suresh Mangalgiri*** |
| Runner Up: ***All Stars*** | Captain : ***Vidyarthi Kantumuchhu*** | Franchise Owner: ***Shyam Bheem Reddy*** |
| 3rd Place: ***Rocking Royals*** | Captain: ***Kishore Bheemanathini*** | Franchise Owner: ***Satya Peddireddy*** |
| Man of the Series | ***Pavan Chesetty (364 Runs and took 9 wickets)*** | |
| Best Bowler | ***Sandeep Reddy (18 Wickets)*** | |

# TPL 2021




Telugu Association of London (TAL)
TAL Premier League
MEGA FINALS


Telugu Association of London (TAL)
తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్)
TAL Premier League
MEGA FINALS
14 Weeks 51 Matches 10 Teams
SUBHODAYAM
LEO
GLOBAL OVERSEAS
SAKTHI


Telugu Association of London (TAL)
తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్)
TAL Premier League
MEGA FINALS
10 Teams
SAKTHI
TAL Premier League - 2021
2nd Runners - Up
£500.
CHAMPIONS
£2500.00
Runners - Up
£1000.00


MEGA FINALS




10 Teams


Telugu Association of London (TAL)
TAL Premier League


TAL Premier



# TPL 2021






51 Matches


51 Matches


51 Matches


10 Teams


10 Teams


14 Weeks
10 Teams




TPL 2022 CORE COMMITTEE
TPL Lead by
Vasu Mayreddy
TPL Sports Trustee
Anita Nomula
TPL Umpire Mgt
Aqib
TPL Core Committee Operations
Sharath Putta
Mukesh
TPL Advisors & Disciplinary Committee
Ravi Sabba
Sanjay B
Sharath Jetty
Sridhar Vanam
Sridhar Somisetty

# TCC



















# TCC


స్వాగతం




Unite, Cherish and Share Telugu Culture
WELCOME
సుస్వాగతం






WELCOME
సుస్వాగతం








Online Lessons
భరతనాట్యం
(Bharathanatyam)
కూచిపూడి నృత్యం
(Kuchipudi)
తెలుగు భాష
(Telugu Language)
కర్నాటక సంగీతం
(Carnatic Music)
Bollywood Dance
CHESS
TAL Cultural Centre
TCC WEST
NEW LONDON EDUCATIONAL TRUST
Sceptre House, 75-81 Staines Road
HOUNSLOW TW3 3HW
TCC EAST
VHP ILFORD HINDU CENTRE
43 Cleveland Road
ILFORD IG1 1EE
For more details, Please contact
07552 779944 Giridhar Putlur
07763 212102 Ashok Madishetti
Learn Telugu Language, Classical Music, Dance & Chess at TAL Cultural Centre (TCC)
Contact: tcc@taluk.org

# Ugadi Kickoff Meeting












# Ugadi Kickoff Meeting
















Fab Cakes
Swathi
Baking the best Cakes in Town!
FOR ORDERS, CALL : 0203 500 6001
www.fabcakes.co.uk
Fab Cakes
227 Hight Street North, London E61 JG
Tel : 0203 500 6001 | www.fabcakes.co.uk
fabcakes.co.uk

# Young Achivers



## Our Little Badminton Star – Keerthana Reddy

Keerthana Reddy is the Number 1 Ranked Badminton Player in the Under 13 Middlesex County and Ranked 3rd in All England under 11. Recently Keerthana won Gold in Doubles and Bronze in singles in Devon's Under 11 age group. Keerthana is 10 Years old and travels all over England to play Badminton tournaments in Under 11 and Under 13 age groups. She has won many medals and trophies to date in various tournaments across England.

Keerthana was 6 Years old when she first showed interest in badminton; however, she started to take coaching a few months after her 7th Birthday. Her first tournament was in Under 11 Swindon. Being the youngest competitor, she surprised all by winning Gold Medal in Doubles.

After the first tournament in Swindon, she played in Reading Under 11 and won bronze in Singles. As the competition is tough in open games, Keerthana had to work hard to meet those standards. At the age of 8, she used to run 5k every weekend and do a plethora of exercises to keep herself fit for the game and tournament, as per the coach's advice.

She is currently trained in Middlesex Dome as part of the county squad and plays for Middlesex county in the under 13 team. Keerthana plans to continue to play the sport professionally and become Number 1 England player.



## A talented Trombonist and Drummer
## Shalom Mocherla

Shalom, 11 years old, has been into music since he was 3 years old and enjoys spending more time with various musical instruments. In 2022, he received “Nelson Young Musician of the Year." award. He is studying in year 6 at Nelson Primary School, London E6. He is also learning piano and guitar. Shalom is a talented Trombonist and Drummer, and a member of Orchestra, Senior wind ensemble, East Ham Groove, New ham music jazz collective and school of rock. He was part of Music for youth, held at Albert Hall, London in Nov 2021. His teachers say "he is a gifted and incredibly talented boy. We are immensely proud of him and wish him a phenomenally successful career in Music." His hobbies are Badminton, Cricket, swimming and enjoys doing Maths. Additionally, every year he plays music, take part in Christmas Carols and Christmas plays in TAL Christmas Celebrations. He is keen to attend TAL meetings and events. He likes listening to music. He has a passion for music and aims to become a musician.



Vaibhav Neela

వైభవ్ నీల (14 సంవత్సరాలు) తన మొదటి పుస్తకం, **"Captain Catastrophe's Great Catastrophe!"**ను అమెజాన్లో ప్రచురించాడు. ఇది 'సాహస కల్పన' కేటగిరీకి సంబంధించిన టాప్ టెన్ పుస్తకాల్లో అగ్రస్థానంలో నిలిచింది.

వైభవ్ సృజనాత్మక రచనల పోటీకి (2019) ఒక చిన్న కథను వ్రాసి కథలను నిర్ధారించే రచయితకు సమర్పించాడు.దాదాపు రెండు నెలల తర్వాత వైభవ్ తన కథకు ఫైనలిస్టా ఎంపికయ్యాడు.ఆ క్షణం నుండి వైభవ్ తన ఖాళీ సమయంలో రాసే కథ గురించి ఎప్పుడూ ఆలోచిస్తూనే ఉన్నాడు.

ఒక సంవత్సరం తర్వాత (2020), **COVID**-19 మహమ్మారి **UK**ని తాకింది. దేశం లాక్డౌన్లోకి వెళ్లవలసి వచ్చింది.ఆ సమయంలో వైభవ్ 2019 లో రాసిన చిన్న కథను కొనసాగించాలని నిర్ణయించుకున్నాడు. దాదాపు రెండు నెలల పాటు రాయడం కొనసాగించాడు.

వైభవ్ తన కుటుంబం మరియు స్నేహితుల మద్దతుతో 2021 మధ్యలో తన పుస్తకాన్ని పూర్తి చేసి ప్రచురించాడు. కుటుంబం, స్నేహితులు మరియు ఇతరుల నుండి ప్రేమపూర్వక మద్దతు మరియు సమగ్ర అభిప్రాయం లేకుండా ఈ పుస్తకాన్ని రూపొందించడం సాధ్యం కాదు.

వైభవ్కు కథలు రాయడంలో మరియు పాఠశాలల్లో సృజనాత్మక రచన వర్క్షాప్లు నిర్వహించడంలో మూడేళ్ల అనుభవం ఉంది. అతను 2021లో **"Captain Catastrophe's Great Catastrophe!"** కోసం సిల్వర్ ఆర్ట్స్ అవార్డును కూడా అందుకున్నాడు మరియు చాలా మంది పిల్లలను కథలు రాయడానికి ప్రోత్సహించాడు. వైభవ్ తెలుగు ఎన్నారై రేడియోకి ఇంటర్వ్యూ కూడా ఇవ్వడం జరిగింది.



Vara

Vara is 11 years old,currently he is studying in year 6 at Cippenham Primary School in Slough. He secured a grammar school seat at Burnham Grammar School after challenging 11 plus exams. Vara has many hobbies including playing with his friends and reading books as well as playing games on his Nintendo.

He loves to play Badminton, Cricket, Football and Chess. He enjoys spending time with his friends and creating art pieces in his free time. He is learning piano and preparing for the graded exams.



# The Journey to Oxford
## By Tejasvi Muvvala

The idea of applying to Oxford University, let alone attending, was a mere object of my imagination until quite late in the process. I was not one of the individuals who could claim to want to attend from the young age of five, but I think that this has actually helped me during the journey.

St George's School, Ascot was some of the best years of my education. The extended day format of the school was a formative feature of my education. Extra-curricular activities being compulsory allowed me to dabble in netball, lacrosse, Duke of Edinburgh and drama. Furthermore, the 'prep' period taught discipline from an early age. The GCSE period was the first time Oxbridge (Oxford & Cambridge) was really mentioned at school, and I knew it was time to knuckle down. With my brother simultaneously studying for his A Levels, adopting his work schedule was a factor for my results. Pushing through the uncertainties of a new GCSE examination system, I was finally awarded nine grade 9s and a grade 8. There was a girl who had successfully gotten into Cambridge before me, and I remember her speech vividly, and it was what made me realise that going to Oxbridge might be for me. I knew the impact that this girl had on me, and I wanted to be the same inspiration for the younger years. This notion, alongside my GCSE results, are primarily what spurred my desire to apply to Oxbridge and see where that road took me. Having my dad be a postgraduate from IIT, India and my brother, Sai, study at UCL, I had the academic role models around me that I needed to feel that it could be possible.

Having chosen what degree I wanted to read, I needed to decide between Oxford and Cambridge, but my decision here was quite straight forward. At Cambridge, they only offered straight Economics, but Oxford offered Economics and Management. A funny memory of mine whilst making this decision was my mum encouraging me to apply to Oxford, simply because it is closer to home, if only it was that simple! My only hesitation now was the 6% acceptance rate; through family encouragement however, statistics was something that I had to put firmly out of my mind. Nearing the end of lower sixth, my dad and I attended the Oxford Open Day. With my second and third choices being UCL and Warwick, I discovered Oxford to fall perfectly in the middle of being a lively city but having a close community with a collegiate system.

The application process is to be considered more difficult than achieving the grades to be admitted into Oxford. Whilst I can't attest to this due to Covid-19 ensuring I didn't write my A Levels, I can agree that the process is convoluted. Finding the balance between different university demands is taxing but crucial. The hardest step of the application process, in my opinion, was the Thinking Skills Assessment (TSA), but for Oxford, it was the determining factor for an interview. Whilst not all students are admitted or even interviewed at the college they apply to, Hertford College was my first choice, due to its central location, large cohort of economists and friendly ambience. The interviews lasted around three days and despite being the most unwell I had ever been, it was an enjoyable experience. I had the chance to meet other applicants and the interviews, whilst stressful, were structured like a discussion. In the end, Hertford College admitted me, and I was over the moon.

With me, two other students from my school were accepted to Oxford, and I knew that we had succeeded in my aim of setting a precedent for students at my school that it was possible. On that note, my advice for anyone considering Oxbridge would be to just apply. There is no harm at all. Despite going to a world-renowned university, I can't claim to know what is in store for me next. My dad is encouraging the route of politics, as he is currently a Councillor for the Slough council, and Oxford tends to produce successful politicians. On the other hand, my brother is currently on a world tour before he starts his career as an Economist. And even beyond that, the opportunities really are endless; I'm excited to see where life takes me. Having completed just over half of my degree at Oxford University so far, I can wholeheartedly concur that university is the best years of your life. The incredible people that you get to meet, extra-curricular societies and meeting academic faculty members with countless accolades. The 100-year-old ski trip, grand balls, and getting to rub shoulders with the leaders of the world is incomparable. And so, I would certainly say that whilst my journey to Oxford hasn't been simple, I would say it has been rewarding and would recommend it to anyone considering.




Name : **Kalyan Manoj**
Place of Birth: Tirupati
Born: 2009

He is started his badminton along with his Brother Kaushik Manoj at the age of 7 years. He used to train 7 hours a day in India at Apex Badminton Center (Ashok with his sub coaches (Naveen/Kalyan/Suresh). Kalyan started his badminton because of his brother motivation. His brother Kaushik Manoj takes care of him very well on his diet /gameplan/motivation. He treats his brother Kalyan Manoj always a World no 1 badminton champion.

Both the brothers won Medak District in 2019 and Played Telangana state and Nationals in India.

Parents name :Sangaraju Krishna Manoj
Mothers name : Dasararaju Hemavathi

Coach Name : Ashok Velavalapali Nsnis certified coach, native of Vizianagaram 15 years exp as a Coach worked with Gopichand academy and produced three national players.
He is very dedicated coach and fully focused on quality players instead of quantity.

Kalyan Manoj moved to Milton Keynes England in August 2019 and within 6 months' time. He became England no 1 Under 13 age category. He won a England National Championship 2021.

He trains with Milton Keynes Badminton Academy (Ross Reid) head coach.
Druva Kumar Indian Coach (Weekends training at Solihull, Birmingham)

His short term plan is European no 1
Long term plan is World no 1



## ANEESHWAR KUNCHALA

• Aneeshwar Journey - How did it start?

Naturally Aneeshwar has got great love towards the natural world from a very early age, but it actually started when Aneeshwar was 4 years old and he saw a picture of a whale dying out of plastic pollution. The sight of it made him very sad and he enquired with his teachers and parents why this was happening. Later he realised that single use plastic caused a greater impact on the natural world.

Aneeshwar thought that he would need to do his part to the natural world and show how beautiful the animals are and strongly believes that every small creature is important to balance the ecosystem and slightest impact could cause severe damage to our existence. Hence he has decided to raise awareness through his short documentaries, paintings, poems and with various social activities.

His biggest message is - Save the animals and make sure the nature looks beautiful.

• What was the inspiration?

Every little flower, insect, bird and animal inspires him every day. He believes that they have got a special power and that inspires him to learn more about these beautiful creatures on the plant.

Most importantly he is truly inspired by Sir David Attenborough and Steve Backshall who is a TV wildlife conservationist. He loves watching Documentaries like Perfect Planet, Breaking the Boundaries and Deadly 60. He aspires to become a paleontologist and TV wildlife conservationist to raise awareness about the natural world. When he was 5 Years old he started doing short documentaries and little expeditions about the natural world. You can follow his documentaries by typing his full name Aneeshwar Kunchala in YouTube / alternatively using https://www.youtube.com/channel/UCuEiwSQCBFYDUDIurzJbHBw link.

• What motivated you to keep going? Who trained you?

Animal's super power inspires him every day and endless love towards nature and animals has always motivated Aneeshwar to keep going. He gained the knowledge by reading books, visiting wildlife nature reserves and watching wildlife documentaries. In addition, parents and teachers have helped him to gain knowledge about the natural world and art, etc.

• Any interesting story about your journey?

It was a dream come true when Aneeshwar met his hero Steve Backshall live on BBC Breakfast, it was a wonderful moment he would cherish for his life. Aneeshwar was over the moon when he had a close encounter with Amur Tiger and feeding them was a great experience. Flying Owls, Peregrine Falcon and Vultures was an amazing experience. All in all, saving a baby sparrow gave him immense satisfaction when it flew into the wild.

Awards:

Recent Awards and achievements - International Awards:

- Global Child Prodigy Award 2022 –Contributions to the Environment
- Young Scientific Explorer 2021 – Contributions to the Natural World
- Points of Light -1729 award by UK Prime Minister (Young Conservationist Climate Leader)
- Lockdown Hero 2021 – Contributions to the Wildlife

Recent Awards and achievements – National Awards:

- Future British Role model 2021 H&M.
- Primary School Pupil of the Year 20202
- Environmental Hero 2021 - Highly commendable

He was featured in National and International media – Britain's Got Talent 2022, BBC, BBC Breakfast, BBC Country file, ITV, Access Hollywood, Sunday Times, Times of India and many other newspapers, organisations and channels about his contributions to the natural world.



# Damini
BHATLA

**PLAYBACK SINGER** **INDIE ARTIST** **SONGWRITER**

***Facebook Page*** - https://www.facebook.com/DaminiBhatlaOfficial/?ref=settings

***Insta Handle*** - https://www.instagram.com/daminibhatlach/

***YouTube Channel*** -
https://www.youtube.com/channel/UC7n0h20zOhCc2E2kLN9WJ4w?view_as=public

***Apple Music*** - https://itunes.apple.com/in/artist/damini-bhatla/1018247402




ప్రఖ్యాత నేపధ్య గాయాకులు శ్రీ ధనుంజయ్ గత 10 సంవత్సరాలుగా తెలుగు, తమిళం, కన్నడ సినీ పరిశ్రమలలో 500 పాటలు వరకు పాడారు. శ్రీ పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ( **Hyderabad**) లో కర్ణాటక సంగీతం లో **MA** మ్యూజిక్ చేసారు. ప్రస్తుతం ఆంధ్ర విశ్వవిద్యాలయం లో PhD చేస్తున్నారు. **MAA Tv** లో ప్రసారమైన సూపర్ సింగర్ ద్వారా అందరికి సుపరిచితులు.

దేశ విదేశాలలో తన ప్రదర్శనలతో ఎంతో మంది మన్నలలను అందుకున్నారు. నేపధ్య గాయకుడి గానే కాకుండా గిటార్, పియానో లాంటి వాద్యాలతో వాయిస్తూ పాడుతూ ఎన్నో ప్రదర్శనలను ఇచ్చారు.

2016 లో "గోపాల గోపాల" చిత్రం లోని భజే భజే పాటకు ఉత్తమ గాయకుడుగా గల్ఫ్ ఆంధ్ర మ్యూజిక్ అవార్డ్స్ (**GAMA**) వారిచే అవార్డు అందుకున్నారు.

"సరైనోడు" చిత్రం లోని "**You are My MLA**" పాటకు ఫిలిం ఫేర్ అవార్డు కు నామినెటే అయ్యారు. తాను పాడిన

1) డిక్క డిక్క డుం డుం – సోగ్గాడే చిన్నినాయనా

2) వాట్టె బ్యూటీ – భీష్మ

3) పో పోవే ఏకాంతం – రఘువరన్ %డీువష్ట్ర

4) లడ్డుండ – బంగార్రాజు

5) ఓ నారప్ప – నారప్ప

6) జివ్వు జివ్వు – కాటమరాయుడు

లాంటి ఎన్నో పాటలతో ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నారు. ఏప్రిల్ 30 వ తేదీన %హాశీఅఃశీఅ% లో తాల్ వారు నిర్వహిస్తున్న ఉగాది సంబరాలలో తన ప్రదర్సనతో ఆలరించబోతున్నారు.




## నల్గొండ గద్దర్ నర్సన్న అని

పేరుగాంచిన కసల నర్సిరెడ్డి గారు ప్రఖ్యాత జానపద గీతాల రచయిత మరియు గాయకులు. తెలంగాణ లోని గండ్రపల్లి గ్రామంలో పుట్టి పెరగటం వల్ల సహజంగానే స్వచ్ఛమైన మట్టి వాసనల జానపద సాహిత్యంపై మక్కువ చిన్నతనం నుండే అబ్బింది. పది సంవత్సరాల చిరుప్రాయం నుండే తన గానంతో పండిత, పామరులను ఉర్రూతలూగిస్తున్నారు. పల్లె జీవన శైలి ఆయన పాటల్లో కనిపిస్తూ ఉంటుంది . అదే ఆయనను జనసామాన్యానికి దగ్గర చేసింది. ఆయన గానం రైతుల జీవితానికి ఎందరో ఆలంబనగా నిలవటానికి ప్రేరణ ఇచ్చింది . ఎందరో వర్ధమాన కళాకారులను ప్రోత్సహిస్తున్నారు. ఆ ఉత్తమ గుణాలే ఆయనకు TSFA-2021 లో ఉత్తమ గాయకుడు అవార్డు, తెలంగాణ రాష్ట్ర లెజెండ్ సింగర్ అనే బిరుదు వచ్చేలా చేశాయి. మా తెలుగు ఆయనకు సాదర స్వాగతం పలుకుతున్నది


Ramprasad (Auto Ramprasad)

Ramprasad (Auto Ramprasad) is an Indian film actor and stand-up comedian, who is known for his performance in the Telugu Tv comedy shows Jabardasth and Extra Jabardasth. He has also appeared on show "Anubhavinchuraja". Ram Prasad is an Indian stand-up comedian, television presenter, actor and scriptwriter. He is one of the four main artists of sudigaali sudheer team in television comedy show Extra Jabardasth since 2013. He also had cinematic success with his performances in Josh (2009 Telugu film), Om Namo Venkatesaya (2015), Nenu Local (2017), Cinema Choopistha Mava (2017) and Khaidi No. 150 (2017).


Rohini Reddy

Rohini Reddy is also known as Rohini Noni, Rowdy Rohini is an Actress from India. Born in Visakhapatnam, Andhra Pradesh, India. So far Rohini Reddy has worked in the Tollywood entertainment industry and her artwork has been released in Telugu language movies and tv shows.

Jabardasth Bullet Bhaskar is also known as Indala Bhaskar, Bullet Bhaskar, Bachi is an Actor, Director, Writer, Screenwriter, and Comedian from India. Born in Visakhapatnam, Andhra Pradesh, India. So far Jabardasth Bullet Bhaskar has worked in the Tollywood entertainment industry and his artwork has been released in Telugu language web series.


Bullet Bhaskar



# సిరివెన్నెల ప్రభాతం

వాడ్రేవు చినవీరభద్రుడు

కార్తిక ప్రభాతం. ఇప్పుడే శ్రీశైలేశుని దర్శనం చేసుకుని వచ్చాను. నల్లమల గిరిసానువులంతటా శారద ప్రాతః కాంతి. ఎవరో పసిడి కరిగించి శ్రీపర్వతాన్ని అభిషేకిస్తున్నారు. నా మనసులో ఆగి ఆగి నా మిత్రుడి తలపులు కదలాడుతూ ఉన్నాయి. 'ఆ చిలక నువ్వే కావాలి, ఆ రాచిలుక నువ్వే కావాలి' అంటున్నాడు నా మరొక మిత్రుడు కవితా ప్రసాద్ గగనపు విరితోటలోకి సీతారామశాస్త్రిని స్వాగతిస్తూ.

సీతారామ శాస్త్రి అన్నిటికన్నా ముందు శివకవి. తన యవ్వనకాలంలో గంగావతరణాన్ని రాసినప్పటినుండి, తను కైలాసగామి అయ్యేచివరిరోజుల్లో శివకావ్యం రాస్తుండేదాకా ఆయన అన్నిటికన్నా ముందు శివకవి, అన్నిటికన్నా చివరగా శివకవి. ఆయన మాటల్లోనే చెప్పాలంటే 'శివపూజకు చిగురించిన సిరిసిరిమువ్వ.'

ఆయన సినిమాపాటలు రాయడం యాదృచ్ఛికం అనే కన్నా శివేచ్ఛ అనడం సబబుగా ఉంటుంది. ఆయన సినిమా కవి ఏమిటి! 'సిరివెన్నెల తరంగాలు 'పుస్తకం చదివి ఆయనతో అన్నాను: 'మీరు నిర్మాతల్ని మధ్యపెట్టి సినిమాపాటల రూపంలో గొప్ప కవిత్వాన్ని దోసిళ్ళతో విరజిమ్ముతున్నారు 'అని. ఎందుకంటే 'గుళ్ళో కథ వింటూ నిదురించిన జ్ఞాపకమే/బళ్ళో చదువెంతో బెదిరించిన జ్ఞాపకమే' అని ఏ కవి అయినా అనగలడు. కాని 'గువ్వలు ఎన్నో సంపాదించిన గర్వం జ్ఞాపకమే' అని అనగలగడం మామూలు కవికి సాధ్యం కాదు. దాన్ని సినిమాపాటగా జనులనోట నానేట్టు చేయడం శివానుగ్రహం కాక మరేమిటి!

సీతారామశాస్త్రితో నా అనుబంధం నలభయ్యేళ్ళకు మించింది. కాకినాడలో డెబ్భైల చివరలో సి.వి.కృష్ణారావుగారు నడిపిన నెలనెలా వెన్నెల రోజులనాటిది. కొద్ది రోజుల్లోనే 80, 81 లో నేను కాకినాడలో తిరిగిన రోజుల్లో ఆయన నా ఆత్మీయుడైపోయాడు. ఎన్నో రాత్రులు మల్లయ్య అగ్రహారంలో వాళ్ళ ఇంట్లో మేము వాదోపవాదాలతో, కావ్యచర్చల్తో గడిపేవాళ్ళం. రాంషా, ఆకెళ్ళ, సి.ఎస్. రాజేంద్రప్రసాద్, ఫణికుమార్, గోదావరి శర్మలు అప్పట్లో మా ఇన్స్పిరేషన్.

సీతారామ శాస్త్రి అని పిలవడం మాకు కొత్త. మాకు ఆయన భరణిగానే పరిచయం. నా తాడికొండ సహాధ్యాయి రాజేంద్రప్రసాద్ కాకినాడ టెలిఫోన్ అకౌంట్స్ ఆఫీసులో పనిచేస్తుండే రోజుల్లో అంటే ఇప్పటికి నలభయ్యేళ్ళ కిందట భరణి తో కలిసి పనిచేసేడు. అతడి పాటల గురించీ, ప్రపంచం పట్టని అతడి వైఖరి గురించీ ఎంతో ఆరాధనాపూర్వకంగా మాట్లాడేడు. అప్పట్లో నేను అసంపూర్ణ మథనం అనే నవల రాస్తే ఆ చిత్తు ప్రతి తీసుకువెళ్ళి ఆయనకి ఇచ్చాడు. అది మొదలు భరణికీ నాకూ మధ్య ఒక ఆత్మీయానుబంధం మొదలు. ఆ తర్వాత ఎన్నో రాత్రులు ఎన్నో రోజులు మేమిద్దరం కలిసి తిరిగేం, కవిత్వం చదువుకున్నాం, వాదించుకున్నాం, గొడవపడ్డాం, సమాధానపడ్డాం. ఒకరి హృదయంలోకి మరొకరం చొచ్చుకుపోయేం. ఇప్పుడు ఈ తెల్లవారుజామున ఆయన్ని తలుచుకుంటూ ఉంటే ఎన్నో జ్ఞాపకాలు.

ఒకరోజు ఇద్దరం సైకిళ్ళమీద కాకినాడ టౌను రైల్వే స్టేషను దాకా వచ్చాం. అక్కడ రైలు గేటు పడితే కిందకి దిగాం. ఏ కవిగురించో మాట్లాడుకోవడం మొదలుపెట్టాం. రైలు వచ్చింది, వెళ్ళిపోయింది. మేమట్లా మాట్లాడు కుంటూ ఉండగానే పెద్ద వాన కురిసింది, ఆ వానలో తడిసిపోయాం. వాన వెలిసింది, మా దుస్తులు తడిసి ఆరిపోడం కూడా మొదలయ్యింది. కాని మేము మాట్లాడుకుంటూనే ఉన్నాం.

ఒకరోజు ఆయనకి బైరాగి రాసిన రాస్కల్నికావ్ కవిత వినిపించాను. ఆ గీతం ఆయనకి హృదయస్థమయిపోయింది. ఎన్ని వందల సార్లు ఆయన పాడగా వినిఉంటాను: 'త్రోవ ఎక్కడ సోనియా?'. ఆ పాట పాడుతో ఒకసారి ఆయన 'శప్తమానవ హృదయభూమిని అనవరతమొక అగ్నివర్షణ ' అంటో 'వాహ్ ' అన్నాడు. ఆశ్చర్యారాధనలు కలగలిసిన ఆ వషట్కారాన్ని నేనెప్పటికీ మరవలేను. కాకినాడలో కలవపువ్వు మేడ వీథిలో మా అక్క ఇంటి అరుగు మీద ఆయన అప్పటిదాకా రాసిన పాటలన్నీ గుక్కతిప్పుకోకుండా పాడి వినిపించిన ఒక మధ్యాహ్న-సాయంకాల-రాత్రి. అప్పుడే మొదటిసారి విన్నాను: 'జగమంత కుటుంబం నాది/ఏకాకి జీవితం నాది/సంసార సాగరం నాది/సన్యాసం శూన్యం నావే' ఆ పాట వినగానే అది నా జీవుని వేదన కూడా అనిపించింది. నా మాటలే ఆయన పాటగా పాడేడనిపించింది.

ఆయన్ని రాజమండ్రి సాహితీవేదిక మిత్రులకి పరిచయం చెయ్యాలని తహతహలాడేను. ఆయన రాజమండ్రి వచ్చినప్పుడు ఆయన్ని పరిచయం చేస్తూ సమాచారంలో ఒక వ్యాసం రాసేను. అందులో 'భరణి మన తరంలో అరుదైన ఒక సాంగ్ మేకర్ 'అని రాసాను. ఆ మాట ఆయన చివరిదాకా గుర్తుపెట్టుకున్నాడు.

శ్రీ శ్రీ ఈ లోకాన్ని వదిలిపెట్టి వారం రోజులవుతుందేమో. భరణి దగ్గరకు వెళ్ళాను. కాకినాడలో ఆ ఇంట్లో ఆయనొక్కడే ఉన్నాడు. విద్యుద్దీపపు కోరారంగు కాంతి. ఆయన నన్ను చూడగానే ఏమీ మాట్లాడలేదు. శ్రీ శ్రీ గురించి అసలు మాట్లాడలేదు. తన పక్కనున్న షెల్ఫులోంచి మహాప్రస్థానం తీసి 'నిద్రకు వెలియై నేనొంటరినై 'గీతాన్ని ఆలపించడం మొదలుపెట్టాడు. మొదట మంద్రంగా, ఆపై బిగ్గరగా. చివరికి వచ్చేటప్పటికి 'చీకటిలోపల నా గదిలో, నా గదిలో చీకటిలో, ఆకటితో 'అనే మాటలు పలగ్గానే నేనొక విద్యుదాఘాతానికి లోనయ్యాను. ఒక కవిత నా శరీరం మీద కూడా అంత ప్రభావం చూపించగలదని అప్పుడే అర్థమయ్యింది. ఎందుకంటే, 'ఆకటితో ' అంటే ఏమిటో శ్రీ శ్రీకి ఎంత తెలుసో, సీతారామశాస్త్రికి కూడా అంత తెలుసు కాబట్టి.

భరణి సినిమాల్లోకి వెళ్ళడం, సిరివెన్నెల సీతారామశాస్త్రి గా మారడం, ఆ వార్తలన్నీ రాజేంద్రప్రసాద్ నాకు ఎప్పటికప్పుడు చేరవేస్తుండేవాడు. అప్పటికింకా భరణి తన ఉద్యోగానికి రిజైన్ చెయ్యలేదు. మధ్యలో వచ్చి కొన్నాళ్ళు టెలిఫోన్స్ లో పనిచేసి మళ్ళీ వెళ్తుండేవాడు. అట్లాంటి ఒకరోజుల్లో మా ఆప్తమిత్రుడు సి.ఎస్ ఇంట్లో ఒక రాత్రి మళ్ళా ఆయన పాటలు వినిపించాడు. అప్పుడు ఆ గోష్టిలో ఎవరో ఒకరిద్దరు మిత్రురాళ్ళు కూడా ఉన్నారు. వారెవరో, వారి పేర్లేమిటో కూడా ఇప్పుడు నాకు గుర్తులేదు. కాని ఆ రాత్రి వాళ్ళతో కలిసి ఆ పాటలు విన్నందుకు వాళ్ళు నాకు ఆ క్షణాన ఎంత ఆత్మీయులుగా తోచారని! ఇప్పుడు ఆ రాత్రి లేదు, ఆ గోష్టి లేదు. కాని ఆ పాట ఉంది. 'ఏమి లీల నీ వినోదము/మాయామతివి నీవు/తెలియరాదు నీ విలాసము.' సీతారామశాస్త్రి నాకు తెలియని ఎత్తుల్లో విహరిస్తున్నాడని ఆ రాత్రే మొదటిసారిగా తెలుసుకున్నాను.

ఆయనకి తొలిసారి నంది పురస్కారం వచ్చినప్పుడు నేనొక ఉత్తరం రాసానట. నాకు గుర్తు లేదు. 'వీళ్ళెవరు మీకు సన్మానం చెయ్యడానికి? నేను చేస్తాను మద్రాసు మహాసముద్రం ఒడ్డున 'అని రాసానట. ఆ తర్వాత నేను కలిసిన ప్రతి సారీ ఆయన ఆ మాటలు గుర్తుచేసుకుంటూనే ఉండేవాడు.

1999. ఆయన శివదర్పణం గీతాల సంపుటం ఆవిష్కరణ సభలో మాట్లాడమని నన్ను ఆహ్వానించేడు. అదొక గొప్ప గౌరవంగా భావించేను. ఆ తర్వాత చాలా కాలం పాటు శివదర్పణం గీతాలతో నా ఇల్లు, నేను తిరిగే వాహనం మారుమోగిపోతుండేవి. ఆయన మామూలు కవి కాదు, శివకవి అని గుర్తుపట్టిందప్పుడే. ఆ మాటే రాసాను, శ్రీశైలం మీద నేను రాసిన యాత్రాకథనంలో.

2001. మచిలీపట్నంలో కవితాప్రసాద్ తన పుస్తకాలు ఆవిష్కరించడానికి పెద్ద సభ పెట్టుకుని సీతారామశాస్త్రినీ నన్నూ ఆహ్వానించేడు. కలిసి ప్రయాణించే హైదరాబాదునుంచి పాటల్తో, మాటల్తో. మేము విజయవాడ రాగానే ఒక లాయరు గారు నిలువెత్తు గులాబీమాలతో ఆ రోడ్డుమీదే సీతారామశాస్త్రికి స్వాగతం పలకడం చూసాను. ఆ తర్వాత క్షణం కూడా ఆయన సీతారామశాస్త్రిని వదిలిపెట్టలేదు. అర్థమయింది నాకు, నా కవిమిత్రుడు ఇప్పుడు ప్రపంచానికి , ఆరాధ్యసఖుడిగా మారిపోయేడని.

2002. నా మిత్రురాలు, తన తొలియవ్వనంలో తన సహవిద్యార్థిని ప్రేమించింది. కాని అతడు ఆమె హృదయాన్నందుకున్నాడుగాని చేయి అందుకోలేకపోయాడు. 'ఈ వేళలో నువ్వు ఏమి చేస్తు ఉంటావు 'అనే పాట ఎప్పుడు విన్నా తన తొలిప్రేమ గుప్పున గుండెలో ఎగిసిపడుతుందని, ఒక తడిగుడ్డ మెలిపెట్టినట్టుగా తన హృదయం నలిగిపోతుందనీ. తన మనసులో గూడుకట్టుకున్న ఆ తీయని దిగులుని పాటగా మార్చిన ఆ కవికి కన్నీళ్ళతో అభిషేకం చేయాలని ఉందని చెప్పిందామె. ఆ కవి నా మిత్రుడని చెప్పాను. ఆశ్చర్యపోయింది ఆమె. ఆమె కళ్ళల్లో నేను హిమాలయమంత ఎత్తు ఎదిగిపోయాను ఆ క్షణాన. శాస్త్రిగారిని అడిగాను, నా మిత్రురాలు ఆయన్ని చూడాలని అనుకుంటూ ఉందని, రావొచ్చునా అని. ఆయన ఎంతో దయతో, ఇష్టంతో, లాలనతో మాకోసం ఒక రాత్రంతా పాటలు పాడుతూనే ఉన్నారు. బయట మరొకగదిలో కృష్ణవంశి ఎదురు చూస్తున్నాడని మాటిమాటికి ఎవరో ఒకరు ఆయనకి గుర్తుచేస్తూనే ఉన్నారు. కాని ఆయన మనసు, ధ్యాస, ప్రాణం అటువైపు లేనేలేవు. ఇప్పుడు ఆయన లేరు, ఆ నా మిత్రురాలు కూడా నా నుంచి దూరంగా జరిగిపోయింది, కాని ఈ వాక్యాలు మాత్రం మార్గశిరమాసపు తొలిజాములో రాలిపడ్డ పారిజాతాల్లా నా మనసుని లాక్కుంటూనే ఉంటాయి:

నడిరేయిలో నీవు నిదురైన రానీవు
గడిపేదెలా కాలమూ
పగలైన కాసేపు పనిచేసుకోనీవు
నీమీదనే ధ్యానమూ..

నా ఒక పుట్టినరోజు హైదరాబాదులో నేనుండే అద్దె ఇంటిమేడ మీద జరిపేం. మరే కారణం లేదు. రంగాచార్యగారినీ, సీతారామశాస్త్రినీ, పద్మనీ ఒక్కచోట చేర్చాలనీ, వాళ్ళు మాట్లాడుకుంటూ ఉంటే వినాలనీ. నా మిత్రుడు ఎమెస్కో విజయకుమార్ ఏర్పాటు చేసిన గోష్టి అది. ఆ తర్వాత సీతారామశాస్త్రీ, రంగాచార్య గారూ చెప్పలేనంత గాఢమిత్రులైపోయారు. ఒకరోజు రంగాచార్య విజయకుమార్ తో అన్నారట: ఆ శాస్త్రి సిగరెట్లు మానకపోతే అరెస్టు చేయిస్తానని చెప్పాను అతడితో అని.

ఒకరోజు సీతారామశాస్త్రి ఉన్నట్టుండి ఫోన్ చేసాడు. నా 'పునర్యానం' చదివేడట. దాదాపు గంటసేపు ఆ కవిత్వం గురించే మాట్లాడుతూ ఉండిపోయేడు. ఆ మాటలు రికార్డు చేసుకోకపోవడం నా దురదృష్టం.

హైదరాబాదులో ఒక సాహిత్య సభ. ఎవరు ఏర్పాటు చేసారో, ఎవరి పుస్తక ఆవిష్కరణనో గుర్తులేదు. కాని సీతారామశాస్త్రి ఉన్నాడు. ఆ

సభ చివరలో ఆయన్ని ఒక పాట పాడమని అడిగారు. తత్ క్షణమే ఆయన ఎలుగెత్తి పాడాడు:

దేహముంది ప్రాణముంది నెత్తురుంది సత్తువుంది ఇంతకన్న సైన్యముందునా
ఆశ నీకు అస్త్రమౌను శ్వాస నీకు శస్త్రమౌను దీక్షకన్న సారథెవరురా..
నిశావిలాసమెంత సేపురా ఉషోదయాన్ని ఎవ్వడాపురా
రగులుతున్న గుండె కూడ సూర్యగోళమంటిదేనురా

ఆ పాట ఒక్కటి చాలు, ఆయన పాడుకుంటూ ఆంధ్రదేశమంతా తిరిగి ఉంటే ప్రకంపనాలు పుట్టిఉండేవి.

ఆ తర్వాత ఆయన్ని కలవడం బాగా అరుదైపోయింది. ఆయన్ని కలిస్తే ఆయన పాటలకి అడ్డుపడతానేమో అన్న సంకోచంతో నా కాళ్ళు కదిలేవి కావు. కాని పొద్దున్నే రేడియోలో, రాత్రి టివిలో, ఏ మధ్యాహ్నమో ఏ వీథిమలుపులోంచో, ఏ పల్లెటూరి గాలిలోనో, ఎవరో లోగొంతుకలో పాడుకునే కూనిరాగంలోనో, ఆయన పాటలు నన్నెప్పుడూ పలకరిస్తూనే ఉన్నాయి:

'గుండెనిండా గుడిగంటలు, గువ్వల గొంతులు, ఎన్నో మోగుతుంటే
కళ్ళనిండా సంక్రాంతులు, సంధ్యాకాంతులు, శుభాకాంక్షలంటే..'
'తూనీగా తూనీగా ..'
'జాబిలమ్మా జోలపాడనా ఇలా..'
'పాటల పల్లకి పై ఊరేగే చిరుగాలి
కంటికి కనపడవేం నిన్నెక్కడ వెతకాలి..'
'ఏ శ్వాసలో చేరితే గాలి గాంధర్వమవుతున్నదో..'
'ఎటో వెళ్ళిపోయింది మనసు, ఇలా ఒంటరయ్యింది వయసు..

ఆయన్ని చివరిసారి కలిసింది ఎమ్మెస్ సూర్యనారాయణ 'శబ్దభేది ' పుస్తక ఆవిష్కరణకు రాజోలు వెళ్ళినప్పుడు. ఆ రోజు పాలకొల్లులో రైలూ దిగినప్పటినుంచీ ఆ రాత్రి రైలెక్కేదాకా ఆయన నా కోసం పాటలు పాడుతూనే ఉన్నాడు. మేము ఆ రోజు తాటిపాకలో విడిది చేసిన సోమిసెట్టి లాండ్ మార్క్ హొటల్ మళ్ళా అటువంటి పాటలు ఎప్పుడూ వినే భాగ్యానికి నోచుకోదు. ఆ రాత్రి మేము భీమవరం రైల్వే స్టేషన్లో వెయిటింగ్ రూంలో కూచుని ఉండగా యువతీ యువకుల బృందమొకటి మమ్మల్ని చూసి మా దగ్గరకు వచ్చారు. వాళ్ళంతా సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు. నవతరం. ఒకటి రెండు క్షణాల బెరుకు తర్వాత వాళ్ళు ఆయన్ని ఎట్లా అల్లుకుపోయారని! ఆయన వాళ్ళ కోసం ఆ స్టేషన్లో అలుపు లేకుండా గొంతెత్తి పాటలు పాడుతూనే ఉన్నాడు. కోకిలని హృదయగ్రాహి అని వాల్మీకి అన్నాడని మా మాష్టారు చెప్పారు. సీతారామశాస్త్రి అటువంటి హృదయగ్రాహి.

చివరి సారిగా ఆయన నాతో మాట్లాడింది మువ్వా శ్రీనివాసరావు పుస్తకానికి తాను రాసిన ముందుమాట వినిపించడానికి. ఆ మాటలు మొత్తం రికార్డు చేసుకుని మరీ తనకి వినిపించారని చెప్పాడు శ్రీనివాసరావు ఈ మధ్య విజయవాడలో కలిసినప్పుడు.

కవిత్వాన్నీ కులాలకీ, మతాలకీ ముడిపెట్టడం మొదలయిన తర్వాత మామూలు పాఠకుడూ, శ్రోతా కవులనుంచి దూరంగా జరిగిపోయారు. కాని మంచి కవిత్వం వినాలనుకోవడం ప్రతి మనిషికీ ఒక మానసిక అవసరం. అదిగో, అటువంటి అవసరాన్ని తీర్చగలిగాడు సీతారామశాస్త్రి తన పాటల్తో. మన నుంచి దూరంగా జరిగిపోయిన తూనీగల్నీ, సీతాకోకచిలుకల్నీ, నల్లమబ్బుల్నీ, వెండికాంతుల్నీ తిరిగి తీసుకొచ్చి ఆయన తన పాటలతో ప్రపంచం మీద విరజిమ్మాడు. ఆయన్ని తాము ఇంతలా ప్రేమించామనీ, ఆయన తమ జీవితాల్లో ఇంతగా విడదీయరాని భాగమైపోయాడనీ ఇప్పుడు ఆయన అకస్మాత్తుగా వెళ్ళిపోయినదాకా తెలియనే లేదు తెలుగు జాతికి. 'ఆయన మరణం లో ఆయన జీవితం మరింత ఉజ్జ్వలంగా వెలిగింది' అన్నాడు ఎమెస్కో విజయకుమార్ సీతారామశాస్త్రి అంత్యక్రియలు చూసి వస్తూ.

మనుషుల్ని ఒక్కటి చెయ్యడం కోసం మనుషుల్ని విడదీయడమనే ద్వేష విద్యని సాధన చేస్తున్న సాహిత్యలోకంలో, వాదవివాదాలకీ, కులమతాలకీ, సిద్ధాంతరాద్ధాంతాలకీ సంబంధంలేకుండా కేవలం హృదయసంబంధ గీతాలు పాడుకుంటో జీవించాడు సీతారామశాస్త్రి. ఆయన గురించి తలుచుకుంటూ ఉంటే ఇదిగో ఈ పాట గుర్తొస్తున్నది. దీన్ని రాసినప్పుడు ఆయన తనకు తానే ఎంతో మురిసిపోయి నాకు పాడి వినిపించారు. ఇప్పుడు చూస్తుంటే ఆ పాట ఆయన తన గురించి తానే రాసుకున్నట్టు వినిపిస్తున్నది:

రాముడు మంచి బాలుడు అని అంతా అంటారు
నన్ను చూసి అంతా అంటారు
క్షేమమేనా అబ్బీ అంటే నా వాళ్ళవుతారు
పాదమాగిన చోటే సొంతూరు
ఆదరించిన వాళ్ళే అయినోళ్ళు
కాదు పోరా అంటే రారా అంటది రేపింకో ఊరు.
గాలిలాలిపాడే నేల తల్లి ఒళ్ళో
ఆదమరిచి నేను నిద్దరోతాను
వెన్ను తట్టి లేపే పిట్ట పాట వింటూ మేలుకుని నేను సూర్యుడవుతాను
అష్టదిక్కులమధ్య నేను దిక్కులేనివాడిని కాను
చుట్టుపక్కల ఉండే వాళ్ళే చుట్టపక్కాలనుకుంటాను
గడ్డిపువ్వులు కూడా నాకు నవ్వులెన్నో నేర్పించాయి
గుడ్డి గవ్వలు కూడా నాకు ఆడుకొందుకు పనికొచ్చాయి
దుఃఖమంటే మాత్రం అర్థం నాకు చెప్పలేదు ఎవరూ.
నువు వరస కలుపుకుంటే నీ కొడుకునవకపోను
నాకు చేతనైన సేవ నీకు చేయలేకపోను
మన సొంతం అంటూ వేరే ఏ బంధం లేదంటారు
మనమంతా మానవులమే ఆ బంధం చాలంటారు
అనుకోడంలోనే అంతా ఉందని పెద్దలు అంటారు.



# శిష్ట పాటసాలి

## చెంబోలు వెంకట రామశాస్త్రి

ఈ గ్రంథం మా పెద్దన్నయ్య (సీతారామ శాస్త్రి) జీవితపు విశేషాలు, ఆయనలోని చాల ప్రత్యేకంగా చెప్పుకోదగ్గ కొన్ని గుణగణాలు, ఆయన పాటించే ఎన్నో విలువలను ఆవిష్కరించే ప్రయత్నంగా గ్రంథకర్త అయిన మా చిన్నన్నయ్య (శ్రీ రామ శాస్త్రి) చెప్పడం జరిగింది. ముఖ్యంగా ఆయన చలనచిత్ర వృత్తి జీవితం, పాటల రచనలోని ప్రతిభా 'పాట'వాలు, ఉత్కృష్టమైన సాహితీ విలువలు ఇత్యాది విషయాలు కాకుండా ప్రపంచం చూడని ఆయనని ఈ రచన ద్వారా జనబాహుళ్యానికి దర్శింపజేసే ఉద్దేశంగా కూడా చెప్పడం జరిగింది. ఆ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకునే నా ఈ స్వల్ప నిడివిగల రచన ప్రారంభించినా ఈ క్రమంలో ఇద్దరన్నయ్యల ప్రస్తావన పలు సందర్భాలలో వస్తుంది. ఎందుకో వివరిస్తాను. నాకు పన్నెండు సంవత్సరాల చిరు ప్రాయంలోనే మా నాన్నగారు హఠాన్మరణం చెందారు. కుటుంబమంతా తీవ్రమైన దుఃఖంలో మునిగిపోయింది. ఆ చేదు జ్ఞాపకాలైతే ఇప్పటికీ నిన్న మొన్న జరిగిన సంఘటనల్లా కళ్ళముందు మెదులుతూనే ఉన్నాయి. కుటుంబంలో అందరికంటే చిన్నవాడిని కావడం చేత నాన్నతో గడపగలిగిన సమయం కూడా మిగిలిన వారితో పోలిస్తే తక్కువే. ఇక ఎవరికి ఎంత దుఃఖం కలిగింది, ఎవరి మనసు ఏ స్థాయిలో గాయపడింది అన్న వివరణ అసంబద్ధమే గానీ, అమ్మ, అన్నయ్యలిద్దరూ, నాన్నతో వారికున్న సాంగత్యపు సాంద్రత దృష్ట్యా ఎంతగా చలించిపోయారన్నది వర్ణనాతీతం. వాళ్లకి నాన్న మరణంతో ప్రపంచమంతా శూన్యమైపోయిన అనుభూతి కలిగుంటుంది. కానీ వాళ్ళ కళ్ళముందు వాళ్ళకన్నా చిన్నవాళ్ళమైన మేము ముగ్గురం, మా భవిష్యత్తుకు సంబంధించిన బాధ్యత ఇత్యాది వాస్తవిక ఆలోచనలతో దుఃఖాన్ని దిగమింగుకుని కర్తవ్యోన్ముఖులయ్యారు. ఫలితంగా మాకు, ప్రత్యేకించి నాకు నాన్నలేని లోటు లేశమంతైనా అనుభవించవలసి రాలేదు. నాన్నలోని రెండు అక్షరాల్ని నా అన్నలిద్దరూ పరిపూర్ణంగా భర్తీ చేశారు. నా దృష్టిలో వాళ్ళిద్దరూ ఒక్కరే – రెండు రూపాలంతే! ఆ దృష్టి కోణంలో చూస్తే చిన్నన్నయ్య పూనుకున్న ఈ రచనను అత్మకథ (autobiography) అని కూడా అనుకోవచ్చు.

పెద్దన్నయ్య సినీ గీత రచయితగా సిరివెన్నెల సినిమాతో సినీరంగ ప్రవేశం చేసిన నాటికి నాకు ఇరవై ఏళ్ళు. ఆయనకు కూడా ముప్పై నిండనే లేదు. అన్నయ్యతో ఇన్నాళ్ళ నా ప్రయాణంలో సింహభాగం ఆయన గీతరచయిత అయిన తరవాతే సాగింది. ఆయన రచనాశైలికి, భావుకతకి, ఆయన కవిత్వంలోని విభిన్నమైన పోకడలకి నేను వీరాభిమానిని. బహుశా ఎవరైనాసరే ఉంటే,గింటే నా అంతటి పిచ్చి అభిమాని ఉండచ్చేమోగానీ నన్ను మించినవాడు అయ్యుండడం కుదరదేమో. చెప్పొచ్చేదేమిటంటే, ఆయన గురించిన ఏ విషయ ప్రస్తావనైనా ఆయన రచనలను జోడించకుండా, ఉటంకించకుండా జరిగే పని కాదు.

**తెరచిన పుస్తకం**

అలా అన్నయ్యని చూస్తూ, ఆరాధిస్తూ పెరిగిన నేను కొన్ని విలువైన విషయాలు నేర్చుకోగలిగాను. ఇంకెన్నో విషయాలు నేర్చుకోలేనని కూడా తెలుసుకోగలిగాను. ఎందుకంటే ఆయనలోని ఎన్నో లక్షణాలు గమనించడానికి ఆదర్శప్రాయంగా ఉన్నా ఆచరించడం అంత సులువు కాదు.. కఠోరంగా ప్రయత్నించినా కూడా. ఆయన ఒక తెరచిన పుస్తకం వంటివాడు. బహుశా చిన్నన్నయ్య చెప్పినట్టు అన్నయ్యల బాల్యంలో నాన్న ఇచ్చిన శిక్షణ కావచ్చు. జీవితంలో ప్రైవసీ ఉండొచ్చుగానీ సీక్రసీ ఉండరాదు అన్న నాన్న పంచిన ఆలోచన కావచ్చు. చాలా ఇళ్ళలో మనం గమనిస్తాం (Master Bed Room) అని ఇంటి యజమానికి సంబంధించిన ఒక గది ఉంటుంది. దానిలోనికి సొంత అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళు కూడా వెళ్ళడానికి తటపటాయించే పరిస్థితి. ఇక మిగిలినవారి సంగతి చెప్పక్కర్లేదు. అయితే మా అన్నయ్య కోసం వచ్చే బంధువులు, స్నేహితులు, వృత్తి రీత్యా అన్నయ్యతో పనుండే దర్శకులు, సంగీత దర్శకులు కూడా కొన్ని సందర్భాలలో నేరుగా ఆయన బెడ్రూంలో కూర్చుని మాట్లాడి వెళ్తారు. ఇక ఇంట్లో ఏదైనా కార్యం, పండుగ, పబ్బాలకి మేము వెళ్తే ఉన్న రద్దీని బట్టి ఆయన మంచమ్మీద కూడా సర్దుకుని పడుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇది గొప్పా? ఆచరణీయమా? అనేవాళ్ళకి నేనేం చెప్పలేను. సాటి మనుషుల పట్ల ఆయనకున్న అక్కర, అభిమానం అంత హద్దులు లేకుండా, నిష్కపటంగా ఉంటుంది. ఆయన అలా ఉండ(గలగ)డంలో దేవతలాంటి మా వదిన సహకారం ఏంతో ఉందన్నది కూడా ఇక్కడ గమనార్హం. అలాగే ఆయన పాటల ద్వారా వెలిబుచ్చే ఏ ఆదర్శమూ ఆయన ఆచరించనిదై ఉండదు. అంటే ఆయన పాటే ఆయన, ఆయనే ఆయన పాట అన్న మాట!! బహుశా ఇదే ఆయనకు అసాధారణ రీతిలో లక్షలాది మంది Die Hard Fans లభించేలా చేసింది.

**కరుణ (Compassion)**

నేను ఇంతకముందు ప్రకటించినట్టు ఆయనలో ఉండి, ప్రయత్నిస్తూ కూడా నేను చేరుకోలేకపోయిన గొప్ప లక్షణాలలో ఆయన ఇతరులపట్ల నిరపేక్షంగా చూపే కరుణ! ఎంతోమందిలాగా నాక్కూడా మిక్కిలి ఆశ్చర్యం కలగడమే కాకుండా కొన్ని సందర్భాల్లో ఇంత మంచితనం ఎవరికైనా అవసరమా అని కూడా అనిపిస్తుంది. అది సంకుచితత్వం అని ఎవరైనా నిందించినా సరే! రెండు ఉదాహరణలు మీముందు ఉంచుతాను. ఒకటి – 1992 లేదా 1993 అనుకుంటాను. ఒక మధ్యాహ్నం అందరూ భోజనానంతర విశ్రాంతిలో ఉన్నారు. అన్నయ్య ఏదో పుస్తకం చదువుతూనో పాట రాస్తూనో ఉన్నాడు. Calling Bell మోగితే నేనెళ్ళి తలుపు తీశాను. ఒక 17–18 ఏళ్ళ కుర్రాడు ఒక వినతి పత్రంతో వచ్చాడు. అందులో సర్వసాధారణంగా ఉన్నట్లే "యితడు పేదరికంలో ఉన్నా చదువుకోవాలన్న కోరికా, పట్టుదల ఉన్నవాడు..." వగైరా విషయ ప్రస్తావన, దరిమిలా ఆర్థికసహాయం అర్థిస్తూ వినతి. నేను ఆ పత్రం చదివి వెనుతిరుగుతుండగా అన్నయ్య కూడా వచ్చి విషయమేమిటని అడగడం, నేను చెప్పడం జరిగింది. వెంటనే అన్నయ్య మూడువేల రూపాయలు తెచ్చి ఆ కుర్రవాడికి ఇమ్మని నాకు ఇచ్చాడు. ఇది ఆ కుర్రాడి సమక్షంలోనే జరిగింది కాబట్టి వెంటనే అతడికిచ్చి పంపేసి, అన్నయ్యతో చిన్న నిరసన స్వరంతో అన్నాను "అన్నయ్యా! ఇలాంటి సందర్భాలలో ఎవరైనా గరిష్టంగా వందో నూటయాభయ్యో ఇస్తారు. నువ్వు అంతమొత్తం ఇవ్వడం నాకు ఉచితంగా తోచలేదు" అని. ఎందుకంటే అప్పుడు నా నెల జీతం రెండువేలకంటే తక్కువే. అన్నయ్య సంపాదన కూడా ఒక పాటకి దాదాపుగా మూడువేల రూపాయలే. అప్పుడు అన్నయ్య నాకు చెప్పిన సమాధానం "ఆ కుర్రాడు చదువుకోడానికి సహాయం అడిగాడబ్బాయ్, బటాణీలు కొనుక్కోడానికి కాదు" అని.

రెండోది – సినిమా పేరు చెప్పను కానీ, 2002 అనుకుంటా. చాల పెద్ద ప్రాజెక్టు. ఆ సినిమాకి మేనేజర్ గా వ్యవహరిస్తున్న ఒకతను, అన్ని పాటలూ అన్నయ్యతో రాయించడానికి డీల్ కుదుర్చుకుందుకు వచ్చాడు. వెళ్ళబోతూ, అతని సోదరునికి దీర్ఘకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధి ఉందని, కిడ్నీ మార్పిడి అవసరమని అది చాల ఖర్చుతో కూడుకున్నదని అన్నయ్యని ఎంతోకొంత సహాయం చెయ్యమని కోరాడు. వెంటనే వేరే ఆలోచన లేకుండా అన్నయ్య ఆ సినిమా పారితోషికంలో సగం అతనికే ఇచ్చేశాడు. నాకు తెలిసి ఆ Manger కూడా షాక్ కి గురయ్యుంటాడు. హద్దులెరుగని అన్నయ్య కరుణ అలాంటిది!!

**అంకితభావం, ఏకాగ్రత**

ఒక వ్యక్తి తన రంగం లో అశేషమైన కీర్తిప్రతిష్ఠలు, అపారమైన గౌరవాభిమానాలు పొందేడంటే నిస్సందేహంగా అతడి ప్రతిభాపాటవాలు ఒక కారణమయితే అతడు చేసే పని పట్ల అతనికున్న అంకితభావం కూడా అంతే చెప్పుకోదగ్గ కారణం ఔతుంది. ఇది అన్నయ్య విషయంలో ముమ్మాటికీ నిజం. ఈ పుస్తకంలో ఒకచోట చిన్నన్నయ్య వివరిస్తాడు.. పాట రాసేటప్పుడు వేరే ధ్యాస అనేదే లేకుండా నిమగ్నమైపోవడం గురించి. చేసే పని పట్ల అంతటి ఏకాగ్రత నేనైతే వేరెవ్వరి లోనూ చూడలేదు. చాలా ఏళ్ల క్రితం– 1987 లో అనుకుంటా ఎదో సినీ సభ లో ప్రముఖ నటుడు,దర్శకుడు శ్రీ విజయచందర్ అన్నయ్యని కలిశారు. అప్పటికి అన్నయ్య సినీ రంగప్రవేశం జరిగి రెండేళ్ళు కూడా కాలేదు. అన్నయ్య పేరు మాత్రం ఆ సరికే పరిశ్రమ లో మారుమ్రోగిపోతోంది. విజయచందర్ గారు సిరివెన్నెల చిత్రగీతాల్లోని సాహిత్యం ఎంతో ఉన్నతంగా ఉన్నదని అన్నయ్యని మెచ్చుకుంటూనే ఒకింత నిర్లిప్తంగా 'మీరెంతటి గొప్ప రచయితైనా మాకు ఉపయోగం లేదుగా' అన్నారట. అన్నయ్యకి ఒకింత పౌరుషం కలిగి 'ఎందుకలా?' అని అడిగాడు. నేనేదో ఏసుక్రీస్తు కి సంబంధించిన సినిమాలు తీస్తుంటా లెండి.. వాటికి రచన చెయ్యాలంటే మా మోదుకూరి జాన్సన్ గారే చెయ్యగలరు మరి' అన్నారట. అప్పుడు అన్నయ్య 'మీరు ఏ రచయిత చేత యేమి రాయించుకుంటారన్నది మీ స్వవిషయం.. అంతేగాని నేను ఏది రాయగలను, ఏది రాయలేను అని పరిమితులు నిర్దేశిస్తూ మాట్లాడ్డం మీకు తగదు..నా కలానికి అటువంటి పరిమితులేవీ లేనేలేవు' అన్నాట్ట. వెంటనే విజయచందర్ 'అయితే నా సినిమా కి ఒక పాట రాసి నన్ను మెప్పించండ'ని కవ్విస్తూ అడిగారు. తక్షణమే అన్నయ్య ఆయన చేస్తోన్న సినిమా(దయామయుడు) స్క్రిప్ట్ ని విని.. క్రీస్తు మత సంబంధిత వ్మాయ గ్రంధాలను తెప్పించమని అడగడం, ఆ మర్నాడే VC గారు వాటిని తెచ్చివ్వడం, ఆ రోజు నుండి దాదాపు మూడు వారాలపాటు ఏకబిగిన అన్నయ్య ఆ గ్రంధాలను అధ్యయనం చేసి తొలి పాట రాసివ్వడం జరిగింది. 'పశుల పాకలో పసిడి దీపమై పిడికిళ్ళు తెరిచింది నవశకం.. పులకించి పలికింది పుడమి స్వాగతం'.. ఇదీ ఆ పాట పల్లవి.. విన్న విజయచందర్ గారు కూడా అంతే పులకించిపోయి ఆ చిత్రం లోని ఎనిమిది పాటలను అన్నయ్య చేతనే రాయించడం, ఆ చిత్రం అద్భుత విజయం సాధించడం చరిత్ర! ఆ పాటల్లోని పదాల పోహళింపు, పడికట్టు గమనిస్తే రచయిత ఎవరో జన్మతః క్రిష్టియన్ మతస్తుడు అనిపించక మానదు! ఎవరైనా ఫలానా టైపు పాట ను రాయగలరా అని సవాలు విసిరారో ఇహ తగ్గే ప్రసక్తే లేదు. ఇది ఆయన ధీరోదాత్తత! ఇంకో తమాషా సందర్భం. 2007 కావొచ్చు మిక్కి జె మేయర్ సంగీత దర్శకుని గా హీరో కళ్యాణ్ రామ్ చిత్రం హరేరామ్ కి పాటలు రాసే సందర్భంలో మిక్కీ అన్నాట్ట ఒక పాట పూర్తిగా ర్యాప్ పద్ధతిలో ట్యూన్ చేసేను దానికి సన్నివేశానికి అనుగుణంగా అర్థవంతమైన లిరిక్స్ రాయడం దాదాపు గా అసాధ్యం అని. సహజంగానే అన్నయ్యకి పౌరుషం తన్నుకొచ్చేసింది. నువ్వు ఏ పద్ధతిలో బాణీ ఇచ్చినా, సిట్యుయేషన్

ఏదైనా కానివ్వు.. ఆ రెంటినీ సంధానం చేస్తూ లిరిక్స్ రాసే సత్తా నాకుంది.. నీకు సందేహం అక్కర్లేదు అన్నాడు. ఆ సంగీత దర్శకుడు ర్యాప్ అంటే అన్నయ్యకి బోధపడి ఉండదనుకున్నాడో ఏమో.. సరే సార్ నేను చేసిన ట్యూన్ మీకిస్తా.. మీరు నన్ను, డైరెక్టర్ నీ మెప్పించగలిగే లిరిక్స్ రాస్తే నేను 5 లక్షలు ఓడిపోతా అని పందెం కట్టాడు.. అన్నయ్యకి 5 లక్షలు కాదు కదా 50 కోట్లు కూడా ఆకర్షించే విషయమే కాదస్సలు. కానీ ఇక్కడ ఇజ్జత్ కీ సవాల్! ఏ సందర్భానికైనా, ఎటువంటి బాణీ ఇచ్చినా అనితర సాధ్యంగా సాహిత్యాన్ని అందించగలిగే ఆయన సామర్థ్యాన్ని డౌట్ చేస్తే ఆయన ఉరుకుంటాడా? అంతే దాదాపు రెండు రాత్రులు ఆయన నిద్రపోలేదు.. పాట రెడీ! అది విన్న దర్శక, సంగీత దర్శకులు సాహో అంటూ అన్నయ్య కి పాదాభివందనం చేసేరు.. పందెం సొమ్ము ని అన్నయ్య సున్నితంగా తిరస్కరిస్తే ఆ సంగీతదర్శకుడు అత్యంత భక్తి పూర్వకంగా సమర్పించుకున్నాడు కూడా.. ర్యాప్ గా పిలువబడే ఆధునిక పద్ధతిలో చేసిన బాణీ కి యుక్త వయసులో ప్రేమ మత్తులో తూగుతూ, మనకంటే ముందు ఇంతటి దివ్యానుభవాన్ని ఎవరూ పొంది ఉండరని భ్రమిస్తూ ఒక కుర్ర జంట రికామీ గా పాడుకునే సందర్భానికి రాసిన పాటలో కొంత భాగం ఇదిగో ఇలా..

‘ఇంకొంచెం ఫ్రీడమ్ ఇచ్చేసుకుందాం
పొందిగ్గా ఉండం పరుగెడుతూ ఉందాం
పక్షుల్లా పోదాం నక్షత్రాలౌదాం
నింగి అందాలందాం నిచ్చెనలు వేద్దాం
భూలోకం మొత్తం మనకేగా సొంతం
జగమంటే అర్థం మనజంటే అందాం
ఎవరూ లేరందాం ఉన్నా అటు చూడం
తొలి ఈవ్ అండ్ ఆడం మనమే అందాం’ ఇలా తమాషా గా సాగిపోతుంది..

**సరళత (Simplicity)**

అన్నీ ఉన్న ఆకు అణిగి మణిగి ఉంటుంది ఏమీ లేనిదే ఎగిరెగిరి పడుతుంది.. ఫలాలతో నిండి ఉన్న చెట్టు ఒదిగి ఉంటుంది.. ఇలాంటి వాక్యాలు చదివి, వినీ మెచ్చుకోని వారుండరు. కానీ వాటిలోని సారాన్ని జీవనాని కి అన్వయించుకునే వారు మాత్రం మచ్చుకి కొద్ది మందే ఉంటారు. అలాంటి అరుదైన వ్యక్తుల్లో అన్నయ్య మొదటి వరుస లో ఉంటాడు. ఆయన లోని ఈ లక్షణాన్ని కొద్ది పాటి గా అయినా నేను అలవర్చుకోగలిగాను అని సగర్వంగా చెప్పగలను. ఏదైనా Function, వేడుకల సమయంలో అందరం కలిసినప్పుడు అందరిలో ఒకరిలా కలిసిపోతాడేతప్ప తనకంటూ ప్రత్యేకమైన గౌరవమర్యాదలు కోరుకోడు. అవసరం అనుకుంటే నేలపై నిద్రించడానికి కూడా సిద్ధపడతాడు. వైజాగ్ వచ్చినప్పుడు నాకు అప్పట్లో ఉండే బజాజ్ స్కూటర్ పై కూడా ఎట్టి భేషజమూ లేకుండా వచ్చిన సందర్భాలున్నాయి. అలాగే ఆయనపై అభిమానంతో ఎవరైనా ఆహ్వానిస్తే వాళ్ళింటికి వెళ్ళడానికి ఆ పిలిచినవారి సామాజిక, ఆర్థిక స్థాయి, మేధోసంపత్తి లాంటివి పట్టించుకున్న పాపాన పోడు. ఇంకా చెప్పాలంటే So called ఉన్నత స్థాయి వారింటికి వెళ్ళడానికే తటపటాయిస్తాడేమోగానీ సామాన్యులను అసామాన్యంగా అక్కున చేర్చుకుంటాడు.

**చతురత (Repartee)**

పైన వివరించిన సరళ జీవనానికి కొనసాగింపుగా ఆయనలోని హాస్యప్రియత్వం, క్లిష్టమైన ప్రశ్నలకు కూడా తడుముకోకుండా చతురతతో జవాబివ్వడం కూడా జోడించాలి. ఓసారి నాతో కలిసి పని చేసే మా సహచర ఉద్యోగులు కొందరు అన్నయ్యని చూడాలని కోరగా తీసుకు వెళ్ళాను. వారంతా Chance దొరికిందే తడవుగా రకరకాల ప్రశ్నలు వేసినా ఓపిగ్గా నవ్వుతూ సమాధానాలు చెప్తున్నాడు.. వాళ్ళకి అన్నయ్య దర్శనమే మహాభాగ్యంగా అనిపిస్తోంది.. కలా నిజమా అన్న ట్రాన్స్ లో ఉన్నారు కొందరైతే. అన్నయ్య తానో పెద్ద సెలబ్రిటీ రైటర్ అనీ, కొంచెం గంభీరంగా వాళ్ళతో కొన్ని నిమిషాలు నాలుగు మాటలు మాట్లాడి ముగించేస్తే చాలు అన్న ధోరణి ఏమీ లేకుండా సాదాసీదాగా ఎంతో సమయం వారితో గడిపారు. ఆ సందర్భంలో ఒకామె అన్నయ్యని ఎంతో ఆశ్చర్యంగా ప్రశ్నించింది.. ‘సిరివెన్నెలగారూ, మీరు ఇంత ప్రఖ్యాత రచయిత అయి ఉండి ఇంత సింపుల్ గా ఎలా ఉన్నారండీ?’ అని. దానికి వెంటనే అన్నయ్య అంటాడు ‘ఏమోనమ్మా కాంప్లికేటెడ్ గా ఉండడం ఎలాగో తెలీక ఇలా ఉన్నాను అని.. నాకైతే నవ్వాగలేదు! అలాగే మనసిచ్చి చూడు అనే చిత్రం కోసం నేటి విద్యా విధానంలోని అనవసరపు పోకడలను ఎత్తి చూపుతూ ‘బోడి చదువులు వేస్టు, నీ బుర్రంతా భోంచేస్తూ’ అంటూ సాగే ఒక పాటని రాసాడు అన్నయ్య. ఒక Interview లో ఒక విలేఖరి అన్నయ్యని ప్రశ్నిస్తూ “సాక్షాత్తూ సరస్వతీ పుత్రుడిగా కీర్తింపబడే మీరు చదువులు వేస్టు అని రాయడం తగునా” అన్నాడు. అన్నయ్య తక్షణం ఆ విలేఖరిని “నువ్వు ఆ పాట ఎన్ని సార్లు విన్నావు నాయనా” అని తిరిగి అడగ్గా దానికి అతను “లెక్కలేనన్నిసార్లు విన్నాన”ని చెప్పాడు. ఒక చిన్న నవ్వు నవ్వి “సరిగ్గా వినాలి నాయనా.. నేను చదువులు వేస్టు అని కాదు, బోడి చదువులు వేస్టు అని రాసాను” అన్నాడు. ఆ జర్నలిస్టు ఎలా సిగ్గుపడిపోయి ఉంటాడో ఊహించగలరుగా!

## మానవీయ ద్రుక్పథం – సకారాత్మక దృష్టికోణం

నేను ఎన్నెన్నో రచనలను చదివానని ఎందరో రచయితల మనస్తత్వాలను విశ్లేషించానని చెప్పను గానీ తాము రచనలలో చెప్పే నీతులూ ఆదర్శాలూ కేవలం రాతలకే పరిమితం తప్పితే వారు ఆచరించడానికి కాదు అనిపించే కవులూ రచయితలూ అయితే చెప్పుకోదగ్గ సంఖ్యలోనే ఉంటారు. ఇందుకు పూర్తిగా భిన్నమైన వ్యక్తిత్వం అన్నయ్యది! ఆయన నిరంతరం తోటి మనుషులూ, వారి వేదనలూ, చుట్టూ ఉన్న సమాజం, దాని స్థితిగతులూ – ఇవే ఆలోచనలతో పరితపిస్తారు. ఆయన పాటల్లో కూడా సాటిమనిషి వేదన పట్ల ఆయనకున్న అక్కర, మనుషులు చిన్న, చిన్న ఇబ్బందులకు కూడా నిరాశకు లోనవడం పట్ల ఆవేదన, వాళ్ళలోని ఈ తరహా నైరాశ్యాన్ని పారద్రోలి జీవితం పట్ల ఆశావాహ దృక్పథం అలవరుచుకొనేలా చెయ్యాలని.. ఇదే తపన గోచరిస్తుంది.

కలిసిరాని కాలమెంత కాటేస్తున్నా, చలి చిదిమేస్తున్నా..
కూలిపోదు వేరు ఉన్న తరువేదైనా.. తనువే మోడైనా..
మాను జన్మ కన్నా మనిషి ఎంత మిన్న..
ఊపిరిని పోసే ఆడదానివమ్మా..

బేలవై నువ్వు కూలితే.. నేలపై ప్రాణముండదమ్మా..
అంటూ విరక్తితో జీవితాన్ని చాలించాలనుకున్న ఒక నిస్సహాయ స్థితిలోని స్త్రీని ఓదార్చి గుండెల్లో స్థైర్యాన్ని నింపినా..

దేహముంది ప్రాణముంది నెత్తురుంది సత్తువుంది ఇంతకన్న సైన్యముందునా..

ంటూ జీవన పోరాటానికి ఆశావాహ ద్రుక్పథం ఒక్కటి చాలు అని ప్రబోధించినా..

నువ్వెవరైనా నేనెవరైనా నీ ,నా గుండెల సడి ఒకటే
ఊరేదైనా పేరేదైనా మన ఊపిరి గీతం ఒకటే
మనసు తడిస్తే నీ ,నా చెంపలు నిమిరే వెచ్చని కన్నీరొకటే..
నిన్నూ నన్నూ కన్నప్పుడు మన తల్లుల నొప్పుల తీరొకటే..

అంటూ కులం, మతం, వర్గం, వర్ణం అని తమని తాము విభజించుకుంటూ విభేదించుకుంటున్న మానవాళికి మనమంతా ఒక్కటే అంటూ హితబోధ చేసినా..

కొంతకాలం నేలకొచ్చాం.. అతిథులై ఉండి వెళ్ళగా..
కోటలైనా కొండలైనా ఏవీ స్థిరాస్తి కాదుగా..
కాస్త స్నేహం, కాస్త సహనం పంచుకోవచ్చు హాయిగా..
అంతకన్నా సొంతమంటూ ప్రపంచ పటాన లేవుగా..

అంటూ స్వార్థంతో, సంకుచిత భావాలతో కుచించుకుపోతున్న జనాలకు జీవితపు తాత్కాలికతను గుర్తుచేస్తూ కనువిప్పు కలిగించినా..

కదలరు ఎవ్వరూ వేకువ వచ్చినా అనుకుని కోడి కూత నిదురపోదుగా
జగతికి మేలుకొలుపు మానుకోదుగా
మొదటి చినుకు సూటిగా దూకిరానిదే
మబ్బు కొంగు చాటుగా ఒదిగి దాగితే
వాన ధార రాదుగా నేల దారికి
ప్రాణమంటూ లేదుగా బ్రతకడానికి..
అంటూ మనిషిలో సామాజిక స్ఫూర్తిని కలిగిస్తూ చరుపు చరిచినా

అది..
ఆయన ఆలోచనా ధార..
ఆయన మనసు ఆవిష్కరణ..
ఆయన పొందే ఆవేదన..

మనుషులుగా ఉండండీ.. అని మనుషులకు ఆయన చేసే నివేదన..
సినిమాతో, సన్నివేశంతో, నాయకానాయికల స్థాయీ ఇమేజ్‌లతో, చిన్నా పెద్దా మధ్యమ బడ్జెట్ వర్గీకరణలతో నిమిత్తం లేకుండా మానవాళి మనుగడకు మార్గదర్శకంగా అలుపెరగకుండా ఆయన కలం నుంచి జాలువారే పాటల పరంపర..
త్రికరణశుద్ధిగా ఆయన ఆచరించే విలువల విశదీకరణ..
ఏమైనా అనుకోండి.. నేను ముందే విన్నవించినట్టు..
ఆయనే ఆయన పాట!!



# చదువుల తల్లితో షేక్స్పియర్ చెల్లి

మధురాంతకం నరేంద్ర

జూడిత్ షేక్స్ పియర్: నమస్కారం అమ్మా! చాలారోజులనుంచీ మిమ్మల్నిచూస్తున్నానిక్కడ. యెప్పుడూ యేదో ఆలోచనల్లోఉంటుంటారు మీరు. అందుకే పలకరించడానికి సందేహిస్తూ వుండిపోయానిన్నాళ్ళూ. చివరికీ రోజు ధైర్యం చేసేసాను. మీకు యిబ్బంది కలిగించుంటే మన్నించండి.

సరస్వతీ దేవి: అశీర్వాదాలమ్మాయీ! పిలిస్తేగానీ పలక్కపోవడమూ, పలకరిస్తూనే పలకడమూ నాకలవాటే. యెవరమ్మాయీ నువ్వు? నీ పేరేమిటి?

జూడిత్ : నాపేరు జూడిత్ షేక్స్ పియర్. విలియం షేక్స్ పియర్ పేరు వినేఉంటారు మీరుకూడా ! ప్రపంచంలోనే పేరుమోసిన గొప్ప నాటకరచయిత గదా ఆయన. ఆయనకు స్వయంగా చెల్లెలిగా నన్ను పుట్టించిందొక మహాతల్లి.

సరస్వతి: యెవరా మహాతల్లి?

జూడిత్ : వుండేదిలేమ్మా, వర్జీనియా వూల్ఫ్ అని వొకావిడ లండన్లో. తానేమో యిరవయ్యో శతాబ్దంలో ఉండేదా? నన్నుమాత్రం పదారో శతాబ్దానికి తీసుకెళ్ళి 1570 లోపుట్టించింది. చూడ్డానికి నా వయసువాళ్ళుగానే కనబడుతున్నారు మీరు గూడా. కానీ చెయ్యెత్తి నమస్కారం చెయ్యాలనిపిస్తోందెందుకో.

సరస్వతి: అలా కనబడతానుగానీ నాది నీలా లెక్కబెట్టడానికి వీళ్ళేని కాలంలే! అయితే 1480 లో వొక మహానుభావుడు నన్ను పిలిచి తనముందు కూచోబెట్టుకున్నాడని తెలిస్తే అది చాలునీకిప్పటికి. అతని పేరు బమ్మెర పోతన.

జూడిత్:యింతకూ మీవూరూ, పేరూ చెప్పారు కారు నాకు?

సరస్వతి: నన్ను సరస్వతీ దేవి అంటార్లే అమ్మాయీ! బ్రహ్మ గారని నా భర్త. ఆయన గారు చేసిన నిర్వాకమే యిదంతా.

జూడిత్: మధ్యలో ఆయనెవరమ్మా? ఆయనేం చేశాడు?

సరస్వతి: నన్ను పుట్టించిందీ అయనే! నన్ను చూస్తూనే ప్రేమలోపడి పెళ్ళిగూడా చేసుకున్నాడు. అంతవరకూ బాగానేవుంది. నాకో పని అప్పగించి మళ్ళీ మనుషుల్ని పుట్టించేపనిలోనే తలమునకలైపోతున్నాడు. నాకూ యిలా మోయలేనంత పనిపెట్టేశాడు.

జూడిత్: యేమిటి? యిలా అలోచిస్తుండడమేనా ఆపని?

సరస్వతి: ఆలోచించడం మాత్రమే గాదు, అలోచించేవాళ్ళకు చెయ్యందించడం గూడా. పిలిచాడుగదా అని వెళ్ళానా, ఆ పోతన నన్నుతన ముందుకూచోబెట్టుకుని నాతోనే మాట్లాడ్డం మొదలెట్టేశాడు. దాంతో నేనూ నీలా యిక్కడికి రాక తప్పలేదు.

జూడిత్:ముందే కూర్చోబెట్టుకున్నాడా? అంత యిబ్బందేమొచ్చింది మీకు?

సరస్వతి:మామూలు యిబ్బందిగాదు. పెద్దప్రమాదమే ముంచుకొచ్చింది. పిలిచిన ప్రతివ్యక్తి దగ్గరికీ వెళ్ళి ఒక చెయ్యేసిందే నా తప్పయిపోయింది. అట్లా ఆదమరిచి నేనా పుస్తకాల్లో మునిగిపోవటం నారెండో తప్పు. ఆ అవకాశంకోసం మాటేసుకునేవుంటారు చాలామంది. ఆ పుస్తకంతోబాటే నన్నూ తీసుకెళ్ళి బాగాడబ్బుండే మహరాజులకమ్మేస్తారు. వాళ్ళు నన్ను కొనుక్కుని వాళ్ళ వేజాలపైన అలంకరిచే వస్తువుగా పెట్టేసుకుంటారంతే! నా ప్రాణం వుసూరుమంటుందప్పుడు. పోతన గూడా ఆపనే చేస్తాడేమోనని హడలిపోయాను.

జూడిత్: ఆయనగూడా పుస్తకమేదయినా రాశాడా?

సరస్వతి: మామూలు పుస్తకంగాదు. చాలా గొప్ప పుస్తకంలే అది. దానిపేరు భాగవతం. దాన్ని మొదులుబెట్టినప్పుడే పిలిచాడు నన్ను.

మొదటినుంచీ అంతా భలేనచ్చేసింది నాకు. దాంతో దాంట్లోనే తెప్పేసుకున్నాను. తీరా రాయడం సగం దాటినప్పటినుంచీ ప్రారంభమయ్యింది గొడవ. మడులిస్తాము, మాన్యాలిస్తాము, బంగారమిస్తాము, వజ్రవైడూర్యాలిస్తామూ, అని పెద్ద పెద్ద రాజులూ, చక్రవర్తులూ వచ్చి తనకంటే తనకిచ్చెయ్యమని పట్టుబట్టుకుని కూర్చునేశారు.

జూడిత్: సరిసర్లే. యిట్లాంటి సంగతులు నాకూ కొంచెం తెలుసు. పుస్తకాల్ని చౌకగా కొట్టేసేయడం నేనూ చూశాను. పోతనా అమ్మేసుంటాడు.

సరస్వతి: ఆదే అప్పటి నాభయం కూడా! పైగా యీ పోతనేమో బాగా బీదవాడు. వ్యవసాయం చేసుకుంటూ, ఆ వచ్చే కాస్త ఆదాయంతో సర్దుకుపోతున్నవాడు. యెవరైనా అట్లాంటి పరిస్థితిలోవున్నప్పుడు అంతసులభంగావచ్చే సంపద నొదులుకుంటారా అని నా భయం.

జూడిత్: నిజమేగదా! మా అన్నంతటోడే కొన్ని పుస్తకాల్ని డబ్బున్నోళ్ళ కిచ్చేశాడు.

సరస్వతి: పోతనకూడా అంతకుముందు ఆపని చేసినవాడే! అయితే భాగవతం మొదులుబెట్టినప్పటినుంచీ తాను మారిపోయానన్నాడు.నా పాదాలదగ్గర పద్మాసనమేసుకుని కూర్చుని, యముడిదగ్గర సమ్మెటదెబ్బలు తినడం తనకిష్టంలేదనీ, శ్రీహరికే యిస్తాననీ మాటిచ్చాడు. శ్రీహరి మా మామగారేకదా, దాంతో నాకు ప్రమాదం తప్పిపోయింది.

జూడిత్: యెవరమ్మా అంత మంచివాడు ఆ పోతన? యేవూరివాడు?

సరస్వతి:యే ప్రశ్న అడుగుతావని కంగారుపడుతున్నానో అదే అడిగావు. నాదేమో తిరిగేకాలు. పిలిచేవాళ్ళదగ్గరికంతా పోకతప్పదు. పోతన భాగవతాన్నేమో యిప్పుడు అందరూ తలకెత్తుకునేశారు. కానీ అతడి వూరు వరంగల్లు దగ్గరి బమ్మెర అని కొందరూ, కడప దగ్గరి ఒంటిమిట్ట అని యింకొందరూ, వాదులాడుకుంటున్నారు.

జూడిత్: భలేదానివమ్మా నువ్వు. నీమాటల్నిబట్టి ఆ పోతనకంటే సుమారుగా నూటయిరవై సంవత్సరాలు చిన్నదాన్ని నేను. నేనైతే అంత ప్రాచుర్యముండేదాన్ని కాదనుకో! మా అన్న విలియం పేరు లోకమంతా మోగిపోతావుందిగదా? యిప్పటికి గూడా అయనగురించి అన్నీ సందేహాలే వాళ్ళకు.

సరస్వతి: యేవూరివాడనా?

జూడిత్:తమాషా యేమిటంటే మా వూరు స్ట్రాట్ ఫర్డ్ అపాన్ యేవన్ ను పుణ్యక్షేత్రం చేసేశారు. మా అన్న విలియం పేరుండే బాప్టిజం రికార్డులూ,ఆయన సంతకాలుండే కాగితాలూ, చివరికి ఆయన పోతాపోతా పెళ్ళానికి రాసిచ్చిపోయిన పట్టుపరుపూ, అన్నీ ఆ ఊర్లో భద్రంచేసి చూపిస్తున్నారు గదా? అవంతా పట్టించుకోకుండా కొందరయితే యిప్పటికీ అసలు విలియం షేక్స్ పియరనే మనిషేలేడు పొమ్మంటున్నారు.

సరస్వతి:అయితే ఆపుస్తకాలన్నీ యింకెవరు రాశారంటున్నారు?

జూడిత్: ఆక్స్ ఫర్డ్ యెర్ల్ , బాకన్, మార్లో, వీళ్ళల్లో యెవరో వొకరు రాసి, వాటికి విలియం పేరు అతికించి వుంటారని వీళ్ళు గోలచేస్తున్నారు.

సరస్వతి:పోతన పుట్టినదేశంలోయిలా రికార్డులురాసే అలవాటు లేకపోవడంవల్లే అలా అయోమయంజరుగుతోందని అనుకున్నానింతవరకూ. రికార్డులున్నా మీ అన్నకూ అదేగతి పట్టిందే పాపం.

జూడిత్: పేరూ ప్రఖ్యాతీవుండే మా అన్న పరిస్థితే అట్లావుందా? అట్లాంటివాడికి చెల్లెలిగా పుట్టించింది నన్ను, నేనెన్నో యిబ్బందులు పడక తప్పదని తెలిసీ, తెలిసీ.

సరస్వతి: అంత అవసరమేమొచ్చిందట వర్జీనియా వూల్ఫ్ కు?

జూడిత్: యెవడో ఒక పెద్దమనిషి పిల్లులు స్వర్గానికిపోలేవు, ఆడోళు ళ్ళ విలియం షేక్స్ పియర్లా రాయలేరు అనేశాడు. విలియం కాలంలో పుట్టిన ఆడపిల్లకు మగోళ్ళకున్నన్ని అవకాశాలు లేవనీ, వాళ్ళు ప్రశాంతంగా రాసుకోడానికి ప్రత్యేకంగా ఒక గదికూడా లేదనీ వూల్ఫ్ వాదించింది. అంతటితోవూరుకోవచ్చుగదా? తన మాటల్ని నిరూపించడంకోసం విలియంకు చెల్లెలిగా నన్ను పుట్టించి ఆ యెలిజబెత్ కాలానికి నన్ను తరిమింది.

సరస్వతి: విలియం ను కన్నవాళ్ళే నిన్నూ కనివుంటారు. నిన్నూ అంతప్రేమగానే పెంచివుంటారు. యిక సమస్యేముంది?

జూడిత్: ఆదేంలేదు. మా అన్ననేమో బడికి పంపించినారు. నన్ను యింట్లోవుండి వంటింట్లో గిన్నెలుగడగడం నేర్చుకోమన్నారు. మా అన్న బడిపుస్తకాల్ని చూసి దొంగతనంగా అక్షరాలు నేర్చుకున్నా. యెవరికీ తెలియకుండా అటకపైకెక్కి పుస్తకాలు చదువుకున్నా. యీలోగా మా అన్న వయస్సులో వాడికంటే బాగా పెద్దదైన అమ్మాయితో తిరిగాడు. ఆమెకో బిడ్డగూడా పుట్టేసింది. అంతటితో ఆగకుండా జింకపిల్ల దొంగతనంలో తగులుకున్నాడు. యెవరికీ చెప్పకుండా లండనుకు పారిపోయాడు.

సరస్వతి:అయ్యో! మీ అన్నా అవస్థలుపడ్డాడన్నమాట!

జూడిత్: మొదట్లో బాగానే యిబ్బందులు పడ్డాడు.డ్రామా తియేటర్లో గుర్రాలు పట్టుకొని కావలికాసే పనికి కుదిరాడు. తర్వాత నాటకాల్లో

చిన్న చిన్న వేషాలేశాడు. ఆపైన తానే నాటకాలు రాశాడు. కాలం కలిసొచ్చింది. చివరకు అదే తియేటర్లో భాగం కొనుక్కోని యజమానే అయిపోయాడు. చూశారా, మా అన్నదొక విజయగాథ.

సరస్వతి: దొంగతనంగానైనా నువ్వు చదువుకున్నవు గదా అమ్మాయి! నువ్వు సుఖపడేవుంటావు.

జూడిత్: ఆ చదువుపైనుండే యిష్టమే నాకు శాపమై కూర్చుంటుదని నాకేం తెలుసు? నేనూ చదువుకుంటానంటే మానాన్న కోపంతో మండిపడ్డాడు. బుద్ధిగా యింటిపనీ వంటపనీ నేర్చుకోమన్నాడు. యింతలో వొక గొర్రెలజుట్టు అమ్మేవాడి సంబంధం వచ్చింది. ఆయన సంబరం పట్టలేకపోయాడు. నేను పెళ్ళి చేసుకోనని పట్టుబట్టేశాను. నన్ను చెడామడా చర్మం చిట్లిపోయేలా వాయించేశాడు. గదిలోవేసి తాళమేసేశాడు. అయినా నేనొప్పుకోలేదు. అప్పుడు నా చేతులుపట్టుకోని వూర్లో ఆయన మర్యాద కాపాడమని బోరున యేడ్చేశాడు. అయినా నేను నా పట్టుదల విడిచిపెట్టలేదు. వొకరోజు రాత్రి అందరూ నిద్రపోతున్నప్పుడు యిల్లు వొదిలిపెట్టి లండనుకు పారిపోయాను.

సరస్వతి:శభాష్! మీ అన్న దారినే పట్టుకున్నావ్. అంత తెలివితేటలూ సంపాదించుకున్నావ్. లండనులో వొక వెలుగు వెలిగే వుంటావ్.

జూడిత్: నా మొగం! మా అన్న మగోడు గాబట్టి అక్కడ గుర్రాల్ని కాపలాగాసే ఉద్యోగం దొరికింది. నేనూ వొక తియేటరుచుట్టూ తిరిగాను ఉద్యోగమేదయినా వెతుక్కుంటూ. ఆడాళ్ళకక్కడే వుద్యోగమూలేదు పొమ్మన్నారు. నేనూ బాగా ఆడతాను, పాడతానంటే నవ్వేశారు. మగాళ్ళలా రాత్రుల్లో బలాదూర్లు తిరగలేకపోయాను. యెక్కడ పడితే అక్కడ హొటలులతిండి తినలేకపోయాను. సరిగ్గా అప్పుడే నన్నో తియేటరు మానేజరు ఆదుకుంటానని ముందుకొచ్చాడు.

సరస్వతి: సరైనవాడే దొరికాడు. అతడి పేరేమి?

జూడిత్: పేరేదైతేనేంలే! అతనూ మగాడే! నన్ను భలేగా బుట్టలో పడేశాడు. అతగాడి మాటలమైకంలో పడి నెలతప్పేశాననిగూడా తెలుసుకోలేదు నేను. అంతే! అతను మాయమైపోయాడు. తర్వాతెంత వెతికినా కనబడలేదు.

సరస్వతి: అయ్యయ్యో! తర్వాతేమయ్యిందీ?

జూడిత్: ఆ ఆలగోడూ, బాలగోడూ అంతా వివరంగా చెప్పి నిన్ను బాధపెట్టడమెందుకులే అమ్మా! సంవత్సరంలోనే పడాల్సిన కష్టాలన్నీ పడి, నేనూ, నా బిడ్డా అక్కడే మన్నయిపోయాం. ఆ తావెక్కడుందో గూడా యెవరూ పట్టించుకోలేదు. సరిగ్గా అక్కడే యిప్పుడొక బస్టాపుంది.

సరస్వతి: నీ గోడువింటూంటే నాకూ కన్నీళ్ళాగడం లేదు అమ్మాయ్! 'కాటుకకంటినీరు%ౌా% యేల యేడ్చెదో' అని నా కన్నీళ్ళు తుడవడానికిప్పుడు పోతనగూడా లేడు.

జూడిత్: నేను యేడ్చిందిగాకుండా, నిన్నూ యేడ్పించానా తల్లీ!పాపాత్మురాల్ని. క్షమించు. పోతన నీ కళ్ళు తుడిచాడని గుర్తు చేసుకుంటున్నావ్.నీఅంతటిదానివి నువ్వు, నిన్ను యేడ్పించిన దుర్మార్గులెవరు?

సరస్వతి:తప్పు నాదేలే! చేసుకున్నవాళ్ళకు చేసుకున్నంత అంటారుగదా! చెప్పానుగదా, పిలుస్తున్నారని యేమారిపోయి అందరి రాతల్లోకీ వొక చెయ్యేయడమే అలవాటైపోయింది. పోతనగూడా పురాలూ, వాహనాలూ, సొమ్ములకోసం నన్ను తీసుకెళ్ళి కిరాట కీచకులకమ్మేస్తాడేమోనని బయపడి యేడ్చేశాను. అప్పుడు పోతనేవచ్చి నాకళ్ళు తుడిచి ఆ అఘాయిత్యం చేయనని ప్రమాణం చేశాడు. ఆ పడుపుకూడు తినడంకంటే పొలం దున్నుకోని రైతుగానే బతకతానన్నాడు.

జూడిత్: సరిగ్గా మా వర్జీనియా వూల్ఫ్ లాగే యెంత మంచి మనిషమ్మా ఆ పోతన! యెంతయినా నన్ను పుట్టించిన మనిషిగదా, ఆమె ఋణం తీర్చుకునేటంతవరకూ యిక్కడే వుండాలని యిలా వుండిపోయాన్నేను.

సరస్వతి: ఋణానికీ యిక్కడుండిపోడానికీ సంబంధమేంటమ్మాయ్?

జూడిత్:మగాళ్ళకుండేలా ఆడాళ్ళకూ ప్రత్యేకంగా వొక గది వుంటే ,వాళ్ళూ మా అన్న విలియం షేక్స్ పియర్ అంత గొప్ప రచయితలవుతారని నిరూపించడం కోసం గదా నన్ను పుట్టించిందావిడ. తర్వాత యిన్నేళ్ళు గడచాయి. యిన్ని మంచి మార్పులూ వచ్చాయి. కొందరాడవాళ్ళు తమకంటూ తమ గది యేర్పాటు చేసుకోగలిగారు. అయినా విలియమంత గొప్ప రచయిత మా ఆడాళ్ళలో యింకా పుట్టనే లేదు. చూడబోతే ఆ దేవుడనే వాడుగూడా మగాడే అయివుంటాడు. అందుకే యింకా మాకు అడ్డంకులే తగులుతున్నాయి.

సరస్వతి:దేవుళ్ళలోగూడా మగాళ్ళకున్నన్ని సౌకర్యాలు ఆడాళ్ళకు లేవు.

జూడిత్: అయినా అంత త్వరగా చేతులెత్తేసే దాన్ని గాదునేను. యిప్పుడుగాకపోయినా రేపయినా నా కోరిక తీరుతుందనే నమ్మకముంది నాకు.

సరస్వతి: నీ కోరిక తీరడమంటే లోకానికి శుభం జరగడమేనని తెలుసు నాకు. అందుకే నీ కోరిక తీరాలనీ, తీరుతుందనీ నిన్ను మనస్ఫూర్తి గా ఆశీర్వదిస్తున్నానమ్మాయ్.

జూడిత్: చాలా తాంక్సమ్మా! నా కోరికతీరితే నేనిక్కడినుంచీ

వెళ్ళిపోతాను. చూడబోతే నువ్వుమాత్రం యిక్కడే శాశ్వతంగా ఉండిపోవాలనుకుంటున్నావల్లేవుంది.

సరస్వతి: పోతనో పాతకాలం మనిషమ్మాయ్! దేవుళ్ళనీ, మహిమలనీ రాసి, ఆ భక్తిమార్గంలోనే మనుషులకు ముక్తిదొరుకుతుందని నమ్మాడు. అయినా మామూలు మనుషుల్ని మరచిపోలేదు. యిప్పుడందరరూ సాదాసీదా మనుషుల్ని గురించే రాస్తున్నామనుకుంటున్నారు. కొందరింకా నాసహాయం కోసం పిలుస్తున్నారు. అయితే నాకేది నిజంగా యిష్టమో వాళ్ళకింకా తెలియలేదు. వాళ్ళకు చెయ్యందించినందుకు వాళ్ళు మారేదాకా యిక్కడ వేచిఉండకతప్పదు నాకు.

జూడిత్: నీ మనసేందో తెలిసిందిలేమ్మా!నీలా సాధారణమైన మనుషులగురించి పట్టించుకునేవాళ్ళకు మంచే జరుగుతుంది.కావాలంటే మా వర్జీనియ వూల్ఫ్ ను చూడు. మామూలు మనుషులకోసమే ఆలోచించీ ఆలోచించీ బుర్ర పాడు చేసుకుంది. మంచిమనుషుల్ని కాల్చుకుతినే లోకంపైన విసిగిపోయి దాన్నొతన్నుతన్ని వెళ్ళిపోయింది. యిప్పుడక్కడ తప్పకుండా సుఖంగానే ఉండివుంటుంది.నువ్వూ తప్పకుండా అక్కడికి చేరే రోజు వచ్చే తీరుతుంది.

సరస్వతి: నీకో రహస్యం చెప్పాలనిపిస్తోందమ్మాయ్! వర్జీనియా వూల్ఫ్ నాకు బాగా తెలుసు. ఆమె పుస్తకాల్లో నా చేయీ ఉంది. ఆమె నక్కడికి పంపిందీ నేనే! యెలాగైనా యిక్కడినుంచీ నాకంటే ముందుగా వెళ్ళేదానివి నువ్వే. నేనూ వస్తాన్లే నా పనులన్నీ చక్కబెట్టుకున్నాక. నేనొచ్చేదాకా యెదురుచూస్తూవుండు. మరచిపోకు, సరేనా! మంగళం...శుభమంగళం...





# "శశాంక యశశ్చంద్రిక"

ఓలేటి పార్వతీశం

పక్షం రోజులకే పౌర్ణమిని చేరుకుని సకల కళలు కురిపించడం ఒక అదృష్టం. మళ్ళీ పక్షం రోజులకే చిరునామా తెలియకుండా అంతర్ధానమైపోవడం. ఒక దురదృష్టం. అలాంటి ఒక అదృష్టం, మరొక దూరదృష్టం ఈ రెండూ కాలగతిలో ప్రక్కప్రక్కనే పీఠం వేసుకున్న నేపథ్యం చంద్రవంకది. సాహితీ లోకంలో అటువంటి పోలిక శశాంకది. దాదాపు నాలుగు దశాబ్దాలకుపూర్వమే తెరమరుగైన ఒకానొక సుప్రసిద్ధ కవి శశాంక.

"తరుణ శశాంకమై వచన తాత్విక గేయ కవిత్వ సాహితీ

వర గగనాంగణాంచల వివర్ధిత శీతల కౌముదీకమై

సరసిత కావ్యలోకహిత సత్కవి కైరవ చక్రవాళమై

కురుచన యయ్యు జీవితము కోమలమున్, జగదేక వంద్యమున్"

"వెన్నెలలో జాలువారెడు పన్నెలమ్మ

ఎన్ని నాకున్నదన్నది ఏమి ప్రశ్న

చెలిమి చలువల నూదు నెచ్చెలువ కలువ

కన్నులర విచ్చు జాము ఒక్కటియె చాలు

ఓ శశాంకమ! ఎన్ని నాళ్ళున్న నేమి

క్షణము క్షణమొక సాహితీ ప్రణయనేమి'

అని, సుపరిచిత అవధాని డా? మాడుగుల నాగఫణిశర్మ, నీరాజనాలర్పించిన కవిశేఖరుడు శశాంక. 1929 సం? డిసెంబర్ 8వ తేదీన ఎ కాపురంలో కవిరాజహంసలు, కవికులాలంకారులు వెంకట పార్వతీశ్వర కవులలో ఒకరైనవోలేటి పార్వతీశంగారికి, రెండవ కొడుకుగా జన్మించారు. చిన్నతనంలో చదువుపైన పెద్దగా దృష్టి పెట్టినట్లు కనబడదు. అసలుపేరు వోలేటి సుబ్బారావు, ఇంటా, బయట అంతా తమ్ముడూ అనిపిలిచేవారు. చదువుపైన అంత శ్రద్ధలేకపోయినా, కవిత్వం పట్ల ఆసక్తి కనబరిచేవారు.

జనులకివ్వదేనాడూ వర్షము

తొలకరించదీ భువిని జీవితం

వ్రీలిపోవు కర్షకుల హర్షము

ఎంత కుదిపినా దున్నదీహలం

ఎంత చేసినా పండదీపొలం

పచ్చబడదు భూమాత వదనము

రెచ్చిపోవు క్షుద్ వ్యథాకథనము"

సమతూకమైన పదచిత్రాలను ప్రయోగిస్తూ ఒక సంపూర్ణ దృశ్యాన్ని కన్నుల ముందు ప్రతిబింబించడం, శశాంక కవితలోని లక్షణంగా మనకి అర్థమౌతుంది.

పొట్టి శ్రీరాములు ఆత్మత్యాగంతో, ఆంధ్రరాష్ట్రం అవతరించడం, ఒక చారిత్రక సంఘటన, అలా ఒక మహనీయుని త్యాగనిరతితో అందివచ్చిన తెలుగుగడ్డను కాపాడుకోవడం, దానిని అభివృద్ధి పథంలోకి నడిపించడం మన కర్తవ్యమని హితవచనం పలుకుతాడు.

"తెలుగు రక్తము తల్లినొసలు కుంకమ్ముగా

తెలుగు త్యాగము తల్లి మెడలోని నగలుగా

తెలుగు బిడ్డల నవ్వు సిగలోని పువ్వుగా

తెలుగులో విజిగీష జిల్లుదకుకొత్తగా

లేవోయి, లేయింక, తెలుగుబిడ్డా

నిలుపుకో మెలకువగా నీ తెలుగుగడ్డా.

తొలిదశలోనే ఈ ఆసక్తిని గమనించిన సోమసుందర్, శశాంకను కవి.. కవీ! అని సంబోధించడంతో, ఆసక్తి ధృఢ రూపాన్ని ఏర్పరచుకుంది. కవితా లోకంలోకి శశాంకను ఆహ్వానించినట్లైంది. సోమసుందర్ నాయకత్వంలో కాస్తంత కవిత్వప్రేమ కలిగిన వాళ్ళంతా జట్టు కట్టి తిరుగుతూండేవారు. అలాంటి జట్టు సభ్యులు పిఠాపురం రైల్వేలైనుకు అవతల, దక్షిణపు కేబిన్ ప్రక్కన ఇసుక తిన్నెల మీద కూర్చుని, కవితాగానాలు చెయ్యడం, కొత్త రచనలు చదివి చర్చించుకోవడం, పరిపాటిగా మారింది. అటువంటి సన్నివేశంలో యువకవులతో చేరి, చలం రచన “శశాంక' పెద్దగా చదువుతుండగా, సుబ్బారావు పేరుని శశాంకగా ఎందుకు మార్చకూడదు? అన్న ఆలోచన సోమసుందర్కు కలిగింది. ఆ ఆలోచనలో నుంచి పుట్టినవాడే ‘ఈ కవి శశాంక.

1944వ సం. నుంచీ, శశాంకకు కవితావ్యాసంగం ఉండేదట. నిజానికి కవి కన్నా ముందు శశాంక ఒక కమ్యూనిస్టు. అతని ఆలోచనల్లోను, ఆచరణలోను, కవిత్వంలోనూ కమ్యునిజమే ప్రవహించేది. ఇజమ్ నుంచి నిజమనే ప్రిజన్లోకి ప్రస్థానించడం, శశాంక రచనా జీవితంలోని అతి పెద్ద మలుపు. అప్పుడే అది సప్తవర్ణ సంపుటిలాగా, సప్త ప్రక్రియా సమిశ్రితమైంది. వచనం, గేయం, పద్యం, వ్యాసం, కథలు, సంగీత రూపకాలు, బాలసాహిత్యం ఈ ప్రక్రియలన్నింటా శశాంక లేఖిని తనదైన సంతకాన్ని నమోదు చేసింది. చిన్నదైన జీవితంలో అముద్రిత రచనలు చాలా చేసినా, ముద్రితమైనవి. మాత్రం మూడే గ్రంధాలు. మొదటిది “నయాజమానా” సోమసుందర్కు అంకితమీయబడిన గేయసంపుటి ఇది. “రాగవల్లరి” రెండవ గ్రంధం, ఇందునా గేయకవితా సౌగంధ్యం ప్రచలితం. ప్రముఖ నాట్యాచార్యులు, ఆంధ్ర నాట్యరూపశిల్పి డా? నటరాజ రామకృష్ణగారికి అంకితపురస్సరంగా ఈ గ్రంధాన్ని తీర్చిదిద్దారు. ఇక మూడవది, ఆయన ప్రచురించిన చిట్టచివరి గ్రంధం, ‘స్వరలహరి’ గేయసంపుటి. డా? సి.నారాయణరెడ్డి గారికి అంకితమివ్వడం జరిగింది. రెండవ గ్రంధం ‘రాగవల్లర్’ ప్రస్తుతం పూర్తిగా అలభ్యం.

‘నయాజమానా’ విషయానికొస్తే, ఈ గేయసంపుటి వెనుక అట్టపైన శశాంక ఛాయాచిత్రం క్రింద, కవిని పరిచయం చేస్తూ రాంషా వ్రాసిన మాటలు గుర్తుకొస్తున్నాయి.

“వృత్తి ఏదైనప్పటికీ, కవిత్వమే ఈతని జీవనధాతువు. శ్రావ్యంగా కావ్యగానం చెయ్యడమూ, మధురంగా ఉపన్యసించడమూ ఇతని రూపురేఖలు.” ఈ నాలుగు మాటలు శశాంకను కళ్ళకు పట్టిఇస్తాయి.

‘నయాజమానా’ క్రొత్త ప్రపంచానికి ప్రేరణ, పీడిత జనసంవేదిన అని అభిప్రాయపడ్డారు. కవి, విశ్లేషకులు డా౹౹ ఎండ్లూరి సుధాకర్. అభ్యుదయ కవిత్వానికి గురజాడది అడుగుజాడ అయితే, శిష్నా, శ్రీరంగం నారాయణబాబు, శ్రీశ్రీ, పఠాభి వీళ్ళంతా మైలురాళ్ళు. ఆదారుల వెంట చైతన్యపు కాగడాలు ధరించి, నడచిన వారు సోమసుందర్, ఆరుద్ర, దాశరథి, కాళోజీ, కుందుర్తి, ఆ వెలుగుని వేడిని పిందుకుని తమ గొంతులో పలికించారు గంగినేని, అనిసెట్టి, గజ్జెల, రమణారెడ్డి, ఆక్రమంలోని వారే ‘శశాంక’ అంటూ శశాంక స్థానాన్ని ఖరారు చేశారు. సుధాకర్.

‘నయాజమానా’ శశాంక తన వివాహ సన్నివేశంలో 1954వ సం౹౹లో రాజవరం గ్రామంలో పండిత మండలి సమక్షంలో ఆవిష్కరించి, సోమసుందరికి అంకితమిచ్చారు. ఆబాల్య మిత్రుడైన సోమసుందర్కు అంకిత పురస్సరంగా ఎవ్రాసిన వాక్యాల్లో

“కంఠమా కంఠమా ఎందుకే గద్గదము

చిత్తమా చిత్తమా ఎందుకే తత్తరము”

అనడం, తొలిసారిగా కవనప్రపంచంలోకి అడుగిడుతున్న తన కవితా సుందరి, కవిదిగ్గజం సోమసుందర్ ముందు బిడియ పడుతోందన్న ఊహ మనోజ్ఞంగా వుంటుంది. ‘చిత్రకంఠం’ అనే శీర్షికతో ఒక కవితాఖండిక. చిత్రకంఠం అంటే పావురం. ఈ మాట మనకి తరచుగా ఎదురుపడని ఒక క్రొత్త ప్రయోగం. యుగాల నుండి మానవ తపస్సు సాగుతున్నా, వదలిపోని తమస్సును ఆవిష్కరించే కవిత –

“నిలచెను ఒకటేదో నిరాశగా నల్లనిమల

కలచెను నాహృదయం పరిపరి విధముల

యుగాల తరబడి అవిరామంగా

సాగెను మానవ తపస్సు

వైదొలగలేదు ఇప్పటికీ

జగతిని చుట్టిన తమస్సు”

కవితలో ఒక అంతర్లయను నిక్షేపించడం, శశాంక వాదనా పటిమలోని ఒక ప్రత్యేకత.

“విరిసెను హసితోత్పల కలకలకల

నాకను కొలకుల తెల్లని ఆశల కల

జీవిత వాతాయనమును తెరచుక

పోలియిక వైదొలగినదట”

ధనస్వామ్య సమాజానికి బద్ధవ్యతిరేకి, శశాంక, లలితమైన మాటలతోనే నిర్భాగ్య జీవుల జీవనచిత్రం ముందు తన కవితా దర్పణాన్ని నిలబెడతారు. సమాజం పట్ల కవికి ఉండాల్సిన బాధ్యతను గుర్తు చేసినట్లుంది. తాను నిర్వర్తించినట్లు ఉంటుంది.

“ధనస్వామ్య ఆకాశ జలదమూ

తెలుగునాట, కవిగా, చిత్రకారునిగా, ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకొన్న మాననీయుడు అడవి బాపిరాజు, ఆయన మరణించిన సన్నివేశంలో ఒక గొప్ప స్మృతిగీతాన్ని రచించారు శశాంక. ఆశుచిత్రాలు పేరుతో వచ్చిన ఖండికల్లో ఇది మంచి ప్రాచుర్యాన్ని సముపార్జించుకుంది. శశాంక భావనామయ ప్రపంచంలో బాపిరాజు ఎంత అందంగా దర్శనమిస్తాడో గమనించండి.

"ఏమో

నువ్వు చనిపోయావేమో

లేకపోతే ఏమిటి ఈ చీకటి

ఏమిటి ఈ చీకటి మేడలో

ఏమిటి ఈ వటవృక్షం

శాఖాంతరముల

జీవితకాగితాన్ని వదలి

ఆకాశ మనోఫలకం మీదను

జగచ్చిత్ర శిల్పీ! చిత్రిస్తున్నావా?

మానవజాతి చరిత్రం

ఉదయాద్రిని కుంచె పుచ్చుకున్నావా! మళ్ళీ...."

కనుమరుగైన ఆ కవిని పదాల్లోనూ, చిత్రకారుణ్ణి ప్రకృతిలోను సాక్షాత్కరింప చేసుకోవడం ఒక అనిర్వచనీయమైన అనుభూతి.

'హృద్గీతి' అనేది 'నయాజమానా'లోని ఒక గొప్ప ఖండిక. కవిభావ ప్రకటన విచిత్రంగా, విలక్షణంగా తోస్తుంది. విధి వక్రించడం వల్ల కానీ, ఒక ప్రమాదం సంఘటిల్లడం వల్లకానీ, కాలుకి అంగవైకల్యం ఏర్పడితే. నడక సవ్యంగా సాగదు. అటువంటి సందర్భంలో ఆసొట్ట కాలుకి ఆధారమై నిలిచేది 'పూతకోల', భౌతికంగా తనపైన ఆధారపడి జీవించే జీవి బాధామయగాథను, అతని జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ప్రత్యక్షంగా గమనించి, ఆ వూతకోల తనే కవిగా మారినట్టు, ఒక కవితా ఖండికను నిర్మించినట్లు వుంటుంది. అందునా ఉత్తమ పురుషలో సాగుతుందీ కవిత.

"ఈ విధ్వంసక జగతీ సంక్షోభంలో

నా కుత్తుక అడుగడుగున

మూలుగుతున్నదిజి

నెత్తురుతో తడిసిన

ఎర్రని బ్రతుకు బాటపై

నన్నానుకు నడిచే మెదదున

ఒకటొకటిగా కూలెను మేడలు

దిశమొలతో నిలబడి గోడలు.

దిగాలుపడి దిశాంతాలలో

పారించెను దృష్టులు"

ఇలా, ఆ బాధామయ జీవితాన్ని తానుగా చిత్రిస్తుంది, ఆ వూతకోల, ఎ కవి పక్షాన

"వికలాంగులైన సకల జనుల రోదన

నా బాధామయ దేహంలో

ధ్వన్యనుకరణం పొందుతుంది"

నిర్జీవమైన కొయ్యదేహంలో కూడా, జీవధాతువు నింపినట్లనిపిస్తుం ఈ శక్తి, కవికి మాత్రమే సొంతం కదా!

వ్యక్తిగానూ, కవిగానూ, శశాంక గొప్ప శాంతికాముకుడు, తన కవిత్వంలో ఫాసిజాన్ని, నాజీ ఇజాన్ని, ఇంపీరియలిజాన్ని బలంగా వ్యతిరేకించిన దాఖలాలున్నాయి. అంతేకాదు శాంతిని కాంక్షించడం మనందరి కర్తవ్యమన్నట్లు తన కవితలతో ప్రేరేపణ కలిగిస్తారు.

కవులం మేమందరమూ

నీమృదు పక్షాంచలాల

వెలువడు మలయానిలాల

తేలితేలి తూగుటూయ

లూగాలని మనసారా

స్వాగత గీతాన్ని పాడి

ఆహ్వానిస్తున్నామే. రా తల్లీ కపోతం

విశ్వశాంతి కల్యాణం కవితా హృన్మరందం

జనతా జీవిత గీతం

రాతల్లీ కపోతం.

మలయాలో జనరల్ టెంపర్చే దిగ్బంధించబడిన ఒక కుగ్రామం పెర్మటాంగ్ టింగీ, అక్క మారణహోమం సాగించాడు టెంపర్, బక్కచిక్కిపోయిన ఆగ్రామాన్ని తన చెల్లిగా భావించుకుని, శాంతిని కాంక్షిస్తూ 'నా విషాదగీతమని' గళమెత్తాడు శశాంక..

"చంటిపాప నోటికి చన్నివ్వలేని తల్లీ..

నీలోపలి దవానలం

సర్వస్వం వ్యాపించెనె చెల్లీ

అందుకనే వార్సాలో

అందుకె కలకత్తాలో

అందుకనే ఏలూరున

అందుకనే వూరూరున

అందుకనే, అందుకనే

ఎదద ఎదద, గడప గడప

బ్రతుకు కారణాలు రేగి

శాంతితో రణాలు వ్రేలి

నీ కమృత మొలికిస్తూ నీ కూపిరి పోస్తున్నవి"

1952లో ఏలూరులో జరిగిన శాంతి సాంస్కృతిక సభలో శశాంక స్వయంగా ఈ కవితా ఖండికను గానం చేస్తూ వుంటే, సభ ఉద్రేక్తుల్లగి పోయిందని ఇప్పటికీ జ్ఞాపకం చేసుకుంటారు సోమసుందర్. మొత్తం మీద 'నయాజమానా'లో కవి శశాంక తన కవితా వ్యాసంగ లక్ష్యాన్ని చాలా స్పష్టంగా ప్రకటిస్తారు.

"బాధాపరిసర్పిత దేశం

వర్ధమాన కవితా వేశం

నవ మానవ స్మిత సౌందర్యం

కవి శశాంక జీవన గానం

ఇదిరా నయాజమానా

హృదిలో నయాతరానా"

అంటూ తన కవితాత్మ చిత్రాన్ని తానే గీసేశారు.

'రాగవల్లరి' గ్రంథం అలభ్యం. మూడవ గ్రంథంగా వచ్చిన 'స్వరలహరి' గేయ కవితాత్మకమే. ముద్రితాలు, అముద్రితాలు ముక్తకాలుగా వున్న కవితా బందికలు వందలకొద్దీ వ్రాశారు శశాంక, 'పృథ్వీగీతం' అనే శీర్షికతో ఒక దీర్ఘకవిత, శశాంక కవిత్వముద్రను ప్రస్ఫుటం చేస్తుంది. ఈ పృథ్వీమండల భౌతిక స్వరూపం, మానవ నాగరక జీవన ప్రస్థానం ఈ రెంటినీ ఒక తాత్విక భూమికతో కవితామయం చేస్తుందీ ఖండిక..

"నువ్వెంత అశక్తురాలివో

అంత సర్వశక్తి సంపన్నవు

ఎంత వినయ సౌందర్య మూర్తివో

అంత భీకర కరాళివి ఎంత ద్రవీభూతవో

అంత పాషాణివి

ఎఎంత సులభ గ్రాహ్యవో

అంత అనూహ్యవు!

ఇలా సాగే ఈ కవిత, దీర్ఘకవితా సంప్రదాయంలో ఒక సముచిత స్థానాన్ని పదిలం చేసుకుంది.

అభ్యుదయానికి తొలి అడుగుజాడ గురజాడది అన్నమాట. లోకమంతా ఒప్పుకున్న మాట. గురజాడ అంటే శశాంకకు వల్లమాలిన అభిమానం. దానిని ప్రకటించుకునే నేపథ్యంతోనే, కవితా నీరాజనం అర్పించారు మహాకవి గురజాడకు.

"కారు మొయిళులు క్రమ్మి యెల్లెడ

కటిక చీకటి గడలు కొనగ..

కారు రాతిరి మెరపు మాదిరి

కవియె గురజాడ...

మంధరాచల మంధనమ్మున

మధ్యగా శశిరేఖ వొదమిన

విధముగా కల్లోల యుగమున

వెలసె గురజాడ...

కావ్య కన్య ప్రబంధ బంధన

కంఠహారము చిక్కు విదలిచి

క్రొత్తగా కైసేసె ముత్తెపు

కవ గురజాడ...

ఆంధ్రులందరి కోదుగదగా

ఆధునిక సంస్కార పథమున

అడుగుజాదలు విడిచిపోయిన

గురజాడ...

ఈ సాహితీ లోకంలో గురజాడ ఎందువల్ల కీర్తిమంతుడయ్యాడో, దానిని మూర్తిమంతం చేసినట్లుగా వుంటుందీ భావన. శశాంక రచనలు గమనిస్తే ప్రతి కవిత ఒక నూతన భావాన్ని కొంత వైలక్షణ్యంతో ఆవిష్కరించినట్లు స్పష్టంగా కనబడుతుంది.

సాధారణంగా మానవనైజం ఒకటుంటుంది. మనకేమీ లేదని ఇతరులకేదో వుందని, మనకున్నవన్నీ కష్టాలేనని, ఇటువంటి కష్టాలు. ఇంకెవరికీ వుండవని అనుకోవడం. మనిషికి వుండే విచిత్ర నైజం. దీనిని భిన్నంగా ఆలోచించమని, ఒక క్రొత్త దృష్టి కోణాన్ని మనకిస్తారు శశాంక, 'సామగీతి' అన్న ఖండికలో

"లోకపాలకుడైన గోపాలుకున్న

చీకాకు లేదుగా నీకెవరి వలన

కంసాదులగు రాక్షసుల భయమె లేదు

నరకాసురుల దునుము నవసరమె లేదు

లోక రక్షకుడన్న బిరుదమే గానీ

లేదుగా సౌఖ్యమా శ్రీకృష్ణకేని

భేదముండిన దేవుడైన నేమాయె

కంటిపై కునుకే కరువాయె"

ఇలా సాగుతుంది 'సామగీతి' కృష్ణుడైన కష్టాలకు అతీతుడు కాద నిజాన్ని ఆవిష్కరిస్తుంది. దైవం కూడా విధిలీలకు మినహాయింపు కాదనీ ఒక మనలో ప్రవేశపెడుతుంది సామగీతి.

దేశభక్తి గీతాలకు పెట్టింది పేరు కృష్ణశాస్త్రి. తరువాతి తరంలో ఆశైలీ స్వభావాలను అందిపుచ్చుకుని, అత్యధికంగా దేశభక్తి గీతాలు రచించిన గేయకవి. శశాంక, ఒక దైవసంబంధమైన భక్తి గీతం వింటే, మనసు ఎంత పవిత్రమైన అనుభూతికి లోనవుతుందో, శశాంక రచించిన దేశభక్తి గీతం విన్నా, అటువంటి పవిత్రత అలముకుంటుంది మనసంతా.

"రావమ్మ స్వాతంత్ర్య భారత సవిత్రీ

రమ్మహెరీ శాంతసంగీత శుభగాత్రి

కడలేని కడగండ్లు లేవడులు సమసి

కదుపు నిండుగ కుడుచు కాలమరుదేర

పాల్లేపు తల్లివలె ప్రకృతి పులకించి

పసికందులగు జనుల ప్రేమలాలింప

హిమనగము వలె ఉన్నతాశయముల మర

గంగా జమ్ము వలె కరుణ పొంగార

కోటికోటుల కొక్కటే గొడుగుపట్టి

సకల మానవకోటి సాకు జనయిత్రి"

ఆకాశవాణిలో బాగా గణుతికెక్కిన గీతం ఇది. అలాగే, మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చి పాతిక వసంతాలు గడిచిన సందర్భంలో, దేశమంతా స్వాతంత్ర్య రజతోత్సవాలను జరుపుకుంది. సరిగ్గా ఆ సన్నివేశానికి అనుగుణంగా, శశాంక ఒక రజతోత్సవ గీతం వ్రాశారు.

"భారత స్వాతంత్ర్య రజతోత్సవం

వీరపూజకై ప్రజలెత్తు నీరాజనం

చెఱసాలలను మ్రగ్గి, ఉరికంబముల నెక్కి

మరఫిరంగులు నెదిరి, ప్రాణాలనర్పించి.

మృత్యుంజయత్వమున మింటఁబ్రువతారలై

మెరసేటి అలనాటి దేశభక్తుల కొలుచు".

అలాగే ఎఱ్ఱకోటపై ఎగిరే త్రివర్ణ పతాకానికి వందనం చేస్తూ..

"శిరసెత్తు గగనమ్ముదాకా

చిరయశము దశదిశలు ప్రాక

ఓ భారత పతాక

ప్రాగ్దిశా సౌభాగ్యరేఖ"

ఈ పల్లవి. ఆనాడు ఆకాశవాణి ద్వారా ఆంధ్రదేశం నలుమూలలా మారుమ్రోగింది.

కృష్ణశాస్త్రి సాంగత్యం, శశాంకకు అదనంగా దొరికిన అదృష్టమని, అతనినెఱిగిన సాహితీ లోకమంతా విశ్వసిస్తుంది. అలా అని, దేవులపల్లి వారి ప్రభావం శశాంక రచనపై వున్నదని నేననుకోను. అయితే ఒకటి మాత్రం నాకనిపిస్తుంది. కృష్ణశాస్త్రికి ఇష్టమైన కొన్ని అంశాలు, శశాంకనూ ఆలింగనం చేసుకున్నాయి. కొన్నిసార్లు ఆక్రమించేసుకున్నాయి. అటువంటి ఒకానొక అంశం. వసంతం. శశాంక రచించిన డజన్లకొద్దీ వసంతగీతాలు, వసంతం ఇతివృత్తంగా సంగీత రూపకాలు నా మాటకి అద్దం పడతాయి. వసంతానికి శశాంక అందజేసిన 'వినతిపత్రం' ఎంతో అర్థవంతంగా వుంటుంది. వసంతం సాగినట్లుగా ఆ గీతికలోని అంతర్లయ కుసుమపేశలంగా వుంటుంది.

"చిలుకల వజీరాలు, గోర్వంక సరదార్లు

చివురాకు బాకులతో, తీర్చిరి బరాబరులు

కలకలము నడగించు మా నెచ్చెలీ

కల ఋతము పలికించుమా!

పూలు మధుసిక్తమై పొరలె పుప్పొడి ధూళి

రణ మారణము మానుమా నెచ్చెలీ!

రాగమయమొనరింపుమా

పూవుటమ్ముల దొరయు వాసంత సేనతో

తోపుల గుడారముల పచ్చపట్టులవిడిసె

ముక్కంటి మురువ కనుమా నెచ్చెలీ!

మురిసిపోతెల్లదనుమా

అలాగే తదనంతర కాలంలో చిత్తరంజన్, బాణీకట్టిన ఒక గీతంలో

"మధుమాసమె దాసినదా!

మాలతి విరబూసినది

మంచు ముసుగు అవలద్రోసి

మలయ పవనుడోసరిలగ

మూతిముడిచి మాలతి తన

మొగము చాటు చేసుకొనియె".

ఇది కేవలం సుమపేశలమైన పదాల వెంటనడిచే కోమల గీతం మాత్రమే. కాదు, సురభిళాన్వితమైన వాసంత చిత్రం.

ఇలా ఎన్నెన్నో రచనలు శశాంక పుంఖానుపుంఖాలుగా చేశారు. శశాంక రచనలలో భూమిక ఏదైనా, ప్రధాన వేదిక మాత్రం ఆకాశవాణి, దీపలక్ష్మి, పచ్చతోరణం, సంక్రాంతి శోభ, వజ్రనాభవధ, రాట్నమే శ్రీరామరక్ష సమరభారతి. వంటి సంగీత రూపకాలు, ఈ మాసపు పాటలు, లలిత గీతాలు, స్వీయకవితా గానాలు. ఇవన్నీ శశాంకను ఆకాశవాణి శ్రోతలకు దగ్గర చేశాయి.

ఒక ముఖ్యమైన సందర్భాన్ని ఇక్కడ గుర్తు చేసుకోవాలి. పందొమ్మిది వందల డెబ్బయ్యో దశకంలో బంగ్లాదేశ్ యుద్ధం జరుగుతున్న రోజులు. బంగ్లాదేశకు వెన్నుదన్నుగా నిలిచింది మనదేశం. యుద్ధం అనగానే, దేశమంతా ఒక భయానక వాతావరణం, అందరి గుండెల్లో ఒక ఆందోళన యుద్ధంలో ఏమి జరుగుతున్నదో ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి ఆ రోజుల్లో ఒకే ఒక్క సాధనం, రేడియో, గంట గంటకు రేడియో విని, వివరం తెలుసుకునేది దేశ ప్రజ. అటువంటి తరుణంలో జాతిని ఉత్తేజపరచడానికి ప్రతి రోజూ ఉదయం, వార్తల అనంతరం, ఒక సమరగీతాన్ని ప్రసారం చేసేది ఆకాశవాణి. ఒకనాటి అర్ధరాత్రి భారతసేన ఢాకాను హస్తగతం చేసుకుంది. ముష్కరుల చేతి నుండి బంగ్లాదేశ్ కు స్వేచ్ఛను ప్రసాదించింది. ఇది అర్ధరాత్రి సంఘటన, తెల్లవారేసరికి, ఆకాశవాణి ప్రసారం చేసిన ఆ గీతం

"తూర్పుదెస చీకటులు చీల్చుక

వెలసినది బంగాళదేశం

మూగవోయిన గొంతుకలు విడి

మొరసెనదిగో జయనినాదం"

శశాంక వ్రాసిన జయగీతానికి పల్లవి అది. ఆనాటి మంగళకాహళి. ఆ క్షణాన, ఈ గీతంతో, ఆ కవి కలిగించిన ఆనందం, అనుభవైకవేద్యమే గానీ, అనిర్వచనీయం.

అలాగే బాలసాహిత్యంలోనూ ఒక ముద్రను ప్రకటించిన రచయిత శశాంక. ఆకాశవాణి రాత్రి ప్రసారాలలో 7గం? 5ని?లకు వార్తా ప్రసారానికి ముందు, 7 గం॥ఎలకు, చిన్నపిల్లల కోసం, చిన్న కథ ప్రసారం చేసేది. శారదాశ్రీనివాసన్ వంటి సుగాత్రి ఆ కథను చదివి వినిపించేవారు. బబ్లూ కథలని, శశాంక ధారావాహికంగా రచించారు. 'పెద్దమామయ్య పనసపండు', 'బదరీ మామయ్య – అమలాపురం', 'రాజుమామయ్య – వినాయకచవితి ఇటువంటి ఉపశీర్షికలుండేవి ఆ కథలకి. చిన్నపిల్లల మనస్తత్వాలకి అవి నిలువెత్తు అద్దాలు. నీతి బోధకాలైన అంశాలతో వుండేవి ఆ కథలు. మొత్తం మీద భిన్న ప్రక్రియలలో శశాంక చేసిన రచనలలో ఎన్నో ప్రత్యేకతలు కొలువుదీరేవి.

పీడిత జనపక్షం తన రచన చక్రానికి అక్షంగా నిలిపి, ప్రస్థానాన్ని ప్రారంభించిన మానవీయ కవి శశాంక. ఆ టకు ప్రక్కన ఊహకందని. ఒక భావనామయ ప్రపంచాన్ని తన కవితా హర్మ్యంగా, ప్రతిభా రమ్యంగా నిర్మించి, అక్కడ సేదదీరే ప్రతి హృదిని వెన్నెలమయం చేసిన చంద్రరేఖ – శశాంక. కవన భారతి ముఖచిత్రంపైన తనదైన లేఖినితో సంతకం చేసి, సురసీమల వంక తరలి వెళ్ళిన నెలవంక– శశాంక.





# అద్వైతము

## డాక్టర్. మూర్తి జొన్నలగడ్డ

శిల, శిల్పం నీవి... శైలి నాది

కలం, కాగితం నీవి – వ్రాత నాది

నారు. నీరు నీవి... పైరు నాది

దేహం ప్రాణం నీవి... జీవితం నాది

మార్గం. గమ్యం నీవి... పయనం నాది

విధి నీవు, విధించునది నీవు.

ఎంతో నీవు, కొంత నేను

ఆ కొంత నీవే ఇచ్చి, సర్వం నీవైనావు!

నా లోన నిను నింపి

నా మానాన నను పంపి

భారము వెంటనుండి

నా కర్మ ఫలములకు సాక్షివైయుండి

నా పాత్ర ముగిశాక రంగమ్ము నుండి

నిష్క్రమింప జేయు నిర్దేశకుండా!

తిరిగి నీ చెంతకు నను చేరనిచ్చి

ఈ మనుజునకు దైవత్వమొసగినావా!

నాకిపుడు తెలిసేను! నాకిపుడు తెలిసేను!!

గట్టి పుణ్యముల్ సల్పిన గాని

ఘనమైన ఈ జన్మ వట్టి దుర్లభమని

అట్టి జన్మ నిరర్ధకమైన, కడు వ్యర్ధమేనని

యత్నమున జన్మ సార్ధకత సాధ్యమేనని







# అంతర్మథనం

**సుమలత దేష్పాండె**

పిల్లల మాటలకు మనసులో అగ్నిపర్వతాలు బ్రద్దలై లావా ఉప్పొంగుతుంటె కళ్ళల్లో గిర్రున తిరిగిన నీళ్ళు కనిపించకుండా అతికష్టంపైన తన గదిలో మంచంపై భారంగా ఒరిగిపోయింది రజనీ.

కళ్లల్లోంచి కన్నీళ్ళు ధారలుగా జాలువారుతుంటే ఆశ్చర్యంగా ...ఇంక నా కళ్ళల్లో నీరుందా? ఎప్పుడో ఎండి బీటలువారింది కదా నా హృదయం, అని పేలవంగా నవ్వుకుంది. తను ఎందుకు పుట్టిందో, ఎందుకిన్ని కష్టాలో అంతుచిక్కని ప్రశ్న. మామూలు మధ్యతరగతి కుటుంబంలో తను రెండొ సంతానం. ఇంకా ఇద్దరు చెల్లెళ్ళు ఒక తమ్ముడు. ఆక్క అందంగానే ఉంటుంది కనుక తనకు పెళ్ళి సంబంధం తేలికగానె కుదిరింది. ఆతర్వాత తను పెద్ద అందగత్తె కాదు. ఏదో మామూలుగా ఉంటుంది. పెళ్ళిసంబంధాల వేట మొదలయింది. ఒక్కొక్కరు రావడం వాళ్ళముందు తను గంగిరెద్దులా అలంకరించుకుని కూర్చోవడం.వాళ్ళు వెళ్ళినతర్వాత ఏ విషయం ఉత్తరం ముక్క రాస్తాననడం పరిపాటైపోయింది. అలా చూడగా చూడగా విసిగిపోయిన తండ్రి ‘ఇక నీకు జన్మలో పెళ్ళికాదు. నిన్నెవరు చేసుకోరు. నువ్వు వృద్ధకన్యగా మిగిలిపోతావు అన్నప్పుడు, భూమి బ్రద్దలై అందులో కూరుకుపోతే బాగుండు అనిపించింది. అసలు దేవుడు నన్నెందుకు పుట్టించాడు ? మొదటిసారిగా తన పుట్టుకపై తనకే కోపం వచ్చింది గుండెలు పగిలేల ఎడ్చింది.

ఈ నేపథ్యంలో  దేవుడు కరుణించినట్లు ఒక సంబంధం వచ్చింది. ఆ అబ్బాయికి తను నచ్చినందుకు చాలా ఆనందం ఆశ్చర్యం వేసింది. నమ్మలేకపోయింది రజనీ.

ఒక శుభ ముహూర్తంలో పెళ్ళి జరిగింది. కోటి కోర్కెలతో, గంపెడాశలతో అత్తవారింట్లో అడుగు పెట్టిన తనకు వారం రోజుల్లో ఆఇంట్లో తన స్థానం ఏమిటో తెలిసిపోయింది. అత్తగారికి ఆరుగురు సంతానం. తనే పెద్ద కోడలు. ఇంటెడు చాకిరీ, అత్తగారి తిట్ల దీవెనలు, ఆడపడుచుల సూటీపోటీ మాటలు. ఇవన్నీ ఒకెత్తు అయితే భర్త వ్యక్తిత్వం లేకుండా అత్తగారి చేతిలో కీలుబొమ్మ అవడం. ఆ ఇంట్లో తన స్థానం ఒక పనిమనిషి...ఒక ఆటబొమ్మ. తన మనసుతో ఎవరికీ పనిలేదు. ముగ్గురు పిల్లలకు జన్మనివ్వడం యాధృచ్చికం. కష్టాలు, కన్నీళ్ళు, కలహాల మధ్య వాళ్లను పెంచడం పెళ్ళిళ్ళు చేయడం జరిగిపోయింది.

ఆరేళ్ళక్రితం భర్తకు కాన్సర్ అని తెలియగానే తలపైన పిడుగు పడినట్టుగా అయింది. ఆ దుర్వార్త మనసులో బాధనీ భయాన్నీ పురిగొల్పింది. ఎంత క్రూరుడయినా ముప్ఫై ఏళ్ళ అనుబంధం. ఎవ్వరూ తనను పెళ్ళి చెసుకోడానికి నిరాకరించినా, తను ముందుకొచ్చి చెసుకున్నాడనే కృత్ఙ్ఞతాభావం నరనరాల్లో జీర్ణించుకుపోయిన సాంప్రదాయం. ఇవన్నీ అతనిపైన ప్రేమనీ జాలినీ రేకెత్తించాయి. రెండు సంవత్సరాలు ఆ వ్యాధితో పోరాడి పోరాడి చివరికి ఓడిపోయాడు. అప్పట్నించీ ఒంటరిదైపోయిన తను, ముగ్గురు పిల్లలు ఎవరికి అవసరమయినప్పుడు వాళ్ళు తనను వంటమనిషిలా, పనిమనిషిలా ఉపయోగించుకుంటున్నారు. కన్న తల్లి అన్న ప్రేమకన్నా, అవసరానికి ఉపయోగపడె యంత్రంగానే వాళ్లకు తనపై ప్రేమ. వాళ్ళు పెరిగిన వాతావరణం అలాంటిది. తన భర్త, అత్తగారు తనను చూసే విధానం ఇవన్నీ వాళ్ళకు తల్లిపై ప్రేమకన్న చులకన భావమే నూరిపోశాయి.

అప్పుడు అత్తగారు, భర్త, ఇప్పుడు పిల్లల చెప్పుచెతల్లోనే తన జీవితమంతా సాగిపొతూంది. ఇంటిప్రక్కన ఆలయానికి వెళ్ళాలన్నా వాళ్ళ పర్మిషన్ తీసుకోవాలి. లాండ్ లైన్ ఫోన్ కి ఎప్పుడూ రెడీగా అటెండ్ అవ్వాలి. లేకపోతే సవాలక్ష ప్రశ్నలతో వేధిస్తారు. తన పేరులాగానే తనజీవితం కూడా చీకటిమయం అనుకుంది రజనీ. ఎలాగో పిల్లల్ని బ్రతిమాలి ఒక్క గుడికి వెళ్ళడానికి పర్మిషన్ తీసుకుంది రజని. మనసులొ బాధనీ, ఒంటరితనాన్నీ మర్చిపోడానికి గుళ్ళోనే ఎక్కువ టైం గడపసాగింది.

గుడి వాతావరణం, ఆ ప్రశాంతత,ఆ రంగురంగుల పువ్వులు, పచ్చని తివాచీ పరిచినట్టున్న మెత్తని పచ్చిక, లేలేత ఉదయ భానుడి కిరణాలకు కోనేరులో విచ్చుకున్న కలువలు మెరుస్తుండడం సన్నని గుడిగంటల సవ్వడి, జీవకళ ఉట్టిపడే ఆ దేవతామూర్తుల విగ్రహాలు. పూజారి ఎంతో ఆత్మీయంగా తనను పలకరించడం, ఇవన్నీ మనసుకు కాస్త స్వాంతన నిచ్చేవి. ఆకొద్ది సమయమే తను బాధను మర్చిపోయేది. మళ్ళీ ఇంటికి వెళ్ళగానే దీపం పురుగుల్లా భయంకరమయిన ఆలోచనల్లు మనసును తొలిచేస్తాయి. ఇంత అందమయిన ప్రకృతినిచ్చిన దేవుడు తననెందుకు అందవిహీనంగా పుట్టించి ఇన్ని కష్టాలనిచ్చాడు? ఆడదై పుట్టడం కన్నా అడవిలో మానై పుట్టడం మేలు అన్న ఒక కవి మాటలు గుర్తొచ్చి, ఎంత నిజం అనుకుంది బాధగా రజని.

'గుడిమూసే సమయం అయింది మీరు ఇంకా కూర్చునే ఉన్నారు,' అన్న మర్యాదకపూర్వక పలకరింపుతో ఈ లోకంలోకొచ్చింది రజని. అడుక్కునే వాళ్ళకు డబ్బులు, బ్లాంకెట్లు ఇస్తున్నప్పుడు అతన్ని చాలాసార్లు చూసింది. చాలా అందంగా ఉంటాడు.

'అయ్యో, ఎదో పరధ్యానంలో పడి టైం చూసుకోలేదండీ,' అంటూ అతని సమాధానం కోసం ఎదురుచూడకుండా వడివడిగా గుడిబయటకు వచ్చేసింది రజనీ.

ఆతర్వాత అతను రోజూ ఎంతో ఆప్యాయంగా పలకరించడం, కొద్దిసేపు ఏదో పిచ్చాపాటీ మాట్లాడుకోవడం పరిపాటైపోయింది. మాటల సంధర్భంలో అతని భార్య పది సంవత్సరాల క్రితం చనిపోతే, ఎంత కష్టమయినా, ఇద్దరబ్బాయిలను తనే చూసుకున్నాడనీ, మళ్ళీ పెళ్ళిచేసుకోమని కుటుంబసబ్యులు ఎంత ప్రోద్బలించినా, భార్యను మర్చిపోలేక, ఆమెపైన ఉన్న ప్రేమాభిమానాలు, అనురాగం ఒకవేపు, వచ్చే ఆమె పిల్లల్ని సరిగా చూసుకుంటుందో లేదో అనే భయం మరొకవేపు. వీటన్నిటితో అతని మనస్సు అందుకు అంగీకరించలేదు, అని అతను చెప్పినప్పుడు ఎంతో గౌరవభావం కలిగింది రజనీకి. పర్స్ లోంచి ఒక ఫొటో తీసి, 'రజనిగారు, ఈమె నా భార్య రేఖ,' అంటూ చూపించాడు. ఆ ఫొటొ చూసి రజనికి చాలా ఆశ్చర్యం కలిగింది. ఆమె చాలా సింపుల్ గా, చాలా మామూలుగా ఉంది. ఆమె ముందు ఇతను చాలా అందగాడు. అయినా సరే భార్య అంటే ఎంత ప్రేమ, ఎంత ఆరాధన అని అనుకోకుండా ఉండలేకపోయింది.

'చాలా ప్రశాంతంగా, చాలా మంచి ఆమెలా ఉన్నారు రేఖ గారు. ఆమె చాలా అదృష్టవంతురాలు మీలాంటి ప్రేమించె భర్త లభించినన్దుకు,' అని అనకుండా ఉండలేకపోయినిది. ఆయన కళ్ళల్లో సన్నటి కన్నీటి తెర.

'ఇంతకీ మీ పిల్లలు ఎంచేస్తుంటారు?'

'ఇద్దరూ మంచి ఐటి జాబుల్లో సెటిల్ అయిపోయారు. ఇద్దరికీ పెళ్ళిళ్ళు కూడా అయిపోయాయి.'

'అయితె బాధ్యతలన్నీ తీరిపోయాయనుకుంటాను. ఇప్పటికయినా మీరు హాయిగా కొడుకులు కోడళ్ళను చూసుకుంటూ, మనవల కోసం ఎదురుచూస్తూ, కాస్త మనశ్శాంతిగా ఉండ గలుగుతున్నారనుకుంటాను. చాలా సంతోషం అండి.'

అతను ఏమీ జవాబు చెప్పకుండా పచ్చికలో చెంగున ఎగురుతూ, దొరికిన ఎవో గింజలను దాచుకోడానికి మోసుకెళ్తున్న ఉడుతలను చూస్తూ చాలాసేపు ఉండిపోయాడు. తర్వాత ఎలాగో గొంతుపెగిలించుకుని, 'రజనీ గారూ, పెళ్ళిళ్ళయ్యాక వాళ్ళిద్దరిలో చాలా మార్పు వచ్చిందండీ. భార్యలచేతుల్లో కీలుబొమ్మల్లాగా బ్రతుకుతున్నారు.ఎవరి బిజీలో వాళ్ళు మునిగితేలుతున్నారు. ఒక తండ్రిని, నేనొకడిని ఉన్నానన్న ఊహె వాళ్ళకు రాదు. నేను ఫోన్ చేసినా మాట్లాడలేనంతగా కూరుకుపోయి ఉన్నారు. నా ఒంటరి బ్రతుకుబండికి ఇవే కాలక్షేపాలు.గుడికి రావడం. అనాధశరణాలయాలకు వెళ్ళడం, ఓల్డ్ పీపుల్ హొంస్ దర్శించుకుని, ఏదో చంద్రునికో నూలుపోగులా వాళ్ళకు నాకు తోచిన చిన్న చిన్న సహాయాలు చేయడం. అంతే. వృద్ధాప్యంలో కనిపెంచిన పిల్లలున్నా, అనాధల్లా బ్రతుకు వెళ్ళదీస్తున్న వాళ్ళను చూస్తే గుండె తరుక్కుపోతుంది. ఏంలాభం? పిల్లల్ని నవమాసాలు మోసి కని, పెంచి, వాళ్ళే ప్రపంచంలా బ్రతికి, తినీ తినక, కడుపుకట్టుకుని వాళ్ళభవిష్యత్తు బంగారు బాట కావాలని ఆకాంక్షిస్తూ, అపురూపంగా చూసుకుని పెంచుకుంటే చివరికి వారిచ్చె బహుమతి వృద్ధాశ్రమం. ఎంతమంది తల్లిదండ్రులు ఈక్షోభను అనుభవిస్తున్నారో తల్చుకుంటే మనసు బాధతొ నిండిపోతుంది.

'ఈతరం వాళ్ళకిది చాలా చాలా దురదృష్టం అండి,' అంది రజనీ.

అతని మాటలు వింటూంటే, అతనెంత ఉదారస్వభావుడు, సున్నిత మనస్కుడు, ఎంత గొప్ప వ్యక్తిత్వం, అని అనుకోకుండా ఉండలేకపోయింది రజనీ. ఎందుకో, అతనెంతో ఆత్మీయంగా అలా మనసు విప్పి మాట్లాడుతూంటే, అతని మాటలు మళ్ళీ మళ్ళీ వినాలని అనిపించేది రజనికి. అతని అందానికితోడు మరింత అందమయిన మనసు, వ్యక్తిత్వం.

సృష్టిలో తీయనిది స్నేహం అంటారు. అదంటే ఏమిటో అతని పరిచయం అర్థం తెలిపిందామెకు.

'నా చుట్టూ నా వాళ్ళే ఎంతమంది ఉన్నా, నా మనసు ఎవరూ అర్థం చేసుకోలేదు. ఎవరితో పంచుకోలేని ఆప్యాయత, ఆనందం, బాధ, కష్టసుఖాలు అతని దగ్గర అరమరికలు లేకుండా చెప్పుకోగలుగుతున్నాను. అతని స్నేహంలో స్వచ్చత ఉంది, నిజయితి ఉంది, మంచి ఉంది.' అని మనసులొ అనుకోకుండ ఉండలేకపోయింది రజనీ.

ఎప్పటిలాగే తలార స్నానం చేసి, నీలిరంగు జరీ చీర కట్టుకుని, పూల బుట్టతో గుడిలోకి అడుగు పెట్టిన ఆమెకి అతను ఎదురుగా తనకోసమే చూస్తున్నట్టు, గబగబా ఎదురొచ్చి, 'రజనీ గారు, మీతో కాస్త మాట్లాడాలి. అలా అశ్వత్థ వృక్షం కింద కూర్చుందాం రండి,' అభ్యర్థనగా అడిగాడు.

తల ఊపింది రజనీ.

అతను ఏం మాట్లాడుతాడా? అని ఆలోచిస్తూ, సిమెంట్ బెంచీ పై అతనికి కాస్త దూరంలో కూర్చుంది రజని.

'రజనీగారు, మీతో ఒక విషయం మాట్లాడాలని చాలా రోజులుగా అనుకుంటున్నాను,' తటపటాయిస్తూ అడిగాడు అతను.

'చెప్పండి అన్నట్టుగా చూసింది రజని.

అతను ఇంకా తటపటాయిస్తుంటె, 'సూర్యకిరణ్ గారు, ఫర్వాలేదు అడగండి,' అంది.

'ఏంలేదు రజనీ గారు, మన ఇద్దరి జీవితాలు ఇంచుమించి ఒకలాగె ఉన్నాయి. మనం ఒంటరిగానే ఈ జీవిత పోరాటాన్ని సాగిస్తున్నవాళ్ళమే. ఆడమగ నిష్కల్మషమయిన స్నేహాన్ని కూడా ఈ సమాజం ఎన్ని యుగాలయినా అర్థం చేసుకోక అభాండాలు వెస్తూనే ఉంటుంది.

వయసు ఏదయినా రాళ్ళు రువ్వడం వాళ్ళకలవాటు. అందుకని చాలారోజులుగా ఆలోచించి ఒక నిర్ణయానికొచ్చాను. మీకు ఇష్టమయితే, మీరు ఒప్పుకుంటే మిమ్మల్ని పెళ్ళిచేసుకొవాలనుక్కుంటున్నాను.'

ఒక్కసారిగా అవాక్కయిపోయింది రజనీ. తేరుకోడానికి కొన్ని నిముషాలు పట్టింది. 'మీరేం మాట్లాడుతున్నారో నాకర్థం కావడం లేదు. ఇప్పుడు, ఈవయసులో పెళ్ళేంటి?' అంది రజని.

'మనం ఆశలతోనో, కోర్కెలతోనో పెళ్ళి చెసుకోవడం లేదు. జీవిత కాలం మంచి స్నేహితులుగా, ఒకరికొకరు తోడుగా నీడగా ఉ ఒడడానికి మాత్రమే పెళ్ళి అనె ఒక లైసెన్స్. మీరు తోడుగా ఉంటే ఇంకా కొన్ని మంచిపనులు చెయగలుగాతాననే ధైర్యం. మీ తోడు నాకు చాలా అవసరం అనిపిస్చింది. ఇద్దరం కలిసి వృద్ధాశ్రమాలకు, అనాధ శరణాలయాలకు మన చేతనయినంత సహాయ సహకారాలు అందించడానికి సేవా కార్యక్రమాలను చేయడానికి మీ తోడు చాల అవసరం అని నాకు అనిపించింది. మీరు సమయం తీసుకుని బాగా ఆలోచించి ఒక నిర్ణయానికి రండి. ఇప్పుడే చెప్పనవసరం లేదు. దయచేసి నన్ను అర్థం చేసుకుంటారని భావిస్తున్నాను.' అతను గుక్కతిప్పుకోకుండా చెప్పి రజని వేపు చూశాడు.

అయోమయంగా చూస్తున్న ఆమెకి, 'మీరు టెన్షన్ పడొద్దు. నిదానంగా ఆలోచించింతర్వాతే చెప్పండి మీ నిర్ణయం. రండి వెళ్దాం.'అంటూ లేచాడతను.

ఆలోచిస్తూనే ఇంటి తాళం తీసిన ఆమెకు నిశ్శబ్దంగా, బోసిపోయిన, తన జీవితంలా స్తబ్ధుగా ఒంటరితనంతో కొట్టుమిట్టాడుతున్న తన మనసులా శూన్యంగా తోచింది. అలసటగా మంచంపై వాలిపోయిన రజనీకి ఆలోచనల అలలు చుట్టుముడుతూంటే కళ్ళు మూసుకుంది. అతని మాటల తరంగాలు అంతరంగంలో రింగుమంటుంటే అతను చెప్పింది నిజమే అని మనసు అంగీకరిస్తూంటే, కాదు కాదు అని అంతరాత్మ ఘోషిస్తుంటే, పిల్లలకు ఏంచెప్పాలి? వాళ్ళముందు ఈ విషయం ఎలా తీసుకురావాలి? తనకంత ధైర్యం ఉందా? 'జీవితంలో అన్నీ కష్టాలే అనుభవించావు. ఏం సుఖపడ్డావు గనక? చిన్నతనంలో తండ్రి మాటలకు మనసులో శూలం దిగింది. పెళ్ళైన తర్వాత తన భర్త ప్రవర్తన మాటల తూటాలతో గునపాలు దిగాయి. పోనీ పిల్లలవల్ల ఏమయినా మనశ్శాంతి ఉందా అంటే అదీలేదు. ఇంకా ఎంతకాలం అందరికీ భయపడుతూ, బాధపడుతూ, నిన్ను నీవు కొవ్వొత్తిలా కాల్చుకుని కరిగిపోతావు? బానిసబ్రతుకునుంచి బయటపడి సూర్యకిరణ్ మాటనామోదించి ఈ మిగిలిన కాస్త జీవితమయినా సంతోషంగా ఉండు.' అంటూ హృదయం హెచ్చరిస్తూంది. అంతరాత్మ మాత్రం నీవు పుట్టిపెరిగిన సంస్కృతి, ఆచారవ్యవహారాలు తుంగలో తొక్కుతావా? సమాజానికి ఎం సమాధానం చెపుతావు? అంటూ భయపెడుతూంది. ఎటూ తేల్చుకోలేని మానసిక సంఘర్షణ, అంతర్మధనం తో వారం రోజులు గడిచిపోయాయి.

సంక్రాంతి పండుగ రానే వచ్చింది. ముగ్గురు పిల్లలూ ఫోన్ చేసి వస్తామని చెప్పారు. అన్నట్టుగానె వచ్చారు. మూడురోజుల హడావుడి ముగిసిన తర్వాత రజని మెల్లిగా సూర్యకిరణ్ ప్రస్తావన తీసుకొచ్చింది. అది వినగానె ముగ్గురు పిల్లలూ అగ్గిమీద గుగ్గిలం అయిపోయారు. 'నీకీ వయసులో పెళ్ళికావాల్సి వచ్చిందా?' అని హేళనగా అడిగారు. 'మేం తలెత్తుకుని తిరగడం నీకిష్టం లేదా? ఈ నికృష్టమయిన పని చేసే బదులు, బండెడు రాళ్ళుకట్టుకుని భావిలో దూకు,' అంటూ నానా ధుర్భాషలాడి వెళ్ళిపోయారు.

వాళ్ళమాటలకు మనసు విలవిలలాడిపోయింది. హృదయవిదారకంగా ఆక్రోశించింది.

ఎలాగో ఒకలాగా మనసును అదుపులో పెట్టుకుంటూ, ఆత్మావలోకనం చేసుకుంటూ ఆలోచించిన కొద్దీ క్రమంగా ఒక పది రోజులకు గానీ మనసు స్తిమితపడలేదు. ఇవన్నీ ప్రేమ సంకెళు ౹ కావు తెంచుకోకపోవడానికి. ఇనుపసంకెళ్ళు. ఎంత ప్రేమించినా అవి బిగుసుకుంటే నరకమే కానీ, ప్రేమ, ప్రశాంతత వెదికినా దొరకదు. 'నీకు ఓపిక ఉన్నంత వరకు చాకిరీ చెయించుకుంటారు.

ఆతర్వాత వృద్ధాశ్రమమనే కారాగార శిక్ష విధిస్తారు. ఇప్పతటికయినా నిన్ను నీవు కాపాడుకో. ఈ ఊబిలోంచి బయటపడు ఈ శృంఖలాలు తెంచుకుని పారిపో! హృదయం ఘోష వినలేక, ఎట్టకేలకు ఒక నిర్ణయానికి వచ్చిన రజని ఆరాత్రి కంటినిండా నిద్రపోయింది. మర్నాడు ఉదయం ఎంతో హుషారుగా లేచి, తలార స్నానం చేసి మెరూన్ జరీ అంచు ఉన్న పసుపుపచ్చ పట్టుచీర కట్టుకుని, బుట్టనిండా పువ్వుల్తో గుడిలోకడుగు పెట్టింది. ఆమె కళ్ళు ఆత్రుతగా వెతికాయతనికోసం. దూరంగా, తెల్లని పైజామా, జుబ్బాతో శాంతిదూతలా వస్తూ కనిపించాడు సూర్యకిరణ్. తనను చూడగానే, తన చీకటి జీవితంలో ప్రవేశించిన వెలుగు రేఖలా, చిరునవ్వు నవ్వాడు.

'ఎంతో మానసిక సంఘర్షణతర్వాత మీరు చెప్పింది సబబే అనిపించి నిర్ణయం తీసుకున్నాను. మీతో జీవితం పంచుకోడానికి నాకు అంగీకారమే,' అంటూన్న రజనీ వెపు మెరుస్తూన్న కళ్ళతో చూస్తూ, 'ధన్యుణ్ణి రజనీ గారు. చాలా థాంక్స్,'అంటూ ఆనందంతో ముఖం వెలిగి పోతూంటే ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుంటూ, 'ఈ స్నేహహస్తం నాకందించినదుకు జీవితాంతం ఋణపడి ఉంటాను. మీ సున్నితమయిన మనసుకు ఏ కష్టం కలిగించను. జీవితాంతం మనం మంచి మిత్రులం,' అంటున్న సూర్యకిరణ్ మాటలకు, ఇన్నాళ్ళూ కరడుగట్టిన బాధకరిగి చిరుజల్లు కురిసినట్టుగా, రజనీ కళ్ళనుండి ఆనదభాష్పాలు జాలువారి అతని పాదాలను అభిషేకించాయి. దేవుడు ఆశీర్వదిస్తున్నట్టుగా గుడి గంటలు మ్రోగాయి. పైనుండి అప్సిని దేవతలు అక్షింతలు చల్లినట్టు చిరుగాలికి ఊగిన చెట్టు పారిజాతం పువ్వులను వాళ్ళిద్దరి తలపై తలంబ్రాలుగా కురిపించింది.

# అప్పుడప్పుడు

రవి కిషోర్ పెంట్రాల, లాంగ్లీ, లండన్!

క్షణాల సమూహపు ప్రవాహాన్ని ఎదురీది
కొన్ని కొన్ని మజిలీల దగ్గరకు మళ్ళీ చేరాలని
మార్పుచేర్పులేవో చెయ్యాలనిగాదుగాని
ఇంకొన్నిసార్లా మధురిమల్ని తనివితీరా ఆస్వాదించాలని!

మళ్ళీ చిన్న పాపాయినయిపోతె బాగుండని
ఉయ్యలతొట్లో ఊగాలనో గుర్రుబెట్టి తొంగోవాలనోగాదుగాని
కేరింతలకు అమ్మ నవ్వే నవ్వులు ఇంకోసారి చూడాలని
తప్పటడుగులేస్తూ నాన్నవ్రేలుబట్టి మరొకసారి నడవాలని!

ఇంకోసారి పిల్లాడై బడికెళ్ళగలిగితే బాగుండని
కుర్రాడై బాధ్యతలు తప్పించుకోవడానికిగాదుగాని
చెట్టుకు పుట్టకొకరై జీనవ ప్రవాహాన్నీదుతున్న
స్కూలు దోస్తులతో కొంచెమెక్కువ సమయం గడపాలని!

మళ్ళీ టీనేజరై కాలేజికి వెళ్ళగలిగితే బాగుండని
కొంటెకోణంగి పనులేవో చేద్దామనిగాదుగాని
ఎంతందమైన ఊహల ప్రపంచంలో విహరించానో
ఇంకొక్కసారి తనివితీరా చూసుకోవాలని!

మొదటి ఉద్యోగపు నెలకి వెళ్ళగలిగితే బాగుండని
ఏదో తక్కువ పనులతో సరిపెట్టెయ్యొచ్చనిగాదుగాని
మొదటి సంపాదన పొందినరోజుటి ఆనందం
ఇంకొక్కసారి అనుభవంలోకి తెచ్చుకోవాలని!

పిల్లలు ఇంకొన్ని రోజులు పసిపాపల్లాగుంటేనె బాగుండని
తొందరగా పెరిగేస్తున్నారనిగాదుగాన
బుడి నడకల బుడతలైతె
ఇంకొంచెం ఎక్కువ రోజులు వాళ్ళతో ఆడుకోవచ్చని!

# అమ్మ భాష

వేముల ప్రేమలత, హైదరాబాద్.

ఏమని వర్ణించనూ.. అమ్మ భాష తెలుగు కమ్మనైన భాషను

ఉగ్గు పాల తేనె రంగరించినట్టి తీయనైన భాష

దేశ భాషలందు తెలుగు లెస్స అని రాయలవారు నుడివిన భాష

ప్రపంచంలోని మేధావులంతా మెచ్చిన భాష

పలు భాషల కవులు ముక్త కంఠంతో పొగిడిన భాష

కవిత్రయం ఘంటంలో, శ్రీనాథుని రచనల్లో

కూచిపూడి నృత్యంలో, త్యాగరాయ కీర్తనల్లో

అల్లూరి దేశభక్తిలో, పొట్టి శ్రీరాముల త్యాగ నిరతిలో

కాకతీయుల పౌరుషంలో, వేమన పద్యాల్లో

అన్నమయ్య కీర్తనల్లో,

కందుకూరి,చిలకమర్తి రచనల్లో

గిడుగు భాషా సేవలో, కాళోజీ కవితల్లో

ఎంకి పాటల్లో, సంక్రాంతి గొబ్బెమ్మల్లో

విశ్వనాథ రామాయణ కల్పవృక్షంలో

సినారే జ్ఞానపీఠ విశ్వంభర లో

అచ్చ తెలుగు తొణకిసలాడేను

అమ్మానాన్న పిలుపులోని మాధుర్యం

అక్కా చెల్లెళ్ళ అనురాగం తెలుగు

చదువులకోసం పరాయి భాష నేర్చినా

ఏ దేశానికి వెళ్ళినా అమ్మ భాష తెలుగు

కమ్మనైన భాషను వీడకుము.





# ఆక్రోశం అర్థం చేసుకోరూ..

డా. రూపేష్ ఆదిమూలం

అర్ధరాత్రి మెలుకువ వచ్చి అటు ఇటు దొర్లుతున్నాడు రంగారావు. నిద్ర రావటం లేదు. చికాకుగా ఉంది. అలవాటుగామొబైల్ చేతిలో తీసుకుని, వాట్సాప్ ఓపెన్ చేసి చూస్తూ ఉంటే ఫార్వార్డ్ అయిన ఓ కథ కనపడింది. కథ చదవటంమొదలెట్టి, నిద్రపట్టక అటు ఇటూ దొర్లుతూ, ఈ కథ చదువుతూ అందులో లీనమయ్యాడు. కథ కదిలిస్తుంటే పూర్తిగాచదివాడు. ఒక యుద్ధంలో పాల్గొని , తరువాత ఆ యుద్ధం తాలూకు భయానక అనుభవాలు వెంటాడుతుంటే , పేషంట్గా మారిన ఒక సైనికుడి గతం గురించి తెలుసుకుని, చలించిపోయిన ఓ యువ డాక్టర్ కథ అది.

ఒక పేషంట్ గురించి అంతగా చలించిపోయిన ఆ యువ డాక్టర్ సున్నిత మనస్తత్వానికి కదిలిపోయాడు రంగారావు. ఎందరో సైకిక్ పేషంట్లకు భయానకమైన అనుభవాల గతం ఉంటుంది అని, తన సైకియాట్రిస్ట్ డాక్టర్ ఫ్రెండ్ చెపితేవిన్నాడు."కానీ రోజూ ఎందరో పేషంట్లు వస్తుంటే, ఈ పేషంట్ గతం మాత్రమే ఎందుకు ఈ డాక్టర్ని ఆకర్షించింది? ఈపేషంట్ ప్రత్యేకత ఏమిటి? కేవలం అతని కళ్లేనా? అతని అనుభవాలకి కనెక్ట్ కావటానికి ఈ డాక్టర్ నేపధ్యం ఏమిటి? ఈపేషంట్ అంతర్మధనం అర్థం చేసుకోవటానికి ప్రయత్నించడం కంటే , అతని పరిస్థితులు , ఇతర రాజకీయ , సామాజిక కారణాలపై ఎందుకు ఆ డాక్టర్ ఎక్కువ ఆలోచించాడు? అలాఆలోచించడానికి ఆ డాక్టర్ ని తన జీవితంలో ప్రేరేపించిన సంఘటనలు ఏమిటి? చిన్నతనంలో ఉన్నఎటువంటి సామాజిక, రాజకీయ పరిస్థితులు ప్రభావం చూపి , ఈ డాక్టర్ని పేషంట్ మానసిక విశ్లేషణ కంటే , అతని బాహ్యపరిస్థితులపై ఎక్కువ డైవర్ట్ అయిపోయేలా చేశాయి?

"ఇలా ఆలోచిస్తుంటే నిద్ర పట్టలేదు. ఇంతలో తన శ్రీమతి నీలకిమెలుకువ వచ్చి ఏంటి నిద్రపట్టలేదా! అని అడిగింది. వెంటనే తన ఆలోచనల్ని ఏకరువు పెట్టాడు! అవి వినే సమయంకూడా లేక నిద్రలోకి జారుకుంది. అయినా తన మానాన చెప్పుకుంటూ తన వ్యధ వ్యక్తం చేశాడు. ఏ సమాధానంలేకపోవడంతో, తట్టి చూశాడు. గాఢనిద్రలో ఉంది .తన ఆలోచనలపై ఏమాత్రం గౌరవం లేని భార్యను తిట్టుకుంటూ, ఇలా ఆలోచిస్తూ రాత్రంతా గడిపేసి, తెల్లవారు జామున గాఢ నిద్రలోకి జారుకున్నాడు రంగారావు.

రంగారావుకి తను చేస్తున్న పని సంతృప్తి ఇవ్వటం లేదు. విదేశాలలో బాగ సంపాదిస్తున్నా, అనుకూలవతి అయిన భార్యఉన్నా అతనికి తృప్తి లేదు. రోజూ పేపర్ లో చూసే వార్తలు అతనిలో ఎంతో అలజడి కలిగిస్తున్నాయి. పని అతనికి తృప్తిఇవ్వటం లేదు. కెరీర్ లో ఇంకా సాధించడానికి ఏమీ లేదు. రోజూ నిద్రలేవటం, పని చూసుకోవటం, పెళ్లాం పిల్లలతోహాలిడేస్, అంతా ఒక బోర్ కొడుతోంది. దానికి తోడు మధ్య వయస్సులో వచ్చే రోగాలు. ఈ మధ్యనే అమ్మా, నాన్న కాలంచేశారు. వాళ్లు ఉన్నప్పుడు ఏదో ధైర్యం ఉండేది. ఇప్పుడు ఒంటరి వాడిని అనే ఫీలింగ్. ఏమిటీ జీవితం, దీనికి ఆది, అంతం ఎక్కడ? మనిషి జీవితానికి పరమార్థం ఏమిటి? ఇలా ఎన్నో ప్రశ్నలు ఇబ్బంది పెడుతుంటే కాస్త వేదాంతం, కాస్తకమ్యూనిజం తెలుసుకోవటం మొదలెట్టాడు. అవి అర్థం అయినట్టే ఉండి అర్థం

కాకుండా తికమక పెడుతున్నాయి. తనకు కలిగే కంఫ్యూషన్ కి తనే ఆశ్చర్యపోయి, ఇతరులకి అది అంటిద్దామని చూస్తే, ఎవ్వరికీ ఓపిక లేదు.అందరూ సమాజం గురించి, లేదా తన గురించి తాను తెలుసుకోవాలనే తపన లేని వాళ్లే. ఎప్పుడూడబ్బు, డబ్బు లేదా వినోదాలు. పైగా పెద్ద బోరింగ్ క్యారక్టర్ అని తనకి ఓ ట్యాగ్ లైన్ తగిలించారు. తన తపనచర్చించడానికి, వినడానికి ఎవ్వరూ లేరు. చివరకు భార్య నీల కూడా! తట్టుకోలేక పోతున్నాడు. ఏదో కోప , చిరాకు ..ఈమధ్య బాస్ చేత ఓ హెచ్చరిక కూడా చవిచూశాడు.

"బారుడు పొద్దెక్కినా ఈ మొద్దు నిద్ర ఏమిటి? లేవండి అని అంటూ శ్రీమతి గట్టిగా అరుస్తూ ఉంటే మెలుకువ వచ్చిందిరంగారావుకి.

ఉలిక్కి పడుతూ వాచీ చూసుకుంటే

ఎనిమిది దాటింది. గుండె గుభేల్ మంది. తొమ్మిందింటికల్లా ఒక మీటింగ్ లోఉండాలి. సుమారు గంట సేపు డ్రైవింగ్ ఉంది. నిద్రమత్తు వదిలి కంగారుగా బాత్రూం కి పరిగెత్తాడు.అందులో తాపీగాస్నానం చేస్తున్న పుత్ర రత్నం! ఇంకో బాత్రూంలో కూతురు! "ఎవడూ టైంకి రడీ అవ్వడు ! ఉదయాన్నే లేచి రడీ అయ్యిచదువుకు చావండి" అంటే ఒక్కడూ వినడు అని కయ్యిన రంకెలేస్తూ, బ్రేక్ఫాస్ట్ తిందామని వెళితే పిల్లల బాక్సులు సిద్ధంచేస్తూ తాపీగా కనపడింది ఇల్లాలు. వచ్చే చిరాకును అణుచుకుంచూ, బ్రేక్ఫాస్ట్ పెట్టుకుంటూ, కాఫీలో సుగర్ కై చూస్తే అదికనపడక ,"నీలా సుగ్గర్ ఎక్కడ " అని అరిచాడు? సమాధానం లేదు! "ఏయ్ నిన్నే సుగర్ ఎక్కడ?" వినపడదా అని గట్టిగా అరిచాడు .

"ఉదయాన్నే ఏంటండీ ఆ అరుపులు ! అక్కడే ఉంటది చూడండి"

"ఎక్కడ ?"

"ఆ కప్ బోర్డ్ లో "

"ఉంటే ఎందుకడుగుతాను , తొందరగా చెప్పు."

"పిల్లలు మిల్క్ లోకి వాడి ఎక్కడైనా పెట్టారేమో !"

"అసలే లేట్ అయిపోతుంటే ఏంటి ఈ గోల? టైంకి ఏదీ దొరకదు! పాడు కొంప! ఒక పద్ధతి , పాడు లేదు .." పిల్లల్ని గొంతు చించు కుంటూ అరచినా కొంచెం అయినా సమాధానం లేదు!

పెద్దగా అరుస్తూ వంటగది అంతా చిందర వందరగా వెతికేస్తూ, ఆ మూల టోస్టర్ పక్కన వెతికితే అక్కడ కనపడింది ! కంగారుగా ఓపేన్ చెయ్యాపోతే అదీ ఓ పట్టాన రాలేదు. టైం అయిపోతోంది! చిటపట లాడుతూ మొత్తానికి ఓపెన్ చేసికాఫీ తాగాను అనిపించి, బ్రేక్ఫాస్ట్ నోట్లో కుక్కుకుని , పరిగెత్తి అప్పుడే ఖాళీ అయిన బాత్రూం లో దూరాడు. ఆఘమేఘాలమీద స్నానం చేసి బట్టలు వేసుకుంటుంటే నీల అరవటం వినపడుతోంది.

"ఇల్లంతా చిందరవందర చేశారు! రాత్రంతా మేల్కొని అడ్డమైన వన్నీ చదవటం, లేని పోని విషయాలు గురించిఆలోచించి మనసు పాడు చేసుకోవటం! మా మీద పడి అరవటం!

"మీ కంట్రోల్ లో లేని విషయాల్ని గురించి ఆలోచించడం, కంట్రోల్ లో ఉన్న వాటిని నాశనం చేసుకోవటం" బయట విషయాలు ఆలోచించే ముందు, ముందు మీగురించి ఆలోచించుకోండి. ఎన్ని సార్లు చెప్పినా వినరు ! రోజూ ఇదో సంత !"

ఆఫీస్ కి వెళ్లే తొందరలో, గొడవపెట్టుకునే మూడ్ లో లేడు . కానీ కారెక్కిన తరువాత మళ్లీ ఆ డాక్టర్ గుర్తుకు వచ్చింది. అంతలోనే పెళ్లాం అన్న మాటలూ చెవుల్లో రింగు మంటున్నాయి.

"మీ కంట్రోల్ లో లేని విషయాల్ని గురించి ఆలోచించడం, కంట్రోల్ లో ఉన్న వాటిని నాశనం చేసుకోవటం".బయటవిషయాలు ఆలోచించే ముందు, ముందు మీగురించి

ఆలోచించుకోండి. ఎన్ని సార్లు చెప్పినా వినరు ! రోజూ ఇదో సంత !"

# ఆలోచనా ఫలితం

**శ్రీమతి మంజీత కుమార్, బెంగళూరు**

"ఏవండి వంట చేసి పెట్టాను, సాయంత్రానికి కావాల్సిన టీ కూడా ఫ్లాస్క్ లో పోసిపెట్టాను. నేను రావడం ఆలస్యమైతే కాస్త అన్నం కుక్కర్లో పెట్టేయండి. ఇవాళ మీటింగ్ ఉందని చెప్పాను కదా. ప్లీజ్" వసుధ చెబుతూనే గబగబా ఆఫీసుకు తయారవుతోంది.

"చూడు ఈ వంటపనులు నాకు అంటగట్టకు. వేళగాని వేళ మీటింగ్స్ గీటింగ్స్ ఏమిటి, మాకు తెలియవా ఏంటీ. ఆడక్కలందరూ కూర్చుని చీరల బేరాలు చేయడమేనా మీ మీటింగ్" భర్త సందేశ్ మాటలకు కోపం వచ్చినా .. సమయం ఓపిక అస్సలూ లేక బస్సు వేళ కావడంతో పరుగు పరుగున ఇంటి నుంచి బయటపడింది.

బస్టాప్లో బస్సు కోసం వసుధ పడిగాపులు కాస్తుంటే .. ఆమె కోసం పడిగాపులు కాస్తున్న ఓ కామపిశాచి పళ్లు ఇకిలించాడు. చూసిచూడనట్టు ఊరుకుని బస్సు రాగానే తోసుకుంటూ ఎలాగోలా బస్సులో శరీరాన్ని చేర్చింది. కూర్చుందామంటే ఒక్క సీటు ఖాళీలేదు. ఒక మూలకు నిలబడగానే ... ఎక్కడి నుంచి వచ్చాడో మరో కామాంధుడు తనను కావాలనే అంటుకుని అదేదో బస్సు తప్పు అన్నట్టు ముఖంపెట్టాడు. ఇవన్నీ రోజూ చూస్తున్న బాగోతాలే అయినా ఒక్కోసారి ఒళ్లు మండిపోతుంది. కానీ ఏమీ చేయలేక అక్కడి నుంచి

కాస్త ముందుకొచ్చి నిలబడింది. సీటు దొరికే భాగ్యం ఎలాగూ లేదు, కనీసం ప్రశాంతంగా నిలబడదామన్నా అదీ చేయనివ్వరు కదా అనుకుంటూ బయటకు చూడసాగింది. టూ వీలర్ కొనుక్కుంటే సమయం ఆదా అవుతుంది, ఈ మగకుక్కల బాధ ఉండదు అని ఎన్నోసార్లు అనుకుంది. కానీ తాను కష్టపడి సంపాదించిన డబ్బును భర్త తన దగ్గర పెట్టుకోవడం తనకే పదో పాతికో ఇవ్వడం గుర్తొచ్చింది. ఈలోగా తన బస్టాపు రాగానే దిగిపోయింది.

మూడు బస్సులు మార్చి .. గంటన్నర ప్రయాణం తర్వాత ఆఫీసుకు చేరింది. ఆరు నిమిషాలు ఆలస్యమయ్యిందని అరగంట క్లాసు పీకాడు బాసు. ఉస్సూరుమంది ప్రాణం. ఎండాకాలం పైగా అంతసేపు ప్రయాణం చేసి రావడంతో ఒళ్లంతా చెమట, అదీ కాక తనకు నెలసరి తొలిరోజు. విపరీతమైన కడుపునొప్పి, కాళ్లు లాగడం. సెలవు పెడదామంటే నెలనెలా పెట్టలేదు కాబట్టి … శక్తినంతా కూడదీసుకుని వచ్చింది. కాస్త బాత్రూమ్కు వెళదామని లేచింది. అంతే ప్రత్యక్షమయ్యాడు మేనేజర్.

"రావడమే అరగంట లేటు పైగా రాగానే మేకప్ కోసం మళ్లీ రెస్ట్ రూములకు ఉరుకులు" అని అనడంతో లాగిపెట్టి ఒక్కటి ఇవ్వాలనిపించింది. కానీ ఇవ్వలేదు కాబట్టి మౌనంగా తన సీటులో కూలబడింది. మెషీనులా పనిచూస్తూ ఉండిపోయింది. ఆఫీసు పని, మీటింగ్ పూర్తయ్యేకే సరికి రాత్రి తొమ్మిది కావస్తోంది. నీరసం ముంచుకొచ్చింది, మూడు బస్సులు మార్చి ఇంటికెళ్లాలి అన్న ఆలోచనే ఏడుపొచ్చింది… పైగా రాత్రి వేళల్లో మృగాళ్ల బాధ మరింత ఎక్కువ. ఆటోలో వెళదామా అంటే నెలాఖరుకు లెక్కలు తప్పితే మొగుడితో అదో తలనొప్పి. ఎలాగోలా ఓపిక చేసుకుని గట్టిగా ఊపిరి పీల్చుకుని .. సాహసయాత్రకు బయల్దేరింది. మొత్తానికి కామరక్కసులను తప్పించుకుంటూ … మానప్రాణాలను కాపాడుకుంటూ రెండుగంటల ప్రయాణం తర్వాత అలసిసొలసి ఇంటికి చేరింది.

"మరీ ఇంత ఆలస్యమైతే ఎలా, ఆకలేస్తోంది త్వరగా అన్నం పెట్టు" భర్త ఆదేశాలివ్వడంతో సందేశ్ అన్నం వండలేదని అర్థమై, వాదించి దండగని తెల్సి నోరు మూసుకుని, కాళ్లు చేతులు కడుక్కుని వంటగదిలోకి వెళ్లింది. సింకు నిండా గిన్నెలు తన రాక కోసం ఎదురుచూస్తున్నాయి. టీ కప్పు కూడా కడగకుండా .. కనీసం ఎండిపోకుండా నీళ్లు కూడా పోయకుండా పెట్టిన భర్తను ఏమనాలో తోచలేదు. చకచకా బియ్యం పెట్టేసి …. గిన్నెలను తోమేసింది. పనిమనిషిని పెట్టుకుంటా అని భర్తను అడిగినా …" ఇద్దరు మనుషుల పని కూడా నువ్వు చేయలేవా, మరీ ఇంత బద్ధకమా " అని తిట్టడం జ్ఞాపకం వచ్చి, అడగడం మానేసింది. రోజూ ఇదే తంతు. కానీ ఇవాళ మీటింగ్ కావడంతో మరింత ఆలస్యం. కేవలం వంట చేయడానికి, శరీర సుఖాలు ఇవ్వడానికే తాను ఉందా అన్న అసహనం వసుధలో పెరిగిపోసాగింది.

హైదరాబాద్లోని కొత్తపేటలో ఆరేళ్లుగా సందేశ్, వసుధ ఒక అపార్ట్మెంట్లోని ఫ్లాట్లో కాపురం ఉంటున్నారు. పిల్లలు లేరు, పుట్టే అవకాశాలు తక్కువే అని డాక్టర్లు తేల్చేశారు. పెళ్లైన రెండేళ్లలో ఆ ఉద్యోగం ఈ ఉద్యోగం అంటూ రకరకాల ఉద్యోగాలు చేసి ఏవో వంకలు పెట్టి మానేసే భర్త సంగతి అర్థమైన వసుధ తానే ఉద్యోగంలో చేరింది. ఇప్పుడు ఇల్లు మొత్తం తానే చూసుకుంటోంది. భర్త ఉదయం నుంచి రాత్రి వరకూ సోఫాలో కూర్చుని టివికి అంకితమై దేశ రాజకీయాల గురించి, అంతర్జాతీయ ఆర్థిక అవసరాల గురించి సెల్ ఫోన్లో సందేశాలిస్తుంటే … తాను అన్నీ వేళకు అమరుస్తుంది. ఏదైనా ఒక్కటి లేకున్నా భర్త చేసే యాగీ వసుధకు కొత్తేమీ కాదు. కనీసం టీ కూడా పెట్టకుండా, వసుధకు ఆఫీసులో ఆలస్యమైనా అన్నం వండకుండా ఉండడం ఒక ఎత్తైతే .. ఒక్కోసారి వసుధను అనుమానిస్తూ అవహేళన చేస్తూ మాట్లాడడం మరో ఎత్తు. అసలు ఏమిటి ఈ జీవితం ఎందుకు ఈ వెట్టి చాకిరి అని అనిపించినా … వివాహ బంధానికి విలువనిస్తూ … డబ్బు లేనిదే కడుపు నిండదన్న నిజాన్ని జీర్ణించుకుంటూ .. రోజులు గడుపుతోంది.

అటు రోడ్డు పై ఇటు ఆఫీసులో మరోవైపు ఇంట్లో .. వసుధకు మగజాతిపైనే విరక్తి కలిగిపోయింది. తనకెప్పుడు విముక్తి లభిస్తుందా అని మదనపడిపోసాగింది. ఈ సమస్యకు పరిష్కారం చూపాలనుకుంది. తనలాగా మరెంతమంది ఉన్నారోనని ఆలోచనలో పడింది. ఏదైనా చేయాలని మెదడుకు పనిచెప్పింది. ఉదయం, సాయంత్రం బస్సు ప్రయాణం దాదాపు నాలుగు గంటలు. ఈ విలువైన సమయాన్ని తన కోసం, తోటి ఆడవారి కోసం ఉపయోగపడేలా చేయాలనుకుంది. బస్టాపులో వేచి ఉన్నప్పుడే సామాజిక న్యాయం అంటూ సమాజంలో పాతుకుపోయిన పద్ధతులు, మహిళలపై జరుగుతున్న దాడులు, మగవారు చలాయిస్తున్న ఆధిపత్యం, ఆడవారిపై ఉన్న చిన్నచూపు .. ఇలా వివిధ అంశాలపై సోషల్ మీడియాలో చిన్న చిన్న ఆడియో మెసేజులు రికార్డు చేసి పెట్టడం మొదలుపెట్టింది. నెలరోజుల్లోనే ఆ చిరు ఆడియోలకు విపరీతమైన పేరు వచ్చింది. ఎవరు ఆ బుల్లి సందేశాలను ఇస్తున్నారో తెలియకపోయినా … ఆ ఆడియోలలో ఉన్న సందేశాలు పెను మార్పులను తీసుకురాసాగాయి. ఆనోటా ఈ నోటా ఏ నోట విన్నా సామాజిక న్యాయం ఆడియో మెసేజుల గురించే జనం మాట్లాడుకోసాగారు. మగవారికి ఆడవారికి సమన్యాయం ఉండాలని, మహిళలు కూడా ఎందులోనూ తీసిపోరని .. కొన్ని కొన్ని సందర్భాల్లో పురుషులకన్నా ధీటుగా మగువలు రాణిస్తున్నారని ఉదాహరణలతో సహా చెప్పడం అందరినీ ఆలోచనలో పడేయసాగింది. మొదట్లో కేవలం మహిళలు మాత్రమే ఆ ఆడియో సందేశాలను వింటూ ఉండేవారు. కానీ అనతికాలంలోనే మగవారు కూడా ఇవి

వినడం మొదలయ్యింది. చాలామంది తాము చేసే చిరు తప్పులను తెల్సుకుని తమ జీవితాల్లో మార్పును తెచ్చుకోవడం ... ఆ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట చేయడం ఇంకొంతమందిలో స్ఫూర్తినింపింది. మెల్లిమెల్లిగా ఎంతోమంది వసుధను ఫాలో కావడం మొదలుపెట్టారు. చాలామంది మహిళలు తమకు ఈ ఆడియో మెసేజుల ద్వారా సాంత్వన లభిస్తోందని, తాము ఎవరికీ చెప్పుకోలేని సమస్యలను ఒక సోదరిగా వసుధ వినడం ఎంతో ఓదార్పుగా ఉంటోందని సందేశాలివ్వసాగారు. ఎక్కడైనా ఆడవారిపై అసభ్యంగా ప్రవర్తిస్తే ఒక్క మెసేజు పెడితే చాలు షీ టీమ్స్ వారి భరతం పట్టసాగాయి. గృహహింస, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, ఆఫీసులో ఉద్యోగిణులపై చులకన మాటలు, బస్టాపుల్లో చిల్లర వెధవలు .. ఇలా అన్నింటిపై దృష్టిపెట్టి వసుధ సందేశాలు ఇస్తుండడంతో చాలామందిలో మార్పు వచ్చింది. అయితే ఎక్కడా కూడా వసుధ తన పేరునుగానీ, ఫోటోను గానీ ఉపయోగించకపోవడంతో వసుధ గురించి ఎవ్వరికీ తెలియలేదు, ఆమె భర్తకు కూడా.

ఓరోజు యధావిధిగా ఇంటికి వెళ్లేసరికి భర్త టీ చేసి తన కోసం సిద్దంగా ఉంచడం వసుధకు ఆశ్చర్యమేసింది. ఎప్పటిలాగే మౌనంగా ఉండి గమనించసాగింది. రాత్రి భోజనాల తర్వాత వసుధ ఫోన్ మోగడంతో ... అది మాట్లాడేందుకు వెళ్లి వచ్చేసరికి సందేశ్ గిన్నెలను కడుగుతూ కనిపించాడు. ఎందుకు ఏమిటి అని ప్రశ్నించాలని వసుధకు అనిపించలేదు. గదిలోకి వెళ్లి కూర్చుంది. లోపలికి వచ్చిన భర్త ఆమె భుజంపై చేయి వేసి

"వసు .. కాసేపు నీతో మాట్లాడాలి. వినే ఓపిక ఉందా, అలసిపోయావా" అని సందేశ్ అనడంతో

"సరే" అని తలాడించి లేచి కూర్చుంది.

"వసుధ నన్ను క్షమించు, ఇన్ని రోజులు నిన్ను ఒక పనిమనిషిగా ... నా శరీర అవసరాలు తీర్చే ఓ బొమ్మగా భావించానే తప్ప నీ మనసు తెల్సుకోలేదు. నీకు కాస్త కూడా సహాయం చేయలేదు. ఇంట్లో బయటా నువ్వు కష్టపడుతున్నా ... నీ సంపాదనపై నేను బతుకుతున్నా కృతజ్ఞత చూపకుండా నిన్ను నానామాటలు అన్నాను. నాకు గుర్తుంది పెళ్లైన కొత్తలో గలగలా మాట్లాడేదానివి. ఇప్పుడు ఎప్పుడూ మౌనంగానే ఉంటున్నావు. కాదు నేనే నిన్ను మూగదాన్ని చేశాను. నా తప్పులు మన్నించు. భర్తగా ఇకపై నా బాధ్యతలు నెరవేరుస్తాను. ఉద్యోగ ప్రయత్నాలు ప్రారంభించాను, రెండు మూడు ఇంటర్వ్యూలు అటెండ్ చేశాను. ఈలోగా నీకు ఇంట్లో సహాయంగా ఉంటాను. వచ్చే నెల వెళ్లి ఒక బిడ్డను దత్తత తీసుకుందాం" అంటూ గుక్కతిప్పుకోకుండా మాట్లాడుతున్న భర్తను చూసి ఇవన్నీ తన ఆడియో మెసేజుల వల్ల వచ్చిన మార్పులని అర్థమయ్యింది వసుధకు.

"మీ ఇష్టం" అని చెప్పి పడుకోబోయింది.

"ఇంతకీ నేను ఎలా మారానో అడగవా?" భర్త ప్రశ్నకు "ఎలా" అని అడిగింది వసుధ.

"ఎవరో ఆడియో మెసేజుల ద్వారా సమాజంలో చాలా మార్పులను తీసుకొస్తున్నారు. నాలాంటి రాటుదేలిన రాక్షసులను కూడా మార్చేస్తున్నారు. ఏది మంచి ఏది చెడు, మహిళలను ఎలా చూడాలి, ఎలా గౌరవించాలి, భార్య విలువ ఏంటీ ఇలా ఒకటేమిటి ఎన్నో విషయాలు తెలుసా. వింటుంటే నేను ఎన్ని పొరపాట్లు చేశానో అర్థమయ్యింది. ఆమె ఎవరో గానీ నన్ను మార్చిన దేవత. నా కళ్లు తెరిపించింది" అంటూ చెప్పుకుంటూపోతున్న భర్తను తదేకంగా చూస్తుండిపోయింది.

తాను వెలిగించిన ఒక చిన్న జ్యోతి సమాజంలో కాంతి నింపడమే కాదు తన ఇంట కూడా వెలుగులు ప్రసరింపజేయడంతో చాలా ఏళ్ల తర్వాత హాయిగా నిద్దరోయింది.



# ఊగిసలాడే శ్వాస

**డా. బుద్ధవరపు నారాయణ మూర్తి**

(ఐసీయూ మగతంలో జీవుడి స్వగతం)

ఊపిరందక ఊగిసలాడే శ్వాస,
ఒళ్ళంతా ఓర్వలేని బాధ!
మూగమనసున మార్మోగే ఆక్రన్దన,
ఎదలోపల ఎనలేని ఆందోళన!

గుండెనిండా గుడికట్టిన గుబులు,
ఎవ్వరికీ చెప్పలేని దిగులు!
నిశ్శబ్దంగా నిట్టూర్చే మెషీన్లు,
ఎడతెగక గీపెట్టే అలారములు!

చుట్టూ చావుబతుకుల రేవు!
నాకిక 'ఆ'రోజులు వచ్చేట్టు లేవు..

వస్తున్నారు , పోతున్నారు, గంటకొకరు!
ఎవరికెవరు, ఎవరికెఱుక ?
నామరూపాలెవరివో !
ప్రారబ్ధాలెటువంటివో !

ఏయింట గుబులు నిండుకొన్నదో
ఏ ఇంటాయన సాగనంపేడో
ఏ ఇల్లాలు కంట తడిపెట్టిందో
ఏ పిల్లల కడుపుతరుక్కుపోతోందో!

ఇదేమిటయ్యా చిత్రం !
ఊపిరితియ్యడానికెప్పుడూ
లేనేలేదు ఇంత కష్టం!
ఊపిరి తీస్తున్నా..
అని కూడా తట్టలేదు,
ఇదివరకెన్నడూ ఇంగితం!

ఇదిగో, ఈ కొంచం ఊపిరి తెరిపిస్తే..
తననీ, పిల్లల్నీ కాస్త చూసొస్తే ..
పెద్దాడు కొంచం..
వాడో బడుద్ధాయి !
పెద్దాడు కొంచం
సెటిల్లయితే బాగుణ్ణు ,
తనకీనాకూ కాస్త హైరానా తగ్గేను !

"..వాకబు చేసింది నీ చిన్నమ్మ"
'నవ్వుతూ చెప్పింది
విసుగు తెలియని నర్సమ్మ ..'

నా చిన్నమ్మ !ఎప్పుడు చూస్తానో..
దాన్నో అయ్యకి కట్టబెడితే ..
నా గుండె బరువు తీరుతుంది ..

గుండె బరువంటేనూ..
ఇదిగో ఈ మెషీన్ తీసేసి
కాస్త నిండుగా గాలి పీల్చుకుంటే,
గుండె బరువు తగ్గుతుందేమో..

'సీపేపం'టున్నారు
మొహానికి కట్టేరు ..
ఇదేదో వెల్లుల్లి 'పోపే'సినట్టు ..
'సీపేపు' ట ?
ఇంత బిగుతుగావుంటే ఊపిరెలా అందేది ?

వీడెవడయ్యా నా ప్రాణానికి..
తియ్యొద్దంటాడు
కాదూకూడదంటాడు!
ఊపిరైనా తీయొద్దంటాడేమిటి?

ఇదిగో,
ఈ అలారమ్ మళ్ళీ ..
పెడబొబ్బలు మొదలెట్టిందీలోపు !
సరే మళ్ళీ బేరం మొదటికొచ్చింది..
ఇక నాగోడు నాదే !
ఇక నా మూగబాధ నాదే !

మధ్యమధ్య వాకబుచేస్తూ ,
డాక్టర్లూ నర్సులూ !

జాలి నిండిన

వాళ్ళ మొహాల్లో

అలజడి,

అలసట,

ఓటమి !!

అయ్యా , ఇక్కడ వీళ్ళంతానండీ ,

సాక్షాత్తూ

ఇహలోకదేవతలు !

సాక్షాత్తూ

ఇహలోక దేవతలు!

లేదా,

పరలోకదేవతలేమో ?

ఎక్కడున్నాను చెప్మా?

కలకాదు కదా, ఇది సిన్మా ?

సద్దుమణగదు రాత్రీపగలూ ఇక్కడ

మొద్దుబారింది మగతలో పడి

మది ఎక్కడ ?

కోవిదు కొద్దిగ కరుణించేనా, ఇటు !

కావడి అద్దరికి జేర్చేనా, అటు!

కోవిదు కొద్దిగ తెరిపిచ్చేనా, ఇటు!

కావడి అద్దరికిజేర్చేనా, అటు!

'వాడే' వున్నాడు ఎటు చేర్చినా ..

ఈ జీవుడి చేతుల్లో ఏముంది ఎటు చూసినా?



## కాలాయ తస్మై నమః

పరిమి కేదారనాథ్

పల్లవి:
నిద్దుర లేపే కాలం,
ఇరు రెప్పల కలయిక కాలం,
పుట్టే కోరిక
గిట్టే వరకు
మనిపై జీవిత కాలం,
చూసే ప్రకృతి కాలం,
కను చూడని వికృతి కాలం,
కదలని సూర్యుడు
కదిలే చంద్రుడు
కాలం మాయాజాలం,
ఆరు ఋతువులే
ఆరు రసములై
ఆకృతిదాల్చిన కాలం,
యుగాల నుంచి
షష్ఠి పూర్తి గా
గణిత భావమై కాలం,
కాలం
కాలకాలుని శూలం.
నేనే వసంతం,
ఈ ఉగాది నా సొంతం,
నాతో అనంతం,
ఈ యుగాలు ఆరంభం,
ఋతువులొచ్చేటి
శుక్ల పక్షాన
నాదు పిలుపు ప్రథమం,
క్రతువులన్నిటికిజి
ద్వితీయ మాసాన
వైశాఖమెంతో శుభదం,

శిశిరం చెరిపిన అందాలన్నీ
పూత పుప్పొడి లో పదిలం,
శిఖరం చివరన మావిచిగురులో
చైత్ర రాగాల కవనం,

రామ కథలు నవమిన,
పానకాలు తియ్యన,
దారులే అడవైనా,
ధైర్యమల్లే సాగుమా,

వేప పువ్వు వగరున,
తినగ తినగ తియ్యన,
చేయు చేయు పనియేదైనా
విజయమందు సుళువున,

నేనే గ్రీష్మం
నే నింపుకున్న ఉష్ణం,
మాసం జ్యేష్ఠం
ఆషాఢమంటే తృష్ణం,

రోళ్ళు పగిలేటి తాపం చెప్పే
చెట్టు నీడ స్వర్గం,
కాళ్ళు కాలేటి దాహం తీర్చే
ఇంటి చూరు అందం,
తాటి ముంజెలో
తేట నీరుని
తాగి చూడు నేస్తం,
లేత కొబ్బరి
తేనె ధారలో
సృష్టి ఎంత చిత్రం,

నేనే వర్షం
నే కురిసే వేళ హర్షం,
రూపం మేఘం,
నే మెరిసిపోయే శబ్దం,

శ్రావణాలలో రాగాలన్నీ
చినుకు పాడే వేదం,
కుండపోతగా నిండిన గుండెలో
మొదలపెట్టు సేద్యం,

శుక్రవారాల
శుభ్ర అందాల
పడతి పసిడి తేజం,

విఘ్నదేవుని
పండుగంటేనే
ప్రకృతింట లోకం,
నేనే శారదని,
శరదృతువు దేవతని,
ఏదీ నీరదని,
గగనమిపుడు అద్దమని,

జ్ఞాన వెన్నెలలు దర్శిస్తోంది,
ఆశ్వయుజ రాత్రి నేత్రం,
ధ్యాన పూర్ణిమలు అందించేలా,
కార్తీక జ్యోతి చంద్రం,
దీపావళిలోజి
పాత బాధలే
కాలిపోవు వైనం,

చీకటి నుండి
వెలుగు లోకి
నీ జీవితాలు పయనం,

నే నే హేమంతం
మంచు పూల వాసంతం,
వణికే చలి దేహం,
నిద్దురొదలని పంతం,

ఉక్కపోతైన కాలాలన్నీ,
ఉన్నికప్పు కథనం,
పుష్య మాసాన సంక్రాంతులలో
అరిసెలన్నీ అమృతము,
తెల్లవారితేజి
పల్లె ముంగిట
మగ్గులన్నీ సిద్ధం
ఉత్తరాయన
రవి సంక్రమణం
ఉత్తమగతి మార్గం,

నే నే శిశిరం
వృద్ధ నారి సదృశం,
ఆశా శకునం
ఆకురాలు సహజం,

మాఘ మాసాలు గంగ స్నానాలు,
శివుని లింగ రూపం,
పెళ్ళి పందిళ్ళు విందు విస్తళ్ళు,
కొత్త తరము కోసం,

సప్త వర్ణాల
జీవిత చిత్రం
ఆరు ఋతువులై గుప్తం,

సప్త రాగాల
కొమ్మల కోయిల
అనుభవాల గీతం

# కళ్ళు తెరవకు

అరవిందరావు

*కళ్ళు తెరవకు*
*ఒళ్ళు కదపకు*
*కల కరిగిపోతుంది*
*కథ చెరిగిపోతుంది*
*ఎమిటీ జీవితం? ఎందుకీ పరుగులు?*
*ఎండ తగిలిందనీ ఏరు పొంగిందనీ*
*బండ పగలిందనీ బీటువారిందనీ*
*ఎందుకీ దిగులు? ఏందుకీ జీవితం?*

*కాస్సేపు కూర్చుని కథలు  చెప్పుకుందాము*
*మదిలో మెదుల్తున్న కలలు విప్పుకుందాము*
*గడిచిపోతాయిలే దివారాత్రులు మనంలేకుండా*
*జరిగిపోతాయిలే చావు బ్రతుకులు గడువివ్వకుండా*

*నింగిపైని నీలిమబ్బుని వలువలుగా చుట్టుకుందాం*
*రా! మెరిసే చుక్కల్ని మాలగా చుట్టేద్దాం*
*ఈ ప్రపంచం ఎక్కడికీ పారిపోదు*
*ఈ విలువైన విశ్రాంతి మళ్ళీ మనకి చిక్కదు*

*మరిచిపోయిన దారులు వెతుక్కుందాం*
*మరువలేని స్మృతులు నెమరు వేసుకుందాం*
*జీవితరంగంలో జీర్ణించిన పాత్రలని*
*రంగుపూసి రంగం మీదకి తోలేద్దాం*
*కదిలిలేచామంటే కలవలేం మనం*
*కనులుతెరిచామంటే లేవలేం మనం*
*ఈ సంద్రానికి ఎదురీది దరిదాపుల దాగుంటే*
*జెండా నీకై ఎగిరేస్తాలే నేస్తం!*



# కొసరి వడ్డన

కౌండిన్య (రమేష్ కలవల)

"రండి రండి అల్లుడు గారు", అన్నారు మావగారు శశిధరం.
"ప్రయాణం బాగా జరిగిందా?", అని అడుగుతూ "కోమలీ.. కోమలి.. ఇదిగో మీ ఆయన వచ్చారు", అని పిలిచారు వాళ్ళ నాన్నగారు.
లోపలికి వస్తున్న అల్లుడు గారు ఆయన్ని పలకరిస్తూ "నమస్కారం మావయ్యగారు, అందరూ కులాసాసేనా?", అని అడిగాడు శరత్.
ఇంతలో పిల్లలు చేస్తున్న హడావుడి కి శశిధరం గారు వాళ్ళతో "ఒరేయ్ బడుద్దాయిలు అడ్డులేవండ్రా, లోపలికి రానివ్వండి", అన్నారు.
దసరా పండగలకు అల్లుడి గారిని పిలిపించారు శశిధరం గారు. కోమలి అతని కంటే ఓ నెల ముందే వచ్చేసింది. శరత్ కు ఆఫీసులో పనులతో హడావుడిగా ఉన్నారని తెలిసి కోమలి ముందే వచ్చేసింది. కోమలి వచ్చిన రెండు వారల తరువాత వాళ్ళ అక్క గాయత్రి కూడా ఇద్దరు పిల్లలతో వచ్చింది.
శరత్ ఇంటిలోకి రాగానే కోమలి అక్క కొడుకు ప్రభవ్ చెయ్యి తట్టి ఓ సున్నుండ చేతిలో పెట్టాడు. శరత్ నవ్వుతూ మళ్ళీ వాడికిచ్చి నువ్వు తిను అన్నాడు. తాతయ్య సామన్లు కోమలిని వాళ్ళ గదిలో పెట్టించ మన్నారు, సామన్లు లోపల పెట్టినందుకు శశిధరం గారు డబ్బులిచ్చి అతడిని పంపారు.
శరత్ అత్తగారు జానకి కాఫీ తీసుకొని వస్తూ "కులాసానా, కొంచెం చిక్కిపోయారు, ఆఫీసులో పనివల్లేమో?", అన్నారు.
శరత్ సిగ్గుపడుతూ "లేదండీ, దూరపు ప్రయాణం కదా అంతే!", అన్నాడు. "మీరు కులాసానా?", అని అడిగాడు.
స్థంభం చాటుగా నించుంది కోమలి తనవైపు ఎపుడు చూస్తాడా అని. పలకరింపులు అయ్యాయి కాఫీ గ్రోలుతూంటే కోమలి గుర్తుకు వచ్చింది. ఇందాకా ఓ సారి కనిపించి మాయమైయ్యింది. కనపడకుండా చాటుకు నించుంది. ఇంతలో కోమలి వాళ్ళ అక్క గాయత్రి కూతురు ప్రణతి కోమలి ని చూసి "ఇక్కడ దాక్కున్నావు" అనడంతో శరత్ చూపు అటు కోమలి వైపు మళ్ళి చూసి చిరునవ్వు నవ్వాడు. కనుచూపుల తో పలకరింపులే ఇంకా ఇద్దరి మధ్య.
గాయత్రీ తను స్నానం చేసి నుదుట కుంకుమ పెట్టుకొని ఆరని తలకు తువాలు కట్టుకొని పిల్లలకు స్నానానికి పిలవటానికి అటు వచ్చింది. శరత్ ను చూసింది, ఇటు కోమలి స్థంభం చాటుగా నిలబడి ఉండటం కూడా చూసింది. ముసి ముసి నవ్వులతో "అమ్మయ్య మీరు వచ్చి మనల్ని బతికించారు!", అంది.
శరత్ లేచి నిలబడి పలకరించాడు, అన్నయ్యగారు ఎప్పుడొస్తున్నారని అడిగాడు. సాయంత్రం అని చెప్పింది.
గాయత్రి ప్రణతి ని రమ్మని సైగ చేసి, అటు పరిగెడుతున్న ప్రభవ్ ను పట్టుకొంది ఇద్దరిని తీసుకొని పెరడు లోకి స్నానానికి తీసుకెళు తూ ఓ సారి కోమలి వైపు చూసి వెళ్ళి మాట్లాడమని సైగ చేసింది. కోమలి శరత్ దగ్గరకు వెళ్ళి నుంచుంది.
"ఓ వారం ముందే వస్తానన్నారు?", అంది కోమలి వగలు పోతూ.
"ఆఫీస్ లో పని వల్ల తప్పలేదు", అన్నాడు, తన చూపు కోమలి వేసుకున్న పూల జడవైపెళ్ళింది. జడనిండా మల్లెలు, కొసలో కుప్పులు తో నిండుగా ఉంది. చక్కటి ఓణి, పరికిణి వేసుకొని, చేతుల నిండా గాజులు నింపి, చెవులకు బుట్టలు, మెడకు చిరు ఆభరణాలు తో బాపు గీసిన బొమ్మలా తెలుగు తనం ఉట్టబడుతోంది కోమలిలో. కోమలి పేరు కోమలంగా కనపడుతుంది గానీ కోపం వస్తే సాక్షాత్తు దుర్గ అమ్మవారి లోని శక్తింతా తనలో కనపడుతుంది. ఇంకా శరత్ మనస్తత్వం కోమంలంగా ఉంటుదేమో తనకంటే. "మీతో మాట్లాడను", అంది.
"ఆఫీసులో పని అయిపోయిందిగా ఇంటి పట్టే ఉంటాను సరేనా", అన్నాడు.
బుంగమూతి పెట్టింది కోమలి. "స్నానానికి వేడినీళ్ళు తోడుతా పదండి", అంటూ గదిని చూపించింది.
తను గదిలోకి వెళ్ళాడు, వెనుక వీధిలో మైకులోనుండి వస్తున్నపాటలు, ఇంటిలో అత్తగారు వంటలవాళ్ళతో మాట్లాడుతున్న శబ్ధాలు, అటు మావయ్యగారు దేవుడి స్తోత్రాలు చదవడం, పెరడులో పిల్లలు స్నానాలు చేస్తున్న మారం అన్నీ కలిపి విని పండగ వాతావరణానికి తనలో ఎక్కడ లేని సంతోషం కలిగింది. ఆ నెలరోజులు పని ఒత్తిడి ఒక్కసారిగా పోయింది.
సాయంత్రం పెద్ద అల్లుడు గారు సాగర్ కూడా వచ్చారు. అందరూ పలకరించడాలు అయ్యాయి. పిల్లలు ప్రణతి, ప్రభవ్ రెండు వారాల తరువాత చూడటం ఆయే నాన్న చంక దిగడం లేదు. లోపలినుండి గాయత్రి కాఫీ తీసుకొచ్చి ఇచ్చింది. శశిధరం గారు పిల్లలని బయటకు తీసుకెడతానని వాళ్ళని చంక నుంచి దింపించి తీసుకొని వెళ్ళారు. స్నానాలు ముగించి అందరూ ముచ్చట్లతో రాత్రి భోజనాలు చేసి నిద్రలోకి జారుకున్నారు.
అర్ధరాత్రి. అందరూ అలిసిపోయి గురకలు పెట్టి పడుకున్నారు. ఏదో శబ్ధం వినిపించిది కోమలికి, శరత్ ను లేపుదామనుకుంటే తను కూడా బాగా అలసి నిద్ర పోతున్నాడు. మిగతా ఎవరిని

లేపదలుచుకోలేదు. కోమలి లేచి పెరడు వైపుకు వెళ్ళింది. ఏదో కదులుతున్న శబ్ధం, దొంగోడేమో ననుకుంది. ఎందుకైనా మంచిదని వంటింట్లో రెండు గరిటలు తీసుకుంది. అమ్మవారిని మనసులో తలుచుకుంది. పెరడు తలుపు తీసింది. ఆ శబ్ధం విని వచ్చిన వాడు అటు పరిగెత్తాడు. తనుకూడా ఆ పరిగెట్టిన శబ్ధం వచ్చిన వైపు పరిగెత్తింది. ఆ చీకటిలో తట్టుకొని కిందపడి లేచినట్లున్నాడు. చేతికి చిక్కాడు కదా గట్టిగా గరిటెతో ఓ నాలుగేసింది. అరవబోయి నోరు కుక్కేసుకొని మళ్ళీ లేవబోయాడు. ఈ సారి చేతికి బాగా చిక్కాడు కాబట్టి చితకబాది వదిలిపెట్టింది. గట్టిగా అరుస్తూ పారిరోయాడు. ఆశ్చర్యబోయింది. తన ధైర్యానికి తనే భుజం తట్టుకుంటూ లోపలికి వచ్చింది. నిద్రలోకి జారుకుంది.

పొద్దున్నే నిద్ర లేచింది కోమలి. రాత్రి సంగతి అందరికి చెప్పేయాలని కుతూహలంగా ఉంది. శరత్ కు చెప్పింది, కానీ పట్టించుకోలేదు కదా నవ్వి బుగ్గ గిల్లి "అలాగా ?", అన్నాడు.

కోపం వచ్చింది కోమలికి. "మొద్దు నిద్ర పోయారు రాత్రి, మీకేమి తెలుస్తుంది లేండి, రాత్రి ఏమి జరిగిందో", అంది.

అక్కా, బావల దగ్గరికి వెళ్ళింది జరిగిందంతా చెప్పటానికి, పిల్లల ఆటలతో ఏమి చెప్పిందో అస్సలు పట్టించుకోలేదు. కోపం పెరిగింది కోమలికి.

నాన్న, అమ్మ దగ్గరికి వెళ్ళింది వాళ్ళైనా వింటారేమో నని. వాళ్ళు ఇద్దరూ బయటకు వెళ్ళే హడావుడి లో ఉన్నారు, వినడానికి ససేమీరా కుదరదన్నారు. అరే, ఇంత ధైర్యం గా ఎవ్వరినీ లేపకుండా ఆ రాత్రి దొంగోడిని ఇంటి ఛాయలకు కూడా రాకుండా వీరనారిలా చావకొడితే, ఒక్కరూ నన్ను పట్టించుకోవడం లేదు అనుకుంటోంది కోమలి. ఆ ఆవేశంలో జన్మలో ఇంటిలో చిన్న పిల్లగా పుట్టకూడదు అనుకుంటోంది.

శశిధరం గారు, జానకి బయటకు వెళ్ళి మధ్యాహ్నానికి తిరిగి వచ్చారు. వాళ్ళతో పాటు ఇంకెవరినో తీసుకొచ్చారు.

తలచుట్టూరు కట్లు కట్టి ఉన్నయి. హాస్పిటల్ నుండి వస్తున్నట్లున్నారు. లోపలికి తీసుకెళ్ళి గదిలో పడుకోబెట్టారు.

"అమ్మా ఎవరు వచ్చింది?", అని అడిగింది కోమలి.

"ఇంకెవరే, మీ మావయ్య", అంది అమ్మ జానకి.

"మరీ తలకు ఆ కట్లేంటి?", అని అడిగింది కోమలి.

"రాత్రి తెలియక చీకటిలో వేరే ఇంటికి వెళ్ళాదుట, ఎవరో దొంగ అనుకోని చితకబాదారుట. వీడు కూడా అయోమయం ఇన్ని సార్లు వచ్చినా కొత్తే!", అంది జానకి. "అటునుండి వెళ్ళి హస్పటల్ లో చేరి పొద్దున్న ఫోన్ చేస్తే వెళ్ళి తాసుకొచ్చాము", అంది.

కోమలి వెంటనే నాలుక కరుచుకుంది.

ఇంతలో సాగర్, శరత్ బయటనుండి లోపలకు వస్తున్నారు. సాగర్ కోమలి తో "ఇందాక ఏదో కథ చెప్పబోయావు మళ్ళీ పిల్లలకు చెప్పావా లేదా?", అన్నాడు ముద్దు చేస్తూ.

కోమలి కంగారు గా శరత్ చేయి పట్టుకొని లోపలకు లాక్కెళ్ళింది.

"కోమలి, ఏదో సరదాగా అన్నాను. ఇందాకా నువ్వు కథ చెబుతుంటే సరిగా వినలేదు", అన్నాడు సాగర్. "అది చెప్పేవన్నీ కథలే లేండి",అంది గాయత్రి మంచినీళ్ళు అందిస్తూ.

కోమలి మాత్రం బావగారు, అక్క తను చెప్పింది విననందుకు అమ్మయ్యా అనుకుంది మనసులో.

శరత్ తో వాళ్ళ మావయ్య సంగతి అంతా చెప్పింది, రాత్రి జరిగిన సంగతి ఎవ్వరికీ చెప్పద్దు అని ప్రాథేయపడింది.

మధాహ్నం భోజనాల సమయం లో అందరూ కూర్చున్నారు, శశిధరం గారు ఇంకా రాలేదు. ఆయన కోసం చూస్తున్నారు. అక్కడ కూర్చున్న మావయ్యను బెరుకుగా పలకరించింది కోమలి.

ఇంతలో వంటగది నుండి జానకి "ఇంటిలో గరిటెలు మాయ మయ్యాయి, అలా ఎలా పోతాయి?", అంటోంది. ఇంతలో కోమలి కంగారుగా పిల్లలు పెరట్లో పడేసుంటారు అంది, బుగ్గలు ఎర్రగా తయారయ్యాయి. అది చూసి వాళ్ళాయన శరత్ భళ్ళున నవ్వాడు. ఆ చేతిలో గరిట చూపించింది శరత్ కు.

ఇంతలో శశిధరం గారు వచ్చారు ఆ కట్లు, తను వేసుకున్న రంగు రంగుల బట్టలు చూసి దసరా బుల్లోడు లో ఏ ఎన్ ఆర్ లాగా ఉ న్నావు", అన్నారు.

అందరూ నవ్వేసారు. ఇంతలో జానకి వంటగది నుండి వస్తూ కోమలితో "మావయ్యకు అసలే మొహమాటం బాగా వడ్డించు!", అంది. ఆ మాటకు కోమలి కంగారులో తన చేతిలో ఉన్న గరిట కింద పడింది!

"మావయ్య ఇంకెప్పుడూ రాత్రి రాడు లే", అంది గాయత్రి.

నొప్పులతో నవ్వలేక నవ్వాడు మావయ్య!

సమాప్తం.





# ప్రణయ పిలుపు

**వంశీ మునిగంటి**

యవ్వన వీణ మీటే స్వరాలు

సరికొత్తగా వచ్చే ఆలోచనలు

ప్రణయ పరదాల చాటు ప్రేమ భావాలు

అన్వేషించే మనసుకు మాయా ద్వారాలు

ఏ హృదయపు తలపు తెరిచి వెతకాలి

తన లాంటి, తన కోసమే వేచివున్న భాగస్వామి

తొలకరి పలకరింపులు, కనుల మూగ భాషలు

స్పర్శ కోసం తపించే సుఖపు ఛాయలు

చక్కర మాటల చక్కని ఆకర్షణలు

వేళా లేదు, వేగం లేదు ఎప్పుడు అవే ఊసులు

నిన్ను కానీ నిన్నుని పరిచయం చేసే కన్నులు, అవే కనే కలలు

గతమంతా ఎక్కడో ఆగిపోయింది,

తోడు కలయిక కోసం నిరీక్షిస్తూ

పునాదులు వేస్తున్నాయి మనల్ని కలిపే ఆ మధుర ఘడియలు

ప్రేమ బంధం పెన వేసుకుంటే, ప్రణయ గాథ మొదలు

పరిణయానికి బాటలు వేసే, కలసిన మన మనసులు !!!



# బాల కార్మికులు

**నీల భాస్కర్**

బండిలాగుతూ

బండలు కొడుతూ

పొద్దల్లా  నడుము వొంచి

ప్లాట్ ఫామ్ పై సరుకులు దించి

సోడా కలుపుతూ

దుమ్ము దులుపుతూ

చెప్పులు చేస్తూ

కప్పులు తుడుస్తూ

తట్టలు మెస్తూ

బట్టలు ఉతుకుతూ

కట్టెలు అమ్ముతూ

బుట్టలు అల్లుతూ

లాండ్రి షాపుల్లో

బ్రాండి షాపుల్లో

మెరీల్లో...
లారీల్లో...
కట్టలు కడుతూ...
చుట్టలు చుడుతూ...
గెస్టు హౌసుల్లో ఆకులు తీస్తూ...
వార్ లో తుపాకులు అందిస్తూ...
రోడ్లు ఉడుస్తూ...
కడుపు మడుస్తూ...
కస్సు బుస్సు మన్న విస్సన్నల ఉంటూ...
రోత బూతుమాటలన్నా సహనంతో వింటూ
రెక్కలు పోగా రొక్కము కోసం
రాత్రి పద్దైన పనిదిగక
అ ఆ లు దిద్దక పాఠాలు నేర్వక
పైసలు సంపాదిస్తూ
ఇంటికె మూలాధారమంటే అతిశయోక్తి కాదేమో
రోదనతో ఆవేదనతో
ప్రాణాలొదిన పసికందులెందరో?
ఆకలేస్తే కేకలేస్తూ
పీకలు పిసుక్క చచ్చిన  వారెందరో
వీరి జీవితం
కొవ్వత్తిలా అరిగి,కరిగి పోతూనే ఉంది మరి
ఆపేదెవరో, ఇంకెవరో ?



# మధుర స్మృతులు

డాక్టర్. కె. వివేకానందమూర్తి

(తిలక్ గారి వాత్సల్య వీచిక)

ఏళ్ల క్రితం గతం. విజయవాడలో వున్నప్పుడు స్నేహితులతో సాహిత్య సమావేశాల కోసం ప్రాణం పెట్టే మిత్రుడు యమ్వీయల్ వోసారి రావుగోపాలరావు గారినీ, నన్నూ నూజివీడు రమ్మని పిలిచాడు. ఏమిటీ విశేషం అనడిగాను. 'ఏవుందయ్యా, కలుసుకుని కమ్మని తెలుగు సాహిత్యం గురించి కబుర్లు పంచుకోడం, ఆత్మస్తుతి, పరనింద చేసుకోడం, రౌండు గుండ్రాలేసుకుని ఆనందోబ్రహ్మ అనుకోడం' అని విడమర్చి చెప్పారు తెలుగు సాహిత్యాన్ని మనసారా ఆస్వాదించే రావుగోపాలరావు గారు. ఆయనెప్పుడూ రౌండ్ వేసుకుందాం అనరు, తెలుగు మీద ప్రేమతో గుండ్రం అనే అంటారు.

నూజివీడు వెళ్లాక యమ్వీయల్ 'మనవిక్కడ రెండు హాల్స్ లో సమావేశాలు జరుపుకుంటాం. ఒకటి పెద్ద హాలు, మరోటి చిన్నహాలు. పెద్ద హాలు పేరు మీటింగ్ హాల్ అక్కడ కొద్దిమంది జనంతో మినీ సభ. చిన్నహాలు పేరు ఆల్కహాల్ %--% మీటింగ్ తర్వాత అక్కడ మన మిగతా కార్యక్రమం' అని వివరించాడు.

తర్వాత పెద్ద హాల్లో మీటింగ్ జరిగింది. వర్తమాన సాహిత్యం గురించి తమ తమ అభిప్రాయాలు ప్రకటిస్తూ, పంచుకుంటూ హాజరైన కొద్ది మందీ బాగా ఆనందించారు. ముఖ్యంగా తిలక్ కవితల్నీ, కథల్నీ బాగా తల్చుకుని తన్మయించారు.

అంతా వెళ్లి పోయాక యమ్వీయల్, రావుగోపాలరావు గారు, మరొకాయన %--% పేరు గుర్తు లేదు, నేను ఆల్కహాలల్ అనబడే చిన్న హాల్లో టేబుల్ చుట్టూ వున్న కుర్చీల్లోకి చేరాం.

'గుండ్రాలు పంచండయ్యా' అన్నారు రా.గో.రా. హోస్టు యమ్వీయల్ సెర్వ్ చేస్తున్నాడు. గ్లాసుల్లో తేలియాడుతున్న ఐస్ క్యూబ్స్ సుడులు తిరుగుతూ సురాపారావతల్లా అనిపిస్తున్నాయి. జోకులూ, జోవియల్ టాకులతో జోరుగా మాటలు సాగుతున్నాయి. ఎప్పుడో వదిలేసిన మావూరు తణుకు, మనల్ని వదిలేసిన మరపురాని కవి తిలక్ వాత్సల్యం నాకు బాగా గుర్తుకు రాసాగాయి.

– ఎవరెస్టు యెత్తుగా వుంటుందనీ, ఎవాన్ విలియమ్స్ బర్బన్ మత్తుగా వుంటుందనీ, సైబీరియా చల్లగా వుంటుందనీ, అరేబియాలో అసూర్యం పశ్యలుండరనీ అందరికీ తెలుసు.

మరి మా వూరు తణుకు తియ్యగా వుంటుందని యెందరికి తెలుసు. అఫ్ కోర్స్, తెలుగు సాహితీ ప్రియులందరికీ తెలుసు. ఆ తీపి తణుకులో షుగర్ ఫ్యాక్టరీలు మేటవేసే పంచదార తీపి కాదు. సాహిత్యం నా జన్మహక్కు అనే సారస్వత లోకమాన్యుడు శ్రీ దేవరకొండ బాలగంగాధర తిలక్ కవితా ఝరిది.

నాకప్పుడు బాగా చిన్నతనం. మా వీధి దగ్గర వీధే తిలక్ గారుండే దేవరకొండ వారి వీధి. వారి పెద్దబ్బాయి సత్యన్నారాయణ మూర్తి అంటే సత్యం, నేనూ క్లాస్ మేట్స్. వాళ్లింట్లో ఆడుకునే వాళ్లం. హైస్కూలు చదువులోకొచ్చాక నేను తెలుగుకి రుచి మరిగాను. తణుకు హైస్కూల్ తిలక్ గారింటికి బహు దగ్గర. నా కాళ్లు యెప్పుడూ తిలక్ గారి వీధి వైపు లాగేసేవి. ఎందుకని చెప్పగలను. వీధి బలీయం!

తిలక్ గారిది బాగా సంపన్న కుటుంబం. ఆయనెప్పుడూ తళతళా మెరిసే పంచె, లాల్చీలో ధవళకాంతులు ప్రసరిస్తూ కనిపించేవారు. అప్పట్లో తణుకులో కార్లు వొకటో రెండో యెప్పుడేనా కనిపించేవి. ఆయన రిక్షా యెక్కి వెళ్తుంటే దర్జా గుర్రం మీద స్వారీ చేస్తున్నట్టు అనిపించేది. వాళ్లింటికి ఆనాటి ప్రముఖ సినిమా నటులు ఆయన అతిథులుగా వచ్చి వెళ్తుండే వారు. ఒక సారి హీరో రామశర్మ వాళ్లింటికొస్తే నేను కిటికీ యెక్కి చూశాను. 'పడి పోతావురా %--% యిలా లోపలికొచ్చి చూడు' అని తిలక్ గారు నన్ను లోపలికి తీసుకెళ్లి హీరో రామశర్మని చూపించారు.

ఓ సారి ఆయన 'ఇంకా ఏం చదవాలనుకుంటున్నావ్? నీకే సబ్జక్టు యిష్టం!' అని నన్నడిగారు. 'నాకు తెలుగు యిష్టం' అని చెప్పాను. వాళ్లింట్లో పుస్తకాలు చూపించారు. ఎన్ని పుస్తకాలో అని ఆశ్చర్యపోయాను. ఆయన రాసిన 'నల్లజర్ల రోడ్డు' కథ, యింకా కవితలు చూపించారు. నేను కూడా యిలా రాయొచ్చా %--% అని అడిగాను. 'తప్పకుండా రాయొచ్చు. ఈ వేసవి సెలవుల్లో లైబ్రరీకి వెళ్లి పుస్తకాలు చదువు ముందు' అన్నారు. 'ఏం పుస్తకాలు' అని అడిగితే, 'ముందు చదవడం మొదలెడితే, నెమ్మదిగా నీకే తెలుస్తుంది' అని ప్రోత్సహించి నా చేత యెన్నో తెలుగు పుస్తకాలు చదివించారు.

స్కూలు వార్షికోత్సవాలకు నేను నాటికల్లో నటించే వాడిని. తిలక్ గారు జడ్జిగా వచ్చి నాకు బహుమతులిప్పించారు. 'నువ్వు తెలుసని కాదురా. బాగా చేశావు కాబట్టి' అని నవ్వుతూ చెప్పేవారు. తిలక్ గారు గొప్ప రచయితనీ, కవి అనీ నాకప్పుడు తెలియదు. ఆ మాటకొస్తే ఆయనకీ తెలియదేమో.

ఒక రోజు తిలక్ గారు నన్ను పిలిచి, 'ఒరే వివేకం! మద్రాసులో నాకు తెలిసిన వాళ్లు ఆలివర్ ట్విస్ట్ కథను తెలుగులో సినిమాగా తీద్దావనుకుంటున్నారు. ఆలివర్ వేషానికి నువ్వు సరిపోతావు. మద్రాసు వెళ్దాం. ఇంట్లో అడిగి చెప్పు' అన్నారు. మా యింట్లో అందరికీ తిలక్ గారంటే యెంతో గౌరవం. సరే అన్నారు. తిలక్ గారికి చెప్పాను. 'సరే, ఎప్పుడు బైల్దేరేది వాళ్ల దగ్గర్నుంచి కబురు రాగానే చెబుతాను' అన్నారు. ఇక నాలో మొదలైన రచన మీది ఆసక్తిని, సినిమా వేషం దురద కప్పేసింది. రోడ్డు మీద తిలక్ గారు రిక్షాలో కనిపిస్తే, పరుగెత్తుకు వెళ్లి, రిక్షా ఆపు చేసి అడిగేవాణ్ని– 'మద్రాసు యెప్పుడు వెళ్తున్నావండీ' అంటూ. 'వెళ్దాంరా– చెబుతాను' అనే వారు ఆయన. తర్వాత 'మద్రాసులో యెక్కడ దిగుతావండీ', 'అక్కడ యెన్ని రోజులుండాలండీ', 'ఎన్ని బట్టలు సర్దుకోవాలండీ' యిలా స్వాతిముత్యం సినిమాలో కమల్ హాసన్ జె.వి.సోమయాజులు గారి ప్రాణం తీసినట్టు రోజూ తిలక్ గారిని వేధించాను. అయినా ఆయన యెప్పుడూ విసుక్కోలేదు. రిక్షాలో కూర్చుని నా జుట్టు నిమురుతూ చిరునవ్వుతో 'మద్రాసు తప్పకుండా వెళ్దాంరా' అనే వారు.

ఆలివర్ ట్విస్ట్ తెలుగు సినిమాలో నటించడానికి మద్రాసు వెళ్లకుండానే హైస్కూల్లో నా చదువు పూర్తయింది. విశాఖపట్నం ఆంధ్రా మెడికల్ కాలేజీలో చేరాను. వాళ్ల పెద్దబ్బాయి సత్యం గుంటూరు మెడికల్ కాలేజీలో చేరాడు. ఓ రోజు వైజాగ్ లో వొక సినిమా వాల్ పోస్టర్ కనబడింది. ఆలివర్ ట్విస్ట్ (పేద బాలుడు) మార్నింగ్ షో చూసి, వేషం మిస్సయిన ఆ పేద బాలుడిని నేనే కదా అనుకున్నాను.

సెలవులకి తణుకు వెళ్లినప్పుడు తిలక్ గారిని కలిసే వాడిని. సంవత్సరాలు గడుస్తున్నాయి.

ఒక రోజు తిలక్ గారి దగ్గర్నుంచి వుత్తరం వచ్చింది – వాళ్లమ్మాయి చంద్రలేఖ పెళ్లకి రమ్మని. తర్వాత నా కథ 'చరిత్ర శిథిలం' బాగా రాశానని. పొంగిపోయాను. ఆ వుత్తరం భ.రా.గో కి చూపించాను. బాగా సంతోషించారు. చదువు, పరీక్షల కారణంగా తణుకు పెళ్లికి వెళ్ల లేక పోయాను. కొన్నాళ్ల తర్వాత వాళ్లబ్బాయి సత్యం చెప్పాడు 'మా ఫాదర్ పోయార్రా' అని. బాగా క్రుంగి పోయాను.

తిలక్ గారి ఆలోచనల్తో రాత్రంతా గడిచింది. తర్వాత మళ్లీ నేను నూజివీడు వెళ్లలేదు.

విజయవాడ వచ్చాక పురాణం సుబ్రహ్మణ్యశర్మ గారు అడిగారు %--% 'ఏవిటలా డల్ గా వున్నారు?' అని.

ఏం చెప్పాలో తోచక 'ఈ బెజవాడ నీళ్లు నాకు పడట్లేదనిపిస్తోందండి' అన్నాను.

'బెజవాడొచ్చాక అసలు మీరు నీళ్లెప్పుడు తాగారు?' అన్నారు శర్మ గారు సైలెంట్ గా జోకు పేలుస్తూ.

'అసలు నీళ్లెందుకు తాగడం మానేశారు' అనడిగారు యన్నార్ గారు.

'ఏం చెప్పమంటారు– విస్కీలో నీళ్లు కలిపి తాగితే మత్తొచ్చేస్తోంది. బ్రాందీలో నీళ్లు కలిపి తాగితే మత్తొచ్చేస్తోంది. రమ్ములో నీళ్లు కలిపి తాగితే మత్తొచ్చేస్తోంది. ఓడ్కాలో నీళ్లు కలిపి తాగినా, జిన్నులో నీళ్లు కలిపి తాగినా మత్తొచ్చేస్తోంది. అంచేత యింక నీళ్లు ముట్టుకోకూడదనుకున్నాను'– అన్నాను.

– తిలక్ గారు, యన్నార్ గారు, పురాణం శర్మ గారు, యమ్వీయల్, రావుగోపాలరావు గారు అందరూ యిప్పుడు కీర్తిశేషులు. నేను అవశేషాన్ని.

ఇప్పుడనిపిస్తోంది. తిలక్ గారి అక్షరామృత ధారల్లో తడిశాక సుజలాలూ, సురాజలాలూ శుద్ధ వేస్టని.



# " మనిషీ.. నీ ఉనికెక్కడ? "

కిరణ్ గొల్లపెల్లి, ధర్మపురి, జగిత్యాల, తెలంగాణ.

మనిషీ.. నీ ఉనికెక్కడ ?
ఇప్పుడదే ప్రశ్నార్థమైంది..
ఉనికి కోల్పోతున్నా
గ్రహించలేని నీ దుస్థితి..
జాలేస్తోంది.. !!

కానీ,
జాలి చూపించడమే,
ఓ పాపమయింది..
దెబ్బతిన్న ప్రతీసారి,
జాలిచూపిన ప్రతీసారి..
సాంత్వనపొంది..
పొందినచోటే ఆగి పోతావ్..
కర్తవ్యం విస్మరిస్తావ్.. !!

మోసపూరిత రాజకీయం...
మోసపూరిత విద్యావ్యాపారం...
మోసపూరిత వైద్యవ్యాపారం...
మోసపూరిత సమాజం
వెరసి..
ప్రపంచమే మోసపూరితమైతే ...
నీ ఉనికికే ఓ సవాలు విసిరితే..
ఎన్ని సార్లు మోసపోతావ్ ?
అలవాటైంది..
ఓడిన ప్రతీసారీ
"కంచే చేనుమేస్తే .. "
"కాలమే గాయాన్ని .. "
అంటూ..
చచ్చు సామెతలు
నోట్లో చప్పరిస్తూ,
వేదాంతం వల్లిస్తూ ,
ఊరకలేసే ఉడుకు రక్తం ..
ఫ్రిజ్ లో పెట్టిన
రక్తపు సీసా లా గడ్డకట్టి ,
శుష్కించి...
నిర్జీవంగా...

ఇలా చచ్చి బతుకుతూ...

ఇంకెన్నాళ్లు...?

మోసగించేవాడు మనిషే

'మనీషి' అవుతున్నాడు...

మోసపోయేవాడు కూడా మనిషే

నిర్జీవమవుతున్నాడు... !!

అహంకారపు గాలి మేడలు,,

మోసగించే బతుకులు...

కాల గమనంలో..

కూలిపోక తప్పదు..

కానీ ,

కూలేంతవరకు వేచి చూస్తావా ..?

జీవం లేని విత్తనం సైతం,

నాటి నీళ్ళు పోస్తే ,

పుడమి పొత్తిళ్ళు చీల్చుకుంటూ

మొక్కవుతుంటే,

చీము నెత్తురు...

సత్తువుండి కూడా,

నువ్వు మాత్రం..

చేవచచ్చి ,

చైతన్యం వదిలి,

చేష్టలుడిగి ,

శవసంస్కారం జరగని

ఓ పీనుగులా బతికేస్తున్నావ్..

"కలి"యుగ ధర్మపు ..

పరిష్కారం మనమే కావాలి.

చైతన్యం పంచేవాళ్ళు కూడా,

గొంతులరిగి,

విసిగి పోయారు ..

ఇకనైనా మేలుకో..

సాంత్వన భిక్ష కోసం చూడకు ..

జాగృతమయ్యే సమయం..

ఏనాడో దాటిపోయింది.. ,

ఇంకా ఆలస్యం దేనికి .. ?

# తటవర్తి గురుకులం

పూజ్య గురువర్యులు, అవధాన శారదామూర్తి శ్రీ తటవర్తి కల్యాణ చక్రవర్తి గారు, ఆస్ట్రేలియా నుండి తటవర్తి గురుకులం ద్వారా శతక , కావ్య , ఇతిహాస , ప్రబంధాదులను అధ్యయనం చేయాలనుకునే ఔత్సాహికులను ప్రపంచ వ్యాప్తంగా విద్యార్థులుగా స్వీకరించి, వారికి పద్య, కావ్య రచన నేర్పుతున్నారు, మార్గనిర్దేశం చేస్తున్నారు. ఆలయ జీర్ణోద్ధారణ లక్ష్యంగా, ఇంకా వివిధ వేదికలపైనా అవధానాలు చేస్తూ తన వైదిక, సాహితీ యజ్ఞాన్ని కొనసాగిస్తున్నారు, విద్యార్థులకు జ్ఞానబోధ చేస్తున్నారు. వారికి తెలుగు సమాజం తరఫున భక్తి పూర్వక నమస్సులు.

వారి ఆశీస్సులతో, తటవర్తి గురుకులం లో భాగమైన కొంతమంది తాల్ సభ్యులు , మరియు ఇతర విద్యార్థులు, కరోనా ఆపత్సమయంలో సేవ చేసిన వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ రచించిన పద్య రత్నాలు ఇక్కడ:

కం.

చూపున కందని కీటక

మూపిరి యందన వశోషమొసగెను ,వెదుకన్

దాపుల దొరకదు సత్వము

వైపున హరిహరుడవీవు స్వాస్థ్యాభిజ్ఞా !

– కృష్ణ పాలకొల్లు

చం.

కనులకు  గానదౌ క్రిమియె కన్నుల నిద్రను దోచె, దోషమున్

కనుగొన%ఽ% బాట్ల సైచితివి కాలమునొడ్డితివీవు, కష్టమున్

కని జనులందు, శోధనలు కౌశలతన్ జరిపించి యోషధిన్

ఘనముగ నిచ్చితీవు చిరకాలము నిల్చుమ  ప్రాణరక్షకాఎం

– డా. దీక్షితులు

తే.

కన్నుగానని కోవిడు కడుపుకోత

ఊహ కందని విపత్తి ఉగ్ర రూపు

చావు బ్రతుకుల లోనుండి దేవులాడు

వేల ప్రాణుల రక్షించు వైద్య పథము!

తే.

సాటి మానవు వేదన సరిగ నెంచి/

మేటి సాధనములనెల్ల మెప్పుగునటు/

సూటిగ తాయత్నించియు దయను చాటి

వ్యాకులపడు ఆర్తులయండ  వైద్యపథము!

తే.

మాయదారి కోవిడు వైరి మరణ కాండ

ప్రజ్వ రిల్లంగ శోధించి ప్రశ్నగాంచి

వడిగ ఛేదించి టీకాల వరము నిచ్చి

వేల ప్రాణుల రక్షించు వైద్యపథము

తే.

ఊపి రందక ఊగిస లూగు శ్వాస,

ఓర్వ రాని వ్యథ గుండె లోతులందు,

భీతి నిస్పృహలనడుమ బింక మొంద,

ప్రాపు గాచి సాంత్వనిచ్చు వైద్యపథము!

కం.

చూలెంతలు బాలెంతలు,

మేలెంచుచు తల్లులౌట గంపెడాశతోడన్!

పాలిబడిరి కోవిడు యెర,

జాలెరిగి వారలను సాకు స్వాస్థ్యాభిజ్ఞా!!

– డా. బుద్ధవరపు నారాయణ మూర్తి

కం.

విదితము దైవము నీవని

పదములు చాలవు ఘనతను వర్ణన సేయన్

సుదినము మాకు పలుక నీ

సదయయు సేవానిరతియు స్వాస్థ్యాభిజ్ఞా

కం.

దూరపు గ్రామము వైద్యము

చేరగ వానయు, వరదయు, శీరుని వేడిమి

భారము నోర్చుచు, చేయుదు

సారము కోరక, ఘనుడవు స్వాస్థ్యాభిజ్ఞా!

కం.

అత్యవసరసేవలలో

నిత్యము సతమత మగుచును నిద్రయు వీడిన్

కృత్యము దీనుల రక్షగ

సత్యము కరుణా మయుడవు   స్వాస్థ్యాభిజ్ఞా

– శ్రీని బృందావనం

కం.

విలయము సంభవించినది, పృథ్విని యెల్లరు భీతినొందగన్

తెలియని సూక్ష్మజీవి తన తీరును తెన్నును మార్చుకొంచు, నా

కలిగను లోకులందరిని గాసిల జేయగ నిబ్బరమ్ముగా

నిలిచితివీవు ప్రాణముల నిల్ప, చికిత్సక!   ప్రాణరక్షకా!

కం.

కనిపించని శత్రువుతో

వెనుదీయక పోరొనర్చు వీరులు మీరే

తన ప్రాణము లక్షించక

జనులను రక్షించినారు స్వాస్థ్యాభిజ్ఞా!

–చంద్రమోహన్



# నాలుగో అమ్మాయి

**జయశ్రీ**

శారద పదో తరగతి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణురాలైంది. అతిగా ఖర్చు పెట్టి చదివించినా మళ్ళీ కట్న కానుకలు ఇవ్వకుండా ఆడ పిల్ల పెళ్ళి చెయ్యలేని ఆ రోజుల్లో, ఆడపిల్లకు పెళ్ళే పరమావధి అనే ఒరవడి నుండి బయటపడేంత సాహసం చెయ్యలేని తల్లితండ్రులు, కావాలంటే సి.ఇ.సి గ్రూప్ తీసుకుని, ఇంట్లో ఉండి, ఊర్లో ఉన్న కాలేజీలో చదువుకోమన్నారు శారదని. అలా కాలేజీలో చేరిన శారద క్లాస్ లోకి ఒకరోజు ఒక కొత్తమ్మాయి వచ్చింది.

విలక్షణంగా లక్షణమైన రూపురేఖలు. కొబ్బరి ముక్కలో ఉండే చిక్కదనపు చక్కదనంతో ఆరోగ్యంగా, ఒకవిధమైన నిండుతనంతో, నవ్వు ముఖంతో, అమాయికమైన స్వచ్ఛత ఉట్టిపడుతున్న ఆ అమ్మాయి, వచ్చి శారద ప్రక్కనే కూర్చుంది. తన పేరు వాసంతి అని చెప్పింది. హాస్టల్ లో చేరిందట. యాభై మైళ్ళ దూరంలో ఉన్న ఓ పల్లెటూరు నుండి వచ్చిందట. తనకు సైన్సు గ్రూప్ లో చేరాలని ఉందని, మార్కులు తక్కువ రావటంతో, వెయిటింగ్ లిస్టులో పెట్టి, అంతవరకు సి.ఇ.సి. క్లాసులకు వెళ్ళమన్నారని చెప్పింది వాసంతి. శారద, వాసంతి ఇద్దరిలో చెరో రకమైన ఆకర్షణ ఉంది. శారద సన్నగా, చురుకుగా, అందరితో కలివిడిగా, సందడిగా ఉంటుంది. వాసంతి నిండుగా, నిదానంగా, తాపీగా ఉంటూ కొందరితోనే కలిసేది. కాని ఇద్దరి మధ్య బలమైన స్నేహం ఇట్టే పెనవేసుకుపోయింది.

ఆ వారం చివరి రోజున హాస్టల్లో ఉండే వాళ్ళ తల్లిదండ్రులు రావటానికి అనుమతి ఇచ్చారు. వాసంతి అమ్మానాన్న వస్తారని శారదను కూడ ఉండమంది. ఇద్దరూ కాలేజీ లాన్ లో కూర్చుని ఎదురు చూస్తూ, శారద చేతిలో ఉన్న పుస్తకం లిటిల్ విమెన్ గురించి మాట్లాడుకుంటున్నారు. మిషనరీ స్కూల్లో చదవటం వలన శారదకు ఇంగ్లీషు మీద మంచి పట్టు ఉండేది. ఆ కాలేజీకి మంచి లైబ్రరీ ఉండటంతో, చేరీ చేరటంతోనే ఇంగ్లీషు సాహిత్యాన్ని ఆఘ్రాణించటం మొదలు పెట్టింది. వాసంతి తనకు ఇంగ్లీషు పుస్తకాలు చదవటం కొంచెం కష్టమని చెపుతూ, వాళ్ళ నాన్న గారు బాగా చదువుతారని, కొన్ని కథలు కూడ కలం పేరుతో వ్రాసేవారని, ఆ కలం పేరే తనకు పెట్టారని చెప్పింది. దానితో శారదకు ఆయనను చూడాలనే ఉత్సాహం పెరిగింది.

కొంచెం సేపటికి వాసంతి తల్లిదండ్రి, చెల్లెలు, తమ్ముడు అంబాసిడర్ కారులో వచ్చారు. వాసంతి నాన్నగారు పంచె కట్టుకుని పొడుగు చేతుల చొక్కా చేతులు మడత పెట్టుకుని వచ్చారు. వాళ్ళమ్మగారు ఒక పెద్ద రింగు కేకు చేసి తెచ్చారు. శారద ఎవరు, ఏమిటి, ఎక్కడుంటారు అనే వివరాలు అడిగి, వాళ్ళలో చేర్చేసుకున్నారు. ఆరోజు వాళ్ళు కాలేజీ వాళ్ళకు, వాసంతికి లోకల్ గా బాగోగులు చూసేవాళ్ళ పేరు ఇవ్వాలి. ఆ ఊర్లో ఇంకెవ్వరూ తెలిసిన వాళ్ళు లేకపోవటంతో శారద తల్లితండ్రులనే స్థానిక సంరక్షకులుగా నమోదు చేస్తే ఎలా ఉంటుందని ఆలోచించారు.

కాలేజీ అధికారుల అనుమతితో శారద తల్లిదండ్రులను కలవటానికి అందరూ బయలుదేరి వెళ్ళారు. అక్కడకు వెళ్ళాక ఆ ప్రాంతానికి తను ఇదివరకు వచ్చానని, శారదవాళ్ళ ప్రక్క ఇంట్లో ఉండే వాళ్ళ మామయ్య తనకు బాగా తెలుసని చెప్పారు వాసంతి తండ్రి హరినారాయణగారు. అందరూ బాగా కలసి పోయారు. పెద్ద శెలవుల్లో ఇంటికి వెళ్ళినా, ప్రతి వారాంతంలోనూ వాసంతిని బయటకు తీసుకురావటానికి శారద తల్లిదండ్రుల పేర్లు నమోదు చెయ్యబడ్డాయి. అది వాళ్ళ పరిచయం తాలూకు తొలిరోజులు.

మరో రెండు వారాలకు, వాసంతికి బై.పి.సిలో సీటు రావటంతో క్లాస్ మారిపోయింది. కాని వాళ్ళ స్నేహం మాత్రం రోజు రోజుకు చిక్కబడింది. ప్రతి శనివారం ఒక్కపూట కాలేజీ కావటంతో, మధ్యాహ్నమే బట్టలు బాగ్ లో సర్దేసుకుని శారద ఇంటికి వచ్చేది వాసంతి. చదువూ, చర్చలు, ఎప్పుడైనా ఒక సినిమా...కాలం ఎలా గడిచేదో తెలిసేది కాదు ఇద్దరికీ. శారద కుటుంబం చిన్నది. వాసంతి కుటుంబం పెద్దది. నలుగురు పిల్లలు. అక్క పెద్దది. అప్పటికే పెళ్ళయి అమెరికా వెళ్ళిందట. రెండు వారాలకొకసారి హరినారాయణ గారి కుటుంబం అంతా వచ్చే వారు. వాసంతి తమ్ముడు, చెల్లెలు కూడ బాగా కలసిపోయేవారు. హరినారాయణ గారు శారద తల్లి దండ్రులతో...మీ అమ్మాయి మా నాలుగో అమ్మాయండీ అనేవారు నవ్వుతూ. అది వారికీ, వారి కూతురికీ కూడ పొగడ్తగా భావించి సంతోష పడేవారు శారద తల్లిదండ్రులు.

పెద్దశెలవులకు శారదను తనతో పాటు వాళ్ళ ఊరు రమ్మంది వాసంతి. వాళ్ళ కుటుంబాన్ని చూశారు కాబట్టి శారద తల్లితండ్రులు కూడ ఏమీ అభ్యంతరం చెప్పలేదు. శారదకు తను ఉంటున్న టౌను దాటి ఒక పల్లెటూరు వెళ్ళటం అదే మొదటిసారి. పొంగి పొర్లుతున్న

కాలువల గట్ల వెంట, పచ్చని పొలాల మధ్యనుంచీ ప్రయాణం. కళ కళలాడే పల్లెటూరు వాసంతి వాళ్ళది. వాళ్ళది మరీ అంత పాతా క్రొత్తా కాని ఓ మోస్తరు డాబా ఇల్లు.

శారదకు చూడగానే నచ్చింది ఇంటి చుట్టూ గట్టిగా వేసిన పందిరి, దానికి అల్లుకు పోయిన రాధామనోహరం, గిన్నె మాలతి తీవెలు. ఆకు కనపడకుండా పూసేసిన గులాబీరంగు, తెలుపు పువ్వుల గుత్తులు. వాటి సువాసనతో నిండి పోయిన మత్తు గాలి. మాలతి పూలలో నిండుగా ఉన్న తేనె కోసం వాలే కీటకాల ఝుం ఝుం నాదం. వెనుక ప్రక్కన బాదం, మామిడి, నారింజ, జామ చెట్లు, మరో మూల చుట్టూ పూల చాప పరచిన పున్నాగ వృక్షం. మరో లోకానికి వచ్చినట్టుంది శారదకు.

వాసంతి వాళ్ళ అమ్మగారు శాంత కూడ, 'అమ్మా శారదా' అంటూ ఎంతో ఆప్యాయత చూపించారు. వాసంతి తమ్ముడు అందరికంటే చిన్నవాడు అప్పటికి ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. అక్కలిద్దరితో పాటు శారదను కూడ కలిపేసుకుని, ఆటపట్టించే వాడు. అలిగే వాడు. అల్లరి చేసేవాడు. నాలుగు రోజుల పాటు ఊరంతా త్రిప్పి చూపించారు. తామర పూలతో నిండిపోయిన ఊరి కోనేరు. ప్రశాంతంగా ఉన్న చిన్న గుడి, వాళ్ళ కోళ్ళ ఫారాలు, రైసు మిల్లు, ఊళ్ళోనే ఉన్న వాళ్ళ చుట్టాలిళ్ళు. అన్ని చోట్లా శారదను ఇంట్లో మనిషిగానే పరిచయం చేసే వారు.

అన్నిటికీ మించిన అనుభవం మరొకటి ఉంది శారదకు. వాసంతి వాళ్ళ ఇల్లు రెండు వీధుల మూలలో అధునాతనంగా కాకపోయినా, అరడజను మంది ఉండటానికి అనువుగా ఉండేది. వరండాలో చాలా కుర్చీలు వేసి ఉండేవి. లోపల హాల్, విశాలంగా వెడల్పాటి కొయ్య కుర్చీలతో, ఓ ప్రక్కగా పైకి వెళ్ళటానికి వేసిన మెట్లతో, ధారాళంగా వచ్చే గాలి వెలుతురుతో నిండి ఉండేది. క్రింద రెండు పడక గదులు. పైన ఇంకో రెండు. చుట్టూ కాలికి మట్టి అంటకుండా గచ్చు చేసి ఉండేది. వెనుక వంటగది వేరుగా ఉండేది. పగలంతా ఎవరెట్లా ఉన్నా సాయంత్రం భోజనం మాత్రం అందరూ కలసి ఆరుబయట గచ్చు నేల మీద చాపలు పరచుకుని, క్రింద కూర్చుని, కలసి చెయ్యాల్సిందేనట హరినారాయణ గారికి. అందరూ స్నానాలు చేసి, విశ్రాంతిగా కూర్చుని, కబుర్లు చెప్పుకుంటూ, కమ్మని నెయ్యి, గడ్డపెరుగుతో భోజనం, జోకులు, నవ్వులు. ఇటువంటి అనుభవాలు పట్టణాల్లో దొరకటం కష్టం. శారద అర్థం చేసుకున్నదేమిటంటే.. హరినారాయణగారు ఎఫ్. ఏ. వరకూ చదువుకుని, పల్లెటూళ్ళో వ్యవసాయంతో పాటు, అనువైన వ్యాపారాలు విజయవంతంగా నడుపుకుంటున్నా, సాహిత్యంపై తనకున్న మక్కువను వదులుకోకుండా, జీవితంలోని మార్ధవాన్ని చేజారనీయకుండా అనుభవించే, పంచే, మనిషని. ఆయనకి ఇష్టమైన పని మధ్యాహ్న భోజనం తరువాత ఓ చుట్ట కాల్చుకోవటం. రాత్రి భోజనం తరువాత ఒక గోల్డ్ ఫ్లేక్ సిగరెట్ కాల్చడం.

అలాంటి మరికొన్ని పెద్దశెలవు ప్రయాణాలు జరిగిన కొద్దీ ఆ కుటుంబం మీద, ముఖ్యంగా హరినారాయణగారి మీద శారదకు గౌరవం పెరిగింది. ఆయన ఎప్పుడూ ఇంకొకరి మీద అరవటం చూడలేదు శారద. ఆయన కూడ కనపడిన వారందరికీ శారదను, 'మా నాలుగో అమ్మాయి' అని సగర్వంగా చెప్పుకు వారు.

శారద, వాసంతి ఇద్దరూ ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. శారద ప్రథమ శ్రేణిలో పాస్ అయి బి.కామ్. లో చేరింది. వాసంతికి కూడ మార్కులు బాగానే వచ్చాయి కాని హరినారాయణ గారు ఆశించినట్లు ఎమ్.బి.బి.యస్. లో చేరటానికి సరిపోయేన్ని కాదు. వాసంతి వాళ్ళ ఊరికి దగ్గరలో ఉన్న మరో చిన్న టౌన్ లో ఉన్న కాలేజ్ లో బి.ఎస్.సి. లో చేరింది. మూడేళ్ళ కోర్సు. శెలవులలో రాకపోకలు అలాగే జరిగేవి. మిగతా అప్పుడు ఉత్తరాలు నడచేవి. ఉత్తరాలలో క్రొత్తగా పరిచయం అయిన ఫ్రెండ్స్ గురించిన ప్రస్తావన కూడ ఉండేది. వాళ్ళలో వాసంతికి పరిచయమయిన మాధవి ఒకరు. వాళ్ళకు ఆ టౌనులో వ్యాపారాలుండేవి. ఉమ్మడి కుటుంబం. తరచూ వాళ్ళింటికి వెళుతుంటానని కూడ చెప్పేది.

మూడో సంవత్సరం మొదట్లో మాధవి వాళ్ళ అక్క చనిపోయిందని, ఇద్దరు పిల్లలను వాళ్ళ బావగారే చూసుకుంటున్నారని శారదకు చెప్పింది వాసంతి. తరువాత ఉత్తరాలు మాధవి వాళ్ళ బావగారి మీద జాలితో కూడిన ప్రేమ వర్షిస్తూ ఉండేవి. అప్పటికి వాసంతి వయసు 20 లోపు. అతని వయసు 35 పైనే. సహజంగా మృదు స్వభావం ఉన్న వాసంతి మనసులో అతనంటే కలిగిన జాలి నుండి పుట్టుకొచ్చిన ఆకర్షణ ఇది అని శారదకు అర్థమయ్యింది. తనెంత చెప్పినా వాసంతి మనసు మారలేదు. అతనితో వెళ్ళిపోతాననే వరకూ వచ్చింది. 'ఒకసారి అతన్ని చూద్దువుగాని రా' అంటే శారద ఆ ఊరెళ్ళి అతనికి తెలియకుండా దూరం నుండి చూసింది. పెద్దమనిషి తరహాగా ఉన్నాడనుకుంది శారద.

రోజులు గడిచిన కొద్దీ వాసంతి మనసులోని భావాలు ఇంకా ఇంకా కరడు కట్టుకుంటున్నాయని పసికట్టింది శారద. ఏదో ఒక వంక చెప్పి మాధవి వాళ్ళింటికెళ్ళి అతన్ని చూపకుండా ఉండలేని స్థితికొచ్చింది వాసంతి. అతని పిల్లలమీద కూడ ప్రేమ పెంచుకుంటోందని అర్థమయ్యింది శారదకు. పోనీ నీ మనసులో మాట అతనికి చెప్పావా? అంటే ఇంకా లేదంది. కనీసం అతనైనా వాసంతికి సర్ది చెపుతాడని, తన మనసులో మాట అతనితో చెప్పి చూడమని శారద ప్రోత్సహించింది. మాధవి సహాయంతో ఒకరోజు అతనిని కలసుకొని తన మనసులో ఉన్న భావాన్ని అతని ముందుంచింది. శారద ఊహించినట్లే అతను వాసంతిని మృదువుగానే కోప్పడి హితం చెప్పాడు. అది అతని వ్యక్తిత్వంలో ఉన్న గొప్పతనమనీ అందువల్ల అతని మీద ప్రేమ ఇంకా పెరిగిందనీ

వ్రాసింది వాసంతి. ఇదిలా ఉండగా శారదకు పెళ్ళి కుదిరింది. ఈ విషయం హరి నారాయణ గారికి తెలిసి సంతోషించారు. వేసవి శెలవులిచ్చారు. కాలేజీ చదువైపోయి, శెలవులిచ్చేయటం వలన వాసంతికి టౌనుకు రావటానికిగాని, అతన్ని చూడటానికి గాని కుదరటంలేదు. అతని వరకూ అతను వాసంతిని వారిస్తూనే, తన పెద్దరికాన్ని నిలుపుకుంటూనే ఉన్నాడు. వాసంతికి మిగిలిన మార్గం ఉత్తరాలే. అదీ శారదకు వ్రాస్తున్నానని చెప్పి పోస్టాఫీసుకు వెళ్ళి పోస్ట్ చెయ్యటంకూడ కష్టమే ఆ గ్రామంలో. వాసంతి పడుతున్న అర్ధం లేని నరక యాతన శారదకు అర్ధమవుతూనే ఉంది. "ఎంత అమాయకురాలు? ఎట్లా బ్రతుకుతుంది ఈ లోకంలో? ఈ అర్ధం లేని ఆకర్షణ ఏమిటి? తనకంటే 15-20 ఏళ్ళు పెద్దవాడి మీద ఈ పిచ్చి ప్రేమ ఏమిటి? తనకంటే 10-12 సంవత్సరాలు మాత్రమే చిన్నవాళ్ళైన పిల్లలకి తను తల్లవగలదా? తను పెరిగిన విధానం ఏమిటి? తల్లిదండ్రుల ఆశలేమిటి? ఎట్లా చెప్పాలి వాసంతికి అని కుమిలి పోయేది శారద. తన బాధను కాబోయే భర్తకు చెప్పి ఒకసారి వాసంతిని చూసొస్తానని బయలుదేరింది శారద.

అప్పటికి వాసంతి పరిస్థితి మరీ అధ్వానంగా ఉంది. ఎవరైనా ఉంటే కృత్రిమమైన నవ్వు ముఖానికి పులుముకోవటం లేకపోతే శారద ముందు జావకారిపోవటం. చూడలేక పోయింది శారద. హరి నారాయణగారి ప్రేమ యధాప్రకారం చిరుజల్లులా కురిసింది. మాటల్లో వాసంతి పెళ్ళి చెయ్యాలనుకుంటున్నానన్నారాయన. శారదకు కాబోయే భర్తకు తెలిసిన మంచి అబ్బాయిలెవరైనా ఉంటే చెప్పమన్నారు. శారద తనకు కాబోయే భర్త స్నేహితులలో మంచి వాడు, వాసంతికి ఈడు జోడనుకున్న అతన్ని గురించి హరినారాయణ గారికి చెప్పింది. అతను డాక్టర్. హౌస్ సర్జెన్సీ చేస్తున్నాడు. ఫోన్లో శారదకు కాబోయే భర్తతో మాట్లాడి ఆ అబ్బాయిని దూరం నుండి చూసొచ్చారు హరినారాయణగారు.

"అతను సిగరెట్ కాలుస్తున్నాడమ్మా. సన్నగా ఉన్నాడు. మన వాసంతికి తగినట్టనిపించలేదు" అన్నారాయన శారదతో. "అయ్యో ఎంత చిన్న కారణాలు చెపుతున్నారంకుల్? జరుగుతున్న విషయం తెలిస్తే మీరేమైపోతారు" అనుకుని, ఆ విషయం ఆయనకు చెప్పలేక దిగమ్రింగుకుని, "ఆ అబ్బాయి చాలా మంచివాడు. సిగరెట్టు అతనికి వ్యసనం కాదు. సన్నగా ఉండటమేముంది? లావవటం ఎంతసేపు?" అని సర్ది చెప్పబోయి..వాసంతి పరిస్థితి గుర్తొచ్చి గొంతులో అడ్డు పడి, "మన సంగతి కూడ చూసుకోవాలి కదా అంకుల్?" అంది శారద.

అంతే ఒక్కసారి శారద వైపు చూశారు. మరు నిముషంలో అక్కడి నుండి లేచి వెళ్ళిపోయారు. ఆ రాత్రి భోజనాలు పెరట్లో చెయ్యలేదు. ఆ రాత్రి శారద వాసంతికి తన ఆలోచనలో అసంబద్ధతను మళ్ళీ మళ్ళీ చెప్పి, మరుసటి రోజు ఉదయమే బయలుదేరి వచ్చేసింది.

